ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 7, 2017,

ఇరవై ఎనిమిదవ సమావేశం, సంపుటం–1, నంబరు–1,

**TUESDAY, THE 7TH DAY OF MARCH, 2017,**

**TWENTY EIGHTH SESSION, VOLUME - 1, NO.1**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

వెలగపూడి,

అమరావతి – 522503.

**LEGISLATURE SECRETARIAT,**

**VELAGAPUDI,**

**AMARAVATHI - 522503.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవిందరెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**మంగళవారం, మార్చి 7, 2017.**

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – ప్రకటన

(2) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

(3) ప్రశ్నోత్తరాలు

(4) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు:

1. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, 2016, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ (సవరణ) రెండవ ఆర్డినెన్స్ (2016 సంవత్సరపు ఆం.ప్ర. ఆర్డినెన్స్ నం.3) ప్రతిని, భారత రాజ్యాంగంలోని 213 అధికరణం 2 (ఎ) క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.
2. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, 2016, డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ (రెండవ సవరణ) ఆర్డినెన్స్ (2016 సంవత్సరపు ఆం.ప్ర. ఆర్డినెన్స్ నం.4) ప్రతి, భారత రాజ్యాంగంలోని 213 వ అధికరణం 2(ఎ) ఖండం క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.
3. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, 2016, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలు కల్గించు (సవరణ) ఆర్డినెన్స్ (2016 సంవత్సరపు ఆం.ప్ర. ఆర్డినెన్స్ నం.5) ప్రతి, భారత రాజ్యాంగంలోని 213 అధికరణం 2(ఎ) ఖండం క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.
4. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, 2016, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వపు బోర్డు ఆర్డినెన్స్ (2016 సంవత్సరపు ఆం.ప్ర. ఆర్డినెన్స్ నం.6 ) ప్రతి, భారత రాజ్యాంగంలోని 213వ అధికరణం 2 (ఎ) ఖండం క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ
5. ఉపముఖ్యమంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, 2016, రిజిస్ట్రేషన్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) ఆర్డినెన్స్ (2016 సంవత్సరపు ఆం.ప్ర. ఆర్డినెన్స్ నం.7) ప్రతిని, భారత రాజ్యాంగంలోని 213వ అధికరణం 2(ఎ) ఖండం క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.
6. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, 2014–15 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పోరేషన్ ప్రైవేటు లిమిటెడ్, వార్షిక నివేదిక ప్రతి, 2013, కంపెనీల చట్టంలోని 394 (2) సెక్షను క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

(5) సభా సమక్షంలో పెట్టబడిన పత్రం :

సభా నాయకులు శ్రీ యనమల రామకృష్ణుడు, 2017, మార్చి 6వ తేదీన జరిగిన కార్యక్రమ సలహా సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై నివేదిక ప్రతి సమర్పణ.

(6) గవర్నరు ప్రసంగంపై తీర్మానం :

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు – “06–03–2017వ తేదీన శాసన పరిషత్తు సభ్యులను ఉద్దేశించి గవర్నరుగారు దయతో చేసిన ప్రసంగానికి ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు ఇరవై ఎనిమిదవ సమావేశానికి హాజరైన సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతాబద్ధులై ఉన్నారు” అని ప్రతిపాదించగా, శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం బలపరచారు.

----

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్
## మంగళవారం, 7వ తేది, మార్చి, 2017

* * *

(వందేమాతరం గీతాలాపనతో ఉ.10.00 గంటలకు సభ ప్రారంభమయ్యింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్ః సభ్యులందరికీ సుస్వాగతం.

**1.సభా కార్యక్రమం – ప్రకటన**

MR. CHAIRMAN:

I am to announce to the House that the amendments to the Motion of Thanks to the Governor's Address will be received by the Secretary to State Legislature upto 2-00 p.m. on 7th March, 2017.

I am to announce to the House that on 6th March, 2017 the Governor was pleased to address both the Members of the House of the Legislature and the true copy of the address has been laid on the Table of this House today i.e. 07-03-2017.

**2.సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం**

MR. CHAIRMAN: Today, I have received one Adjournment Motion.

The Adjournment Motion given notice of by Sri C. Ramachandraiah, to discuss bout the Special Status to Andhra Pradesh, has been disallowed. Samanthakamani garu, please, put your question.

శ్రీ సి.రామచంద్రయ్య(శాసనసభా నియోజకవర్గం): ఛైర్మన్ గారూ, నేను స్పెషల్ స్టేటస్ మీద ఒక అడ్జోర్న్‌మెంట్ మోషన్ నోటీస్ ఇచ్చాను.

మిస్టర్ ఛైర్మన్ః అది డిస్ అలౌ చేసినట్లు అనౌన్స్ చేశాను.

శ్రీ సి .రామచంద్రయ్య: సార్, వాయిస్ వినపడటం లేదు. హౌస్‌లో వాయిస్ సిస్టం సరిగాలేదు. మీరు మాట్లాడేది మాకు అర్థం కావడం లేదు. What is the fate of that Adjournment Motion?

MR.CHAIRMAN: It has been disallowed.. నిన్న కూడా డిస్కస్ చేశాము.

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, నిన్న బిఏసీలో అడిగాము. అప్పుడు మా రిక్వెస్ట్ కన్సిడర్ చేయలేదు. It is such an important issue.

మిస్టర్ ఛైర్మన్: స్పెషల్ స్టేటస్‌పైన మనం చాలాసార్లు హౌస్‌లో డిస్కస్ చేశాము. That is not a matter of recent one. Under Rule-35, it is disallowed. Now, the Hon'ble Minister for Human Resources Development...

శ్రీ సి.రామచంద్రయ్య: ఇంతకుముందు రెజల్యూషన్ కూడా పాస్ చేశాము. Sir, let me explain the importance of that issue. ఇంతకుముందు కూడా ఒక రెజల్యూషన్ పాస్ చేశాము. కేంద్రానికి కూడా పంపించాము. దానికి ట్రెజరీ బెంచెస్ కూడా సపోర్టు చేశాయి. ఇప్పుడు ఎందుకు అపోజ్ చేస్తున్నారో మాకు కారణాలు తెలియడం లేదు. The only reason is that our State has not consulted and that is the reason why the Government is unable to provide incentives. ఆ ఇన్సెంటివ్స్ ఇస్తే ఇన్వెస్ట్‌మెంట్స్ మనకు వస్తాయి. Investments వస్తే, we can create more employment. అందువల్ల, స్పెషల్ స్టేటస్ కావాలని గట్టిగా కోరుతున్నాము.

MR. CHAIRMAN: I have disallowed Sir. We have discussed this issue earlier also. నిన్న కూడా డిస్కస్ చేశాము.

SRI. C.RAMACHANDRAIAH: Sir, you have disallowed the Adjournment Motion within your discretion. కానీ, దాని ఇంపార్టెన్స్‌ను హౌస్‌కు, గౌరవ సభ్యులకు ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి మాక్కూడా రైటుంది కదా?

MR.CHAIRMAN: Occasion is there. Reply on the Governor's address, బడ్జెట్‌పైన జరిగే చర్చలో మీరు మాట్లాడొచ్చు.

శ్రీ జి.తిప్పేస్వామి (శాసనసభా నియోజకవర్గం): సార్, వాయిస్ పెంచాలి. ఏమీ వినపడటం లేదు. హాలు పెద్దదై పోయింది. అందువల్ల వాల్యూమ్ పెంచాల్సిన అవసరముంది.

మిస్టర్ ఛైర్మన్: నాకు మీరు చెబుతున్నది వినపడుతోందండీ.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(స్థానిక సంస్థలు – గుంటూరు): సార్, వాయిస్ క్లారిటీ లేదు. నిజానికి మీరు అడ్జార్న్‌మెంట్ మోషన్‌ని డిస్ అలౌ చేసింది కూడా మాకు వినపడలేదు. వాయిస్ క్లారిటీ అస్సలు లేదు.

SRI.C.RAMACHANDRAIAH: Sir, it is such an important issue and it related to all.

MR.CHAIRMAN: Sorry, I can't allow you.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో కూడా దీని గురించి మేము మాట్లాడాము సార్.

శ్రీ సి.రామచంద్రయ్య: సీఎం గారితో మాట్లాడాము. ఎక్స్‌ప్లెయిన్ చేసేదానికే మా ప్రయత్నం. మీరు predetermined గా closed-mind తో చేస్తే, మేమేమీ చేయలేము. I am extremely sorry.

MR.CHAIRMAN: Minister for Human Resources Development, please, answer the question.

డా.పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఎంతో ప్రతిష్టాత్మకమైన అమరావతి నగరంలో ఏర్పాటు చేసిన నూతన శాసన పరిషత్తులో మొదటి ప్రశ్నకు సమాధానమిచ్చే అవకాశం నాకు కలిగించినందుకు మీకు హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇంత అద్భుతమైన శాసన పరిషత్తును ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు(శాసనసభా నియోజకవర్గం): సార్, మొదటి ప్రశ్నకే సంబంధిత శాఖామంత్రి గారు హాజరు కాలేదనేది కూడా రికార్డుల్లో పెట్టాలి.

## 3.ప్రశ్నోత్తరాలు

## ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు

ప్రశ్న నెం.9394 (1)

శ్రీమతి పి.శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలు మరియు కళాశాలల్లో మరుగుదొడ్లు, నీటి సరఫరా మొదలైనటువంటి ప్రాథమిక సదుపాయాలను సమకూర్చడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

ఆ) వాటిని సమకూర్చడానికి అయ్యే వ్యయాన్ని భరించేందుకు సంబంధించిన నిధుల వివరాలేమిటి?

గౌరవ మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారి తరఫున, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు (డా.పల్లె రఘునాథరెడ్డి):

అ) అవునండీ. పాఠశాలలు/కళాశాలల్లో మరుగుదొడ్లు, నీటి సదుపాయం మరియు విద్యుద్దీకరణ వంటి సదుపాయాలను ఈ క్రింది విధంగా సమకూర్చడమయింది.

ఆ) 39,325 పాఠశాలలకుగాను 39,244 పాఠశాలల్లో మరుగుదొడ్లు లభ్యంగా వున్నాయి.

ఇ) 36,733 పాఠశాలల్లో నీటి సదుపాయాన్ని సమకూర్చడమయింది.

ఈ) 37,691 పాఠశాలల్లో విద్యుద్దీకరణ ఏర్పాటు చేయడమయింది.

ఉ) రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లోనూ నీటి సదుపాయం, మరుగుదొడ్లు మరియు విద్యుత్‌ను సమకూర్చడమయింది.

i) సర్వశిక్ష అభియాన్ కార్యక్రమం క్రింద మరుగుదొడ్లను ఏర్పాటు చేయడానికి రూ.22723.67 లక్షలు మరియు నీటి సదుపాయాన్ని కల్పించడానికి రూ.1468.40 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. మరుగుదొడ్ల నిర్వహణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 31-01-2017 తేదీగల పాఠశాల విద్య (కార్యక్రమం-II) శాఖ జి.ఓ.ఆర్.టి.నెం.17 ద్వారా రూ.50.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది.

ii) నీటి సదుపాయాలను సమకూర్చడానికి మరియు మరుగుదొడ్ల నిర్వహణ కోసం అయ్యే వ్యయాన్ని భరించడానికి ప్రత్యేక రుసుం నిధులను ఉపయోగించుకోవడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు అనుమతినివ్వడమయింది.

iii) 2016-2017 సంవత్సరంలో కళాశాలల్లో ప్రాథమిక సదుపాయాల నిర్వహణ కోసం రూ.86,94,081/- ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

ఉ.10.10

శ్రీమతి పమిడి శమంతకమణి(శాసనసభా నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ నూతన శాసన పరిషత్తు భవనంలో మొట్టమొదటి ప్రశ్న అడిగేందుకు అవకాశమిచ్చినందుకు మీకు, అలాగే ఈ నూతన భవన నిర్మాణ సారథ్యం వహించిన నిత్య కృషీవలుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రంలో అన్ని పాఠశాలలకు కావలసిన మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు. 'తాళము వేసితిమి గానీ, గొళ్లెము మరచితిమి' అన్నట్లుగా మరుగుదొడ్ల నిర్మాణము చేశారు గానీ అక్కడ నీటి వసతిని కల్పించలేదు. మా జిల్లాలో 322 పాఠశాలలకు మంచినీటి వసతిని ఏర్పాటు చేయుటకు రూ.3,58,39,000లు అడగడం జరిగింది. మరుగుదొడ్లు కట్టించారు. కానీ, నీటి వసతి ఏర్పాట్లు చాలావరకు జరగలేదు. 1,337 పాఠశాలలకు మంచినీటి వసతి ఏర్పాటు కాలేదు. విద్యార్థులు కష్టపడి చదువుతారనే మంచి ఉద్దేశంతో పాఠశాలలకు పంపిస్తే అక్కడ కావలసిన మౌలిక సదుపాయాలు లేనందువల్ల పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. మా అనంతపూర్ జిల్లా అసలే కరవు జిల్లా. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లా. త్రాగడానికి, మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి నీళ్లు కావాలి. త్రాగడానికి నీళ్లు కొద్దిగా అవసరమవుతాయి, కానీ మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి ఎక్కువ నీళ్లు కావాలి. ఒక పిల్లవాడికి రోజుకి కనీసం ఒక బకెట్ నీళ్లైనా కావాలి. నీళ్లు లేకపోతే ఎలా?

ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు కట్టించారు. అయితే, వాటిల్లో డ్రైనేజి విషయం ఎంత దారుణంగా ఉన్నదో అక్కడ ప్రిన్సిపాల్స్‌ని అడిగితే అర్థమవుతున్నది. ఒకపక్క రెసిడెన్షియల్ పాఠశాలలు అని అంటున్నారు, మరోపక్క కాన్వెంట్ స్కూల్స్‌కు ప్రభుత్వమే అనుమతి ఇస్తున్నది. త్రాగడానికే నీళ్లు లేవంటుంటే, మరుగుదొడ్లకు నీరెక్కడ నుండి వస్తుంది అధ్యక్షా. ముఖ్యంగా నీటి వసతి ఏర్పాటు చేసిన తరువాతనే మిగిలిన ఏర్పాట్లు చేయాలి. అందుకోసం బోర్లు రిపేర్లు చేయించమని మంత్రిగారిని కోరుతున్నాను. నీటి వసతి లేని ప్రాంతాలలో నీటిని ట్రాన్స్‌పోర్టు ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే, ట్రాన్స్‌పోర్టేషన్‌లో ఉన్న అవినీతి మరెక్కడా లేదు.

సొసైటీలలో సర్వశిక్షా అభియాన్ విషయమై రెండు రకాలుగా మెయింటెనెన్స్ ఉన్నట్లు కనిపిస్తున్నది. ఒకరేమో మా దగ్గర నిధులు లేవని అంటారు, మరొకరు అసలు నిధులే మంజూరు కాలేదని అంటారు. ఏ ఉద్దేశంతో మరుగుదొడ్ల నిర్మాణమనేది ఏర్పాటు చేశామో అది నెరవేరడం లేదు. పైగా దుర్వాసన వల్ల పిల్లలు ఇబ్బందిపడుతున్నారు. ముందు నీటి వసతిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. టి.వి.లలో "కడగండి, కడగండి చేతులు కడగండి, డెటాల్‌తో చేతులు శుభ్రంగా కడగండి" అని ప్రకటనలు చేస్తున్నారు. కాబట్టి, నీటి వసతిని ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, సభ్యులు శ్రీమతి పమిడి శమంతకమణిగారు విద్యార్థుల కనీస వసతుల కొరకు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబుగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పేందుకు నేను గర్వపడుతున్నాను. కారణమేమంటే 36,733 పాఠశాలలకు నీటి సదుపాయం కల్పించాము. అందులో 2,597 పాఠశాలలకు కొద్దిగా డ్రై-అప్ కావడం వల్ల నీటి సమస్య ఉన్నది. విజయనగరం జిల్లాలో ఈమధ్య కాలంలో 1418 పాఠశాలలకు నీటి వసతి కొరకు స్పెషల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద రూ.11.60 కోట్లు మంజూరు చేశాము. మిగిలిన వాటికి కూడా 2017-18 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్ తయారు చేశాము. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో అనగా జూన్ నాటికి కనీస అవసరాలైన మరుగుదొడ్లు, నీటి సదుపాయం మరియు విద్యుత్‌ను సమకూర్చేందుకు నిర్ణయం తీసుకోవడమైనదని సభ్యులకు తెలియచేస్తున్నాను. 39,325 పాఠశాలలకు గాను 36,733 పాఠశాలల్లో నీటి సదుపాయాన్ని సమకూర్చడమైనది. ట్యాప్ వాటర్ వచ్చే పాఠశాలలు దాదాపు 18 వేలు ఉండగా, హ్యాండ్ పంప్ సౌకర్యం ఉన్నవి 13,200 ఉన్నాయి, మిగతా సోర్సెస్ ఉన్న పాఠశాలలు సుమారు 4,410 వరకూ ఉన్నాయి. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్లను కూడా ఏర్పాటు చేయడమైనది. త్రాగునీటికి, మరుగుదొడ్ల నిర్వహణకు అవసరమైన నీటిని మరియు సిబ్బందిని కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు(పట్టభద్రుల నియోజకవర్గం - కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, మరుగుదొడ్ల నిర్వహణ, త్రాగునీటి విషయమై నేను ఒకమాట చెప్పదల్చుకున్నాను. 2016వ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చికి సంబంధించి కెజివిపి పాఠశాలల్లో నిర్వహణ ఛార్జీలు , డైట్ ఛార్జీలు చెల్లించలేదు.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర రావు గారూ, మీకు తరువాత అవకాశం ఇస్తాను.

డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి (స్థానిక సంస్థలు - విశాఖపట్నం) : పాఠశాల నిర్వహణ, ప్రాథమిక సౌకర్యాలు అనేటటువంటి సమస్య చాలా ప్రధానమైనది. త్రాగునీటి సమస్య చాలా తీవ్ర స్థాయిలో ఉన్నందువల్ల ప్రభుత్వ పాఠశాలలు, హైస్కూల్స్ కనుమరుగవుతున్నాయి. పిల్లలు ఆయా పాఠశాలల్లో చేరడం లేదు. పిల్లలందరూ ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారు. అయితే, నష్టపోయేది మాత్రం పేదవాళ్లే. ఎందుకంటే పేదవాళ్లే ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారు. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడం చాలా సమస్యగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి వసతి ఉండడం లేదు. హైస్కూల్స్‌లో మరుగుదొడ్లు ఉంటున్నాయి కానీ, అవి పనిచేయవు. అవి పనిచేయకపోవడం ఒకటైతే వాటివల్ల అనారోగ్యం మరొక కారణమవుతున్నది. వాటివల్ల విద్యార్థులు ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడుతున్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని

అన్నప్పుడు ఈ విధమైన నిర్లక్ష్యం వల్ల సమాజంలో ఏ వర్గంపై ప్రభావం పడుతున్నదో గమనించి ప్రభుత్వం ఆ వర్గాల వారిని ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా తీసుకోకపోతే కొంతకాలానికి సమస్య ఎక్కువవుతుంది. డబ్బున్నవాళ్లు వాళ్ల పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తారు. గతంలో ప్రైవేటు పాఠశాలలు పట్టణాలలో మాత్రమే ఉండేవి. కానీ, ఈనాడు మండల హెడ్‌క్వార్టర్స్ వరకూ వచ్చాయి. తరువాత గ్రామాలకు కూడా వస్తాయి. ఇప్పుడే గ్రామాలలోని పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదువుకోవడానికి మండల హెడ్‌క్వార్టర్స్‌కి వెళుతున్నారు. ఈ పరిస్థితులను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రిగారు వివరిస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను.
ఉ.10.20

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు: అధ్యక్షా, బడ్జెట్ పెరిగిపోయిందని గణాంకాల ద్వారా చెప్పారు. కానీ, కె.జి.బి.వి. పాఠశాలలు మన రాష్ట్రంలో ఆడపిల్లలకు మంచి విద్యను అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాయి. అటువంటి పాఠశాలల్లో 2016 సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహణ ఖర్చులు మరియు డైట్ ఛార్జీల కోసం నిధులు ఇవ్వలేదు. రెండవది, 2016 సంవత్సరం డిసెంబరు నెల వరకే నిధులను ఇచ్చి 2017 సంవత్సరం జనవరి, ఫిబ్రవరి మరియు మార్చి నెలలకు కూడా బడ్జెట్‌ను ఇవ్వలేదు. మిగిలిన చోట్ల మరుగుదొడ్లు ఉన్నా సరైన నిర్వహణ లేదు. గతంలో కనీసం కొన్ని పాఠశాలలకు నిధులను ఇచ్చే పరిస్థితి ఉండేది. నీళ్లు ఉన్నా సరైన నిర్వహణ లేకపోతే కొన్ని ఇబ్బందులు వస్తాయి కాబట్టి మరుగుదొడ్ల నిర్వహణ కోసం సరైన చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి టి.రత్నాబాయి (నామినేటెడ్): అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలల్లో నెలకొని ఉన్న అధ్వాన్న పరిస్థితుల గురించి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా, రాజవొమ్మంగి మండలం, సంజీవనగర్ గ్రామంలో ఉన్న బాత్‌రూములు మరియు మరుగుదొడ్లలో పాఠశాలను నడుపుతున్నటువంటి సంఘటన వార్తాపత్రికలో ప్రచురితమైంది. అటువంటి పరిస్థితులు చాలా ఉన్నాయి. దయచేసి అటువంటి వాటిపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం, త్రాగునీరు మరియు మరుగుదొడ్ల గురించి ఈ ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. మౌలిక సదుపాయాల కోసం రూ. 3,662 కోట్లతో యాన్యుటి బేసిస్‌లో ప్రతిపాదనలు పంపించాము. ఈ అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అదే విధంగా, మరుగుదొడ్ల నిర్వహణ కోసం డ్వాక్రా సంఘాలకు మరియు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బాధ్యతను అప్పగించాము. దానికోసం ప్రాథమిక పాఠశాలలకు నెలకు రూ.2 వేలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.2,500 లు, ఉన్నత పాఠశాలలకు రూ.4 వేల చొప్పున ఇస్తున్నాము. ప్రతి నెల దీనికోసం రూ.15 వేల కోట్లు ఖర్చుచేస్తున్నాము. దీనికోసం సుమారు రూ.103 కోట్లు సంవత్సరానికి ప్రభుత్వం ఖర్చుచేయడం జరుగుతోంది. దీనికోసం రూ.51 కోట్లను ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయడం జరిగింది. డైట్ ఛార్జీల గురించి సభ్యులు చెప్పారు. వీటిని కూడా త్వరలోనే రిలీజ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తాము. వాటిని కూడా త్వరలోనే మంజూరుచేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు చెప్పినట్లు కొన్ని ప్రాంతాల్లో బోర్లు రీఛార్జ్ కాకపోవడం వంటి కొన్ని ఇబ్బందులున్నాయి. అటువంటి ప్రాంతాల్లో నీటిని రవాణా చేయడం కోసం ప్రయత్నం

చేస్తున్నాము. ఏదిఏమైనా, కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలను చేపడుతుందని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారూ, మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నీటి సరఫరా సరిగా లేదని సభ్యులు చెప్పారు. దానిపై మీరు ఒక నివేదికను తెప్పించి వచ్చే అకడమిక్ సంవత్సరం జూన్ నెలలోగా ఎక్కడెక్కడ సరిగా లేదో మీరు వాటిని పూర్తిచేయండి.

డా. పల్లె రఘునాథరెడ్డి: తప్పకుండా అధ్యక్షా.

## విశాఖపట్నంలోని హజరత్ ఇషాక్ మదాని అలియాదర్గా ఆస్తులు

ప్రశ్న నెం.9424( 2)

సర్వశ్రీ మహ్మద్ జానీ, పీరుకట్ల విశ్వప్రసాదరావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమం మరియు సాధికారిత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విశాఖపట్నంలోని "హజరత్ ఇషాక్ మదాని ఆలియ" దర్గా యొక్క స్థిర, చర ఆస్తుల వివరాలేమిటి?

ఆ) ఈ ఆస్తుల నుండి సదరు దర్గా గత ఐదు సంవత్సరాలలో పొందిన ఆదాయమెంత?

ఇ) ఈ ఆదాయంతో చేపట్టిన కార్యక్రమాల వివరాలేమిటి?

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమం మరియు సాధికారిత శాఖ మంత్రి (డా. పల్లె రఘునాథరెడ్డి)

అ) విశాఖపట్నం జిల్లాలోని దర్గా "హజరత్ సయ్యద్ ఆలి ఇషాక్ మదాని ఆలియ" (ఆర్ హెచ్) సంస్థ విశాఖపట్నం జిల్లాలోని పెద గంట్యాడ మండలం, దేవడ గ్రామంలో 5,307 ఎకరాల 81 సెంట్ల స్థిరాస్థిని కలిగి ఉంది. ఈ సంస్థకు ఎటువంటి విలువైన చరాస్థులు లేవు. వివరాలను అనుబంధంలో ఇవ్వడమయింది.

ఆ) 2011–12 నుండి 2015–16 కాలంలో దర్గా సదరు ఆస్తుల నుండి రూ.7,94,45,093ల ఆదాయాన్ని పొందింది.

ఇ) 2015–16 సంవత్సరంలో దర్గా పునరుద్ధరణ మరియు దర్గా కోసం ఇతర సౌకర్యాల నిమిత్తం రూ.125 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. విశాఖపట్నం జిల్లా కలెక్టరు మరియు రహదారులు మరియు భవనాల శాఖ ద్వారా పనిని చేపట్టడమవుతున్నది.

గౌరవనీయులైన శాసనపరిషత్తు సభ్యులు సర్వశ్రీ మహ్మద్ జానీ మరియు పీరుకట్ల విశ్వప్రసాదరావు ఇచ్చిన నెం. 9424 నోటీసుకు అనుబంధ వివరణ :

ఎ) దర్గా హజరత్ సయ్యద్ ఆలి ఇషాక్ మదాని ఆలియ (ఆర్ హెచ్):

వక్ఫ్ సంస్థ అయిన విశాఖపట్నంలోని దర్గా హజరత్ సయ్యద్ ఆలి ఇషాక్ మదాని ఆలియ (ఆర్ హెచ్) సంస్థ 30-11-1961 తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజిట్ నెం. 47, II వ విభాగంలో వరుస సంఖ్య 100 లోని పుట నెం. 1352 & 1353 లో ప్రచురితమయిన ఒక ప్రకటిత వక్ఫ్‌గా ఉంది. స్థిరాస్తుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి;

| జిల్లా పేరు | మండలం | గ్రామం | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలు - సెంట్లు |
|---|---|---|---|---|
| విశాఖపట్నం | పెదగంట్యాడ | దేవడ | 1 నుండి 539 వరకు | 5307.81 |
| | | మొత్తం | | 5307.81 |

ఈ సంస్థకు ఎటువంటి విలువైన చరాస్తులు లేవు.

బి. భూములు, మొదలైనవాటి కేటాయింపు :

22-3-1999 తేదీగల ఇంధన శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 239 ప్రకారంగా 1122 ఎకరాల 38 సెంట్ల విస్తీర్ణాన్ని హెచ్‌ఎన్‌పిసిఎల్ కు కేటాయించడమయింది. తరువాత, హెచ్‌ఎన్‌పిసిఎల్ తో ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదిరిన మీదట ప్రతిఫలంగా రూ.43,55,46,333/- ల మొత్తాన్ని తీసుకోవడమయింది.

05-10-1999 తేదీగల ఇంధన శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 711 ప్రకారంగా 523 ఎకరాల 06 సెంట్ల విస్తీర్ణాన్ని ఎన్‌టిపిసి (సింహాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు) కి కేటాయించడమయింది. పరిహారంగా రూ.7,64,97,525/- ల మొత్తాన్ని తీసుకోవడమయింది.

అవార్డులను ఇవ్వడంతోపాటు, భూ సేకరణ చట్టంలోని 30, 31 విభాగాల క్రింద సివిల్ కోర్టులలో నష్ట పరిహారపు మొత్తాన్ని డిపాజిట్‌చేస్తూ హెచ్ఎన్‌పిసిఎల్ & ఎన్‌టిపిసి ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం 957 ఎకరాల 61 సెంట్ల విస్తీర్ణాన్ని కూడ సేకరించింది.

సుమారు 381 ఎకరాల 56 సెంట్ల విస్తీర్ణం గ్రామ కంఠాలు (శివార్లు), శ్మశాన వాటికలు, దిబ్బలు, చెరువులు, రాస్తాలు మొదలైనవాటిగా ఉమ్మడి వినియోగంలో ఉంది. సుమారు 128 ఎకరాల 50 సెంట్ల విస్తీర్ణాన్ని విద్యా సంస్థలు / ఆసుపత్రులు / మొదలైన వాటిని ఏర్పాటు చేయడానికి కౌలుకు ఇచ్చేందు కోసం ఒక కొండను రిజర్వు చేయడమయింది.

2194 ఎకరాల 70 సెంట్ల విస్తీర్ణం కాలానుగుణంగా వర్షాధార పంటలు, క్యాజూరీన, జీడి మామిడి మొదలైన మొక్కలను పెంచుతూ అక్రమ స్వాధీనంలో ఉంది. ఈ విస్తీర్ణాన్ని ఆదాయాన్ని పొందడం కోసం ఇ-టెండరింగ్ ద్వారా 30 సంవత్సరాల కాలంపాటు కౌలుకు ఇవ్వడానికి రిజర్వు చేయడమయింది.

సి) గత ఐదు సంవత్సరాల నుండి అంటే 2011-2012 నుండి 2015-2016 వరకు పై ఆస్తుల ద్వారా పొందిన ఆదాయం :

| ఐదు సంవత్సరాలు | ఆదాయం |
|---|---|
| 2011-2012 | 18279523-00 |
| 2012-2013 | 18589755-00 |
| 2013-2014 | 18193336-00 |
| 2014-2015 | 16256263-00 |
| 2015-2016 | 8126216-00 |
| మొత్తం | 79445093-00 |

**పల్లె రఘునాథ రెడ్డి,**
**సమాచార & పౌర సంబంధాలు, ఐటి & సి, ఎన్ఆర్ఐ**
**సాధికారత & సంబంధాలు, తెలుగు భాష & సాంస్కృతిక,**
**మైనారిటీల సంక్షేమం & సాధికారత శాఖ మంత్రి.**

శ్రీ మహ్మద్ జానీ: అధ్యక్షా, ముందుగా తమరికి మరియు సభ్యులందరికీ నా నమస్కారములు తెలియజేస్తున్నాను. ఇక్కడకు 6 కిలోమీటర్లు దూరంలో ఉన్న తాడికొండ గ్రామంలో నేను పుట్టాను. అక్కడే పెరిగాను. ఈ ప్రాంతంలో నూతన శాసనసభ మరియు శాసనపరిషత్తును 6 నెలల్లో నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతు కూలీలు, ప్రజలందరికీ నా నమస్కారాలను తెలియజేస్తున్నాను.

విశాఖపట్నం జిల్లాలో ఉన్న "హజరత్ సయ్యద్ ఆలి ఇషాక్ మదాని ఆలియ" దర్గా సుమారు 5307 ఎకరాల స్థిరాస్థిని కలిగి ఉంది. దానిని 1995-96 సంవత్సరంలో అమ్మివేయడం జరిగింది. దానికి సంబంధించిన ఆదాయం ఎంత? నాకున్న సమాచారం ప్రకారం విశాఖపట్నం జిల్లాలో ఉన్న ఆ దర్గాకు చెందిన మొత్తం సుమారు రూ. 42 కోట్లు ఉమ్మడి రాష్ట్ర వక్ఫ్‌బోర్డులో

ఉంది. ఆ మొత్తాన్ని తీసుకున్నారా, లేదా అనేది చెప్పాలి. ఆ నిధులతో విశాఖపట్నంలో ఉన్న హజరత్ సయ్యద్ ఆలి ఇషాక్ మదాని ఆలియ దర్గాకు అభివృద్ధి కార్యక్రమాలు చేశారా, లేదా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకాలకు సంబంధించిన వివాదాలున్నాయి. వాటిని పరిష్కరించడం జరిగిందా, లేదా అనేది తెలియజేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ మహ్మద్ జానీ గారు చాలా పెద్ద ప్రశ్న అడిగారు. దానిపై వారికి కొంత సమాచారం ఇవ్వవలసిన అవసరముంది. విశాఖపట్నం జిల్లాలో ఉన్న "హజరత్ సయ్యద్ ఆలి ఇషాక్ మదాని ఆలియ" దర్గా అనేది ఒక ప్రతిష్టాత్మకమైన దర్గా. ఈ దర్గాకు 5307 ఎకరాల 81 సెంట్ల భూమి ఉంది. దీనిలో 1122.88 సెంట్ల భూమిని హిందూజా సంస్థకు రూ.43,55,46,333 లకు కేటాయించడం జరిగింది. ఎన్.టి.పి.సి. సంస్థకు 523 ఎకరాల భూమిని సుమారు రూ.7,64,97,500 లకు ఇవ్వడం జరిగింది. మొత్తం 1645.44 ఎకరాల భూమిని రూ.51,20,43,855లకు ఇవ్వడం జరిగింది. అంతేగాక, హెచ్.పి.సి.యల్., ఎన్.టి.పి.సి., ఎ.పి.ఎస్.ఇ.బి. సంస్థకు సుమారు 957.61 ఎకరాల భూమిని అక్విజిషన్ కొరకు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన అమౌంట్ కోర్టులో డిపాజిట్ అయి ఉంది. ఈ మొత్తంలో రూ.35,45,39,556 లు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. మిగిలిన మొత్తంలో ఉమ్మడి హజ్ హౌజ్ నిర్మాణం కోసం రూ.3,01,17,150 లను ఇవ్వడం జరిగింది. ఈ హజ్ హౌజ్ దక్షిణం వైపు స్థలం కొనుగోలు కోసం రూ.1కోట్లను ఇవ్వడం జరిగింది. ఈ హజ్ హౌజ్ ఉత్తరం వైపు స్థలం కొనుగోలు కోసం రూ.10,97,80,000 లను, కమర్షియల్ కాంప్లెక్సు నిర్మాణం కోసం సుమారు రూ.5,84,20,400 లను మొత్తం రూ.20,83,17,645 లను వివిధ రూపాల్లో ఖర్చు చేశాము. ఆ మొత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనకు ఇవ్వవలసిన అవసరముంది. ఆ మొత్తం వడ్డీతో కలిపి రూ.24,01,21,989 డిపాజిట్ల రూపంలో ఉన్నాయి.

ఉ.10.30

దీనిమీద ఆరు శాతం వడ్డీ వేసుకుంటే రూ.12,95,22,214ల వరకు ఉంటుంది. అంటే డిపాజిట్ల రూపంలో మొత్తం రూ.35,45,39,556లు రావలసి ఉంది. అలాగే తెలంగాణ ప్రభుత్వం నుండి రూ.72,46,23,759ల వరకూ మనకు రావలసి ఉంది. కాకపోతే ఈ అంశం 10వ షెడ్యూల్‌లో ఉండడంవల్ల యూనియన్ మినిస్టర్‌తో, మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రితో మాట్లాడడం జరిగింది. స్కీమ్ ఆఫ్ రెజల్యూషన్ రీ ఆర్గనైజేషన్ వక్ఫ్‌బోర్డు ప్రకారం మనకు రావలసినవన్నీ రావాల్సిన అవసరముంది. సెప్టెంబర్ నుండి ఈ డిపాజిట్లపై వడ్డీ ప్రతి సంవత్సరం రూ.1.25కోట్ల వరకూ తీసుకురావడమేగాక, ఆ నిధులతో దర్గాను అభివృద్ధి చేస్తున్నాము. అదేవిధంగా రావలసిన నిధులనన్నింటినీ అన్ని విధాల నిధులు రాబట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఒక్క పైసా కూడా వదిలే ప్రసక్తి లేదు. ఈ మొత్తం నిధులను తీసుకువచ్చి దర్గాకు, వక్ఫ్‌బోర్డుకు ఉపయోగిస్తామని చెప్పి ఈ సభద్వారా తెలియజేస్తున్నాము.

శ్రీ మహ్మద్ జానీ: ఈ డబ్బులు విశాఖపట్నంలోని దర్గాకు సంబంధించినవి. రాష్ట్ర మంతటా ఖర్చు పెడతామంటున్నారు. విశాఖపట్నం పుట్టింది ఇషాక్ ఆలియ పేరుతో. అది ఆలోచించి ఆ డబ్బులు విశాఖపట్నానికి వాడండి. దానిమీద మీకు ఏ హక్కులేదు.

డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి : మామూలుగా 68 శాతం వాళ్ళకు ఇస్తాము. మాకు 6శాతం వక్ఫ్‌బోర్డు కట్టాల్సి వస్తుంది. అదిపోగా మిగిలింది కచ్చితంగా ఆ దర్గాకే వాడతాము.

MR. CHAIRMAN: Next question (LCQ.No.9444(S)) postponed at the request of the Member and another question (LCQ.No.9604(S)) is also postponed at the request of the Member. Next question, Reddappa Reddy garu please put your question.

ప్రశ్న నెం.9405 (05)

**రైతులకు పాసు పుస్తకాలు**

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రైతులకు పాసు పుస్తకాలను జారీ చేయడంలో ఏదైనా జాప్యం జరుగుతున్నదా?

ఆ) అయితే, ఈ ప్రక్రియను త్వరిత పరచడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ( శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్.రెడ్డప్పరెడ్డి (నామినేటెడ్): మీరు చెప్పినట్లుగా వాస్తవాలు క్షేత్రస్థాయిలో లేవు. చాలామంది రైతులు పాసుపుస్తకాలు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. దీనికి నిర్దిష్ట కాలపరిమితి లేదు. అలాగే వంశ పారంపర్యంగా వచ్చే ఆస్తులు విభజన పెట్టుకోవడంలో ఇష్టం వచ్చినట్లుగా రాసుకున్నారు. ఆ సందర్భంలో విపరీతమైన అవినీతి జరుగుతోంది. దీనిని అరికట్టడానికి వంశపారంపర్యంగా వచ్చే ఆస్తులకు సంబంధించి మీరేదైనా మార్గదర్శకాలను రూపొందిస్తారా? అలాగే మీరు పాసుపుస్తకాల జారీలో జాప్యంలేదంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ విధంగాలేదు.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, ఈ–పాసుపుస్తకాల జారీ ప్రక్రియ 10.7.2014 నుండి ప్రారంభించబడింది. మీ సేవా కేంద్రాల ద్వారా ఈ పాసుపుస్తకాలకు సంబంధించి viz., 1) replacement of passbook; 2) duplicate passbook; 3) mutation of title-deed-cum-pattedar passbook వంటి మూడు రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి. క్షేత్రస్థాయిలో వీటికి సంబంధించిన ఇబ్బందులేమైనా ఉన్నాయా అని నేను విచారణ చేసినప్పుడు కొన్ని కోర్టు కేసులవల్ల, సమర్పించాల్సిన డాక్యుమెంట్స్ సరిగ్గా లేనందువల్ల, క్షేత్రస్థాయి విచారణలో సర్వే చేసినప్పుడు దరఖాస్తులు సరిగా లేకపోవడంవల్ల, వివిధ పనుల ఒత్తిడిలో తహశిల్దార్ ఉండడం వల్ల కొంత జాప్యం జరుగుతోంది. అయినా 15రోజులు ఉన్న కాలపరిమితిని 30రోజులకు పెంచాము.

అలాగే శాఖాపరంగా 30 రోజుల తరువాత ఆటోమేటిగ్గా జారీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

నకిలీ పాసుపుస్తకాలు నిరోధించడానికి, పాసుపుస్తకాల జారీలో ఆలస్యాన్ని నివారించేందుకు, మామూలు పాసుపుస్తకాల స్థానంలో సెక్యూరిటీ ఫీచర్స్‌తో కూడిన ఈ-పాసుపుస్తకాలు జారీ చేయడం జరిగింది. పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్ పుస్తకాలు విడి విడిగా కాకుండా పాసుపుస్తకం కమ్ టైటిల్ డీడ్ కలిపి ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆటో మ్యుటేషన్ మ్యాన్యువల్‌ను ప్రవేశపెట్టారు. ఇవన్నీ కాకుండా RoR Actలో సవరణ చేయడం జరిగింది. దీని ఫలితంగా పాసు పుస్తకాలు టైటిల్ డీడ్ కేవలం ఆప్షనల్‌గా కూడా ప్రవేశపెట్టడం కూడా జరుగుతోంది. అదేవిధంగా పెండింగ్ పాసుపుస్తకాల జారీని ప్రతిరోజూ మానిటర్ చేయడం జరుగుతోంది.

లోన్ చార్జ్ అప్లికేషన్ మ్యాన్యువల్‌ను ఉపయోగించుకుని ఎలక్ట్రానిక్స్ ఎం.వి ద్వారా లోన్లు తీసుకునే అవకాశం కల్పించడం జరిగింది. టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాసుపుస్తకం ఆమోదం పొందిన వెంటనే వాటిని ప్రింటింగ్ చేసి రైతులు దరఖాస్తులో తెలిపిన చిరునామాకే పంపించడం జరుగుతుంది. ఇవన్నీ కాకుండా ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఏగారు ఈ-పాసు పుస్తకాల జారీని మానిటర్ చేస్తున్నారు. సెల్‌ఫోన్ ద్వారా, ఎస్.ఎం.ఎస్‌లద్వారా ఈ-పాసు పుస్తకాల స్టిక్కరింగ్ గురించి కూడా రైతులకు తెలియజేయడం జరుగుతోంది. ఇవి కాకుండా ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడదని, రైతులు, సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగే పద్ధతికి స్వస్తి చెప్పాలని, సాంకేతిక పరిజ్ఞానంతో మరింత చురుకుగా సమస్యలను పరిష్కరించాలని ఈ మధ్యనే విజయవాడలో జరిగిన కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారుల సమావేశంలో ప్రస్ఫుటంగా చెప్పడం జరిగింది. కాబట్టి ఎక్కడైనా, ఏదైనా లోపాలుంటే సవరించడం కూడా జరుగుతుంది.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్): అధ్యక్షా, ఆక్వా కల్చర్‌కు సంబంధించి పాసు పుస్తకాలు ఇవ్వడంలేదు. ఆక్వా కల్చర్‌కు ఇవ్వకూడదని బ్యాన్ ఏమైనా ఉందా?

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, ఆప్షనల్ కూడా పెట్టామని చెప్పాము. ఆక్వా కల్చర్‌కు సంబంధించి ఎటువంటి నిబంధన లేదు.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు: నా స్వానుభవంతో చెప్పాను. పాసు పుస్తకాలు ఇవ్వడం లేదు.

MR. CHAIRMAN: Question No.9502(S) postponed as Member is not available in the House. Next question...

**FINANCIAL POSITION OF THE STATE AFTER DEMONETIZATION**

Question No. 9531 (07) :

Sri T.D. Janardhan, M.L.C.,

Will the Minister for Finance be pleased to state:

a) The effect of demonetisation of financial position of the State; and

b) The measures taken to solve the problems of the public due to demonetisation?

HON'BLE MINISTER FOR FINANCE (SRI YANAMALA RAMAKRISHNUDU) :

a) Demonetisation has affected finances of our State. The growth rate of Tax revenues from April 2016 to October 2016 (seven months) was 12% when compared to last year. It has come down to 6.1% from November 2016 to February 2017 (four months) as compared to last year.

b) Measures taken by the State government are given at Annexure.

**Annexure**

**Action taken by the State Government on Demonetization**

The State Government initiated the following steps since November 8, 2016 to ease the situation arising out of the decision of the Government of India to demonetize Rs.500 and Rs.1000 notes from 08-11-2016.

1. **Establishment of a Control centre** – Review meetings have been conducted through video and teleconferencing on a daily basis by Hon'ble Chief Minister at Command and Control centre, Vijayawada with all stakeholders including government departments, District Collectors, RBI representatives, controllers/coordinators of banks operating in A.P., telecom operators, ePOS machine manufacturers and suppliers, mobile wallet companies, etc., to discuss and take appropriate actions on issues relating to demonetization of Rs.500/- and Rs.1000/- currency notes.

2. **Addressing Government of India and RBI:**

   Addressed letters to Central Government and RBI for release of money in smaller denomination currency by 1st December in order to meet time bound commitments of the State Government such as social welfare pensions and salaries.

3. **Distribution of currency with Collector as nodal point:**

   a) The district collectors have monitored the distribution of currency from currency chests. Finance Department personally coordinated shortages in the distribution of currency from RBI to currency chests across A.P.

   b) District Treasury officers have been asked to provide storage facility to temporarily store Specified Bank Notes (SBNs) in secure manner. Government provided security services to RBI for safe movement of currency.

   c) To give relief to the small traders, vegetable vendors, mechanics and other small business community, whose daily earnings have got affected, the State Government has released Rs.2 crore per district as a revolving/ corpus fund to the District Administration.

   d) Farmers are allowed to repay their loans into their loan accounts with old notes. Ole notes are allowed to be accepted by cooperatives to supply inputs like seed, fertilizer and pesticides etc.

4. **Encouraging cashless transactions:**

a) **Following approaches have been adopted to popularise mobile currency:**

- Develop and implement simplified, cost effective and secured USSD based solutions.

- Transaction fee and SMS charges on USSD based transactions needs to be withdrawn.

- Unified Payment Interface (UPI) platform and Aadhaar Enabled Payment System (AEPS) developed by National Payments Corporation of India (NPCI) as inter-operable mode for seamless, efficient and secured transactions across multiple banks shall be promoted.

- Private players with their own platforms like PayTm, Mobikwik etc., are also being encouraged to have a wider reach.

b) **To improve acceptance infrastructure like PoS machines and other card readers,** it has been decided to deploy ePOS Machines across different departments. This covers deployment in:

- Government utility offices
- Mee Seva centers (5,440)
- APSRTC:- Bus ports(550), Booking Agents Bus Conductors(15,000)
- AP Online(4,000) Agricultural Market Committees(480)
- Rythu Bazars(2,000)
- Fair Price Shops (29,042) and big markets; cinema theatres; retail outlets, etc.

c) **Following incentives were proposed to promote ePOS transactions:**

- Exemption from import duties by Govt. Of India and Vat By state government

- Subsidising the cost of PoS devices upto 70-8-% by GoI

- Eliminating service charges, service taxes and rentals

- Withdrawal of all transactional costs associated with e-transactions beyond December 30, 2016

d) **Awareness and training programs:** 3 Phase training campaign based on ToT (Training of Trainers) model, has been undertaken to educate university, engineering, polytechnic and degree college students and faculty about digital transactions.

- Phase I was conducted in Acharya Nagarjuna University, Guntur on 25th November. It was attended by a total of 430 people. The training sessions were conducted by professors from IDRBT, an institute of RBI, and by bankers from SBI and Andhra Bank.

- In Phase II, 6,000 students were trained in use of ePOS machines, internet banking and mobile wallets, through live broadcast on Mana TV on 28th November.

- In Phase III, a total of 2,600 people, 200 from each district, were trained by master trainers, trained in Phase I and Phase II.

- All the government employees and DWCRA groups were trained by respective departments.

శ్రీ టి.డి.జనార్ధన్(నామినేటెడ్): ఆరు శాతం ఆదాయం తగ్గిందని గౌరవ మంత్రిగారు చెప్పారు. దీనిని భర్తీ చేయడానికి మనమేమైనా చర్యలు తీసుకున్నామా? లేక కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమైనా సహకారం వస్తుందా? తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. అంతేగాకుండా నగదు రహిత విధానం వల్ల సన్నకారు, చిన్నకారు ప్రజానీకానికి వచ్చే ఇబ్బందుల్ని తొలగించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

ఉ.10.40

అధ్యక్షా, గౌరవ మంత్రిగారు డీమోనెటైజేషన్ వల్ల రాష్ట్రానికి 6 శాతం ఆదాయం తగ్గిందని చెప్పారు, అయితే దీనిని భర్తీ చేయడానికి చర్యలు ఏమైనా తీసుకున్నారా, కేంద్రం ఏమైనా సహాయం చేస్తుందా అనేది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా నోట్లరద్దు విధానం వల్ల సన్న, చిన్నకారు రైతులకు వచ్చే ఇబ్బందుల్ని తొలగించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చౌక ధరల దుకాణాలకు ఈ విషయంలో ఆప్షన్ ఇచ్చామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందుకు నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ప్రజలు నోట్ల రద్దుకు అలవాటు పడడానికి కాస్త సమయం పడుతుంది కాబట్టి, వారు అలవాటు పడే వరకు ఆగాలి. అంతేగానీ ఒకేరోజులో సిస్టమ్ మొత్తం మార్చేస్తే ప్రజలు మారడం కష్టం కనుక, అమలు చేసేప్పుడు దానిని తగు మోతాదులో చేయవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, డీమోనెటైజేషన్ అనేది ఒక చారిత్రక నిర్ణయం. ఎందుకంటే ప్రపంచంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మన కేంద్రప్రభుత్వం వారు ధైర్యం చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. డీమోనెటైజేషన్ వల్ల మొదట్లో కేంద్రప్రభుత్వానికి కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి కానీ ఆర్థికంగా కొంత ఇబ్బంది ఎదురయింది. కానీ, ఆ పీరియడ్ అయిపోయింది. ఇప్పుడు పరిస్థితి మళ్లీ సాధారణ స్థితికి వచ్చేసింది. భవిష్యత్తులో డీమోనెటైజేషన్ ఎంత ప్రధానమైనదో సభ్యులందరికీ తెలుసు. నల్లధనాన్ని అరికట్టడానికి, కరప్షన్ అరికట్టడానికి ఇదొక ఆయుధమని కేంద్రప్రభుత్వం చెప్పడం జరిగింది. వెయ్యిరూపాయలు, ఐదువందల రూపాయల నోట్లు రద్దు చేయడమనేది ఒక ముఖ్యమైన నిర్ణయం. దీనివల్ల రాష్ట్రప్రభుత్వాలకి రెవెన్యూ లాస్ తాత్కాలికంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో రెవిన్యూ పెరుగుతుందని ఒక ఆలోచన ఉంది. దేశంలో క్యాష్ లెస్ లావాదేవీలు జరగాలని, కేంద్రప్రభుత్వంతో పాటు రాష్ట్రప్రభుత్వం కూడా అదే ఆలోచనతో ఉంది. ముఖ్యమంత్రిగారు కొన్ని చర్యలు తీసుకోవడం వల్ల మిగతా రాష్ట్రాలతో పోల్చినప్పుడు మనకు కొంత రిలీఫ్ వచ్చింది. ఇనీషియల్‌గా చాలా ఇబ్బందులు వచ్చాయి, కామన్ మెన్‌తో పాటు, బిజినెస్‌మెన్‌కి కూడా ఇబ్బందులు వచ్చాయి. పరిశ్రమలు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. క్యాష్ ట్రాన్సాక్షన్ సులువుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అందుచేత రెవెన్యూ ఆరుశాతం వరకు పడిపోయినా కూడా రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం వల్ల సమస్యలు లేకుండా చేయడం జరిగింది. డీమోనెటైజేషన్ జరిగి చాలా రోజులు అయినందువల్ల ఇప్పుడు పరిస్థితి సాధారణంగా ఉంది. బ్యాంకులు కూడా కొంత ఈజీగా రెగ్యులేషన్ చేశాయి. ఇంకా పూర్తి స్థాయిలో చేయవలసిన అవసరం ఉంది. Because, that policy is relating to the Government of India. ఆ పాలసీని బట్టి మేము కూడా తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, ఆశయం బాగానే ఉంది కానీ, ఆచరణలో మాత్రం చాలా మంది కష్టపడుతున్నారు. కాబట్టి, ఇంకా శ్రద్ధ వహించి గట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు: అధ్యక్షా, ఈ నూతన శాసనపరిషత్ సమావేశ మందిరంలో, మొట్టమొదటి సమావేశంలో మాట్లాడేందుకు, సప్లిమెంటరీ ప్రశ్న వేసేందుకు అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు. కేంద్రప్రభుత్వం చెప్పుల్లో కాలుపెట్టి నడవడానికి అలవాటు పడిన రాష్ట్రప్రభుత్వం ఈ రకంగా అర్థరహితంగా వ్యవహరించడం విచారకరమైన విషయం. కేంద్రప్రభుత్వంలో ప్రధానమంత్రి గారు ఏ లక్ష్యాలతో డీమోనెటైజేషన్ మొదలు పెట్టారో ఆ లక్ష్యాలలో ఒక్కటి కూడా పూర్తి కాలేదనేటువంటి విషయం ఈ రోజున భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ తెలిసిన విషయం. ఈ సప్లిమెంటరీలో నేను అడుగుతున్నదేమంటే, గౌరవ ఎమ్మెల్సీ గారు రాష్ట్రంలో ఆర్థిక స్థితి ఏమిటని అడిగారు? ఆర్థికస్థితికి సంబంధించి రాష్ట్ర ఆదాయంలో 6 శాతం లోటు ఏర్పడిందనే విషయాన్ని మంత్రిగారు ప్రకటించారు. ఈ 6 శాతం లోటు ఏర్పడడానికి కారణం డీమోనెటైజేషన్ కారణమని చెబుతూనే, ఇది తాత్కాలికమైనది, సాహసోపేతమైనది, ప్రపంచంలో ఎక్కడా లేనిదని దానికి ఉపమానాలు తగిలించి దానిని పొగడడమనేది ఫలితాన్ని చూసినప్పటికీ, డిసెంబర్ 31 చూడండి, ఆ తరువాత చూడండి అని చెప్పిన తరువాత, నిన్న రిజర్వ్ బ్యాంకు అధికారులు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు, దానిలో వారు ఇప్పటికీ సమస్యలున్నాయి, ఇంకా ఆరు నెలల వరకు అవి కొనసాగుతాయని ప్రకటించడం జరిగింది. నేను ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే, డీమోనెటైజేషన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఇంకా కొనసాగుతుంది. డబ్బులు చేతికొచ్చాయి, అవసరాలు తీరుతున్నాయి అనే అంశం కాకుండా, ఈ డీమోనెటైజేషన్ చేసి డిజిటలైజేషన్ చేయాలని, క్యాష్‌లెస్ లేదా లోక్యాష్ అని ఘోరంగా ప్రస్తావించారు. ఇది ప్రజల జేబులను కొల్లగొట్టడానికి ఉపయోగపడుతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గమనించాల్సి ఉంది. ఒక వంద రూపాయల కాగితం గాని, యాభై రూపాయల కాగితం గాని, ఒక సారి డిజిటలైజేషన్ ద్వారా ట్రాన్సాక్షన్ జరిగితే, ఆ ట్రాన్సాక్షన్ ఛార్జెస్, యూజర్ ఛార్జెస్ రకరకాలుగా వాడి ఒక నోటు మార్కెట్‌లోకి వచ్చి అది డిమినిష్ అయ్యే లోపు లక్షసార్లు చేతులు మారుతుంది. ఈ లక్షసార్లు చేతులు మారడం వల్ల డిజిటలైజేషన్ అయినప్పుడు ఆ అమౌంట్ ఆ డిజిటలైజేషన్ ఆర్గనైజేషన్‌కో, బ్యాంకుకో వెళ్లే ప్రమాదం ఉంది. ఈ డిజిటలైజేషన్ ద్వారా వంద రూపాయల వెనుక పదివేల రూపాయలు బ్యాంకులకి మనం చెల్లించాల్సి ఉంటుంది. దీని నుంచి ఎలా కాపాడుకోవాలో చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, ఇది చాలా వైడ్ రేంజింగ్ సబ్జెక్టు, దీని మీద పెద్ద డిబేట్ కావాలి. ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించినదయినా, ఫలితాన్ని అనుభవించేది మనం. నేను ఆర్థికమంత్రిగారిని అడుగదలచుకుందేమంటే, డీమోనెటైజేషన్‌కి సంబంధించి ఎవరి అభిప్రాయాలు వారికి ఉన్నాయి. ప్రభుత్వం దీని ప్రభావం ఏ రంగంలో ఎంతవరకు ఉందనేది ఏమైనా అసెస్‌మెంట్ చేసిందా? చేస్తే దాని వివరాలు మీ దగ్గర ఉన్నాయా? ఓవరాల్‌గా ఎంత నష్టపోతున్నాము, దానిని ఎలా రీయింబర్స్ చేసుకోవాలనేది మీరేమైనా కేంద్రానికి, ప్రధానమంత్రి దృష్టికి తీసుకువచ్చారా? తెలంగాణా ముఖ్యమంత్రి వెళ్లి కలిసినట్లు మేము వార్తలు విన్నాము. ఆ విధంగా what ever the loss that we have been incurring due to this Demonitisation, how to get it reimburse and are you in a position to go and talk to the Prime Minister and get it reimburse. I need an answer.

శ్రీ దేవసాని చిన గోవిందరెడ్డి(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, నమస్కారం, ఈ డీమోనెటైజేషన్ ప్రభావం వల్ల రాష్ట్ర ఆదాయంలో 6 శాతం లోటు వచ్చిందని అంటున్నారు. నిజానికి అబ్సల్యూట్ టర్మ్‌లో ఎన్ని వేలకోట్ల రూపాయలు ఆంధ్రరాష్ట్రానికి నష్టం చేకూరింది? రెండోది ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో అనార్గనైజ్‌డ్ సెక్టార్ ఎక్కువగా ఉంది. ఈ అనార్గనైజ్‌డ్ సెక్టార్‌లో ఎంతమంది ఎంతవరకు నష్టపోతున్నారు? భవిష్యత్తులో ఈ డీమోనెటైజేషన్ వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చడానికి కేంద్రం ఏమైనా సహాయం చేస్తుందా? లేక రాష్ట్రప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? ఇవన్నీ కూడా సవివరంగా తెలియజేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా policy of the Government of India, it is applicable to the entire country. కరెన్సీ మానిటరింగ్ అంతా కూడా రిజర్వ్ బ్యాంక్ చూసుకుంటుంది. డీమానిటైజేషన్ మీద కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు నెగిటివ్ ఇంపాక్ట్ ఏమైనా ఉందా అనేది చూడాలి. డీమానిటైజేషన్ చేసిన కాలంలో కొంత రెవెన్యూ డెఫిసిట్ వచ్చింది. అది డీమానిటైజేషన్ వలన వచ్చిందా లేదా ఇతర కారణాల వలన వచ్చిందా, ఎకనామిక్ యాక్టివిటీస్ దెబ్బతినడానికి డీమానిటైజేషనే కారణమా అనేది పరిశీలిస్తున్నాము. డీమానిటైజేషన్ వలన కొంత ఇబ్బంది ఉంటే అది తాత్కాలికంగానే తప్ప శాశ్వతంగా ఉండే సమస్యలు కావు. దీర్ఘకాలంలో నల్లధనాన్ని అరికట్టవచ్చు. ఇటువంటి ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టి కేంద్రప్రభుత్వం దీనిని ప్రవేశపెట్టింది. చంద్రశేఖరరావు గారి పార్టీకూడా పార్లమెంట్‌లో ఉంది, దీని గురించి అక్కడ చర్చించుకోవచ్చు. ఆ పాలసీ మీద మనం చర్చించము. దాని వలన మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు పాజిటివ్‌గా ఉందా లేక నెగిటివ్‌గా ఉందా అనేది చూడాలి. మధ్యతరగతి వారు, సామాన్య మానవుడు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ కొంత ఇబ్బంది పడుతున్న సమయంలో డిజిటల్ ఎకానమీని ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్పెషల్ మీటింగ్‌లు పెట్టుకుని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకుంటూ మన రాష్ట్రం వరకు సమస్యలు లేకుండా చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. ఇంకా ఏవైనా సమస్యలుంటే అవికూడా మా దృష్టికి తీసుకుని వస్తే పాలసీ దెబ్బతినకుండా పబ్లిక్‌కు అసౌకర్యం కలగకుండా పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటాము.

గౌరవ ప్రతిపక్ష నాయకులు రీయింబర్స్‌మెంట్ గురించి అడిగారు. కానీ దీనికి రీయంబర్స్‌మెంట్ ఇవ్వరు. ఎందుకంటే పాలసీ అమలు చేస్తున్నారు. కరెన్సీ కంట్రోల్ చేస్తున్నారు. 99 శాతం వరకు డిజిటల్ ఎకానమీ ఉండాలి అంటున్నారు. నగదు లావాదేవీలు వీలైనంతవరకు తక్కువ జరగాలి అంటున్నారు. ఇవన్నీ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటి వరకు చూస్తే మనం మొదటి స్థానంలో ఉన్నాము. డీమానిటైజేషన్ వల్ల వచ్చిన సమస్యలను కంట్రోల్ చేయడంలో కాని, నెగిటివ్ ఇంపాక్ట్‌ని కంట్రోల్ చేయడంలో కాని, భవిష్యత్‌లో ఏవిధంగా రెవెన్యూస్ పెంచుకోవాలి, అదేవిధంగా ఎకనామిక్ యాక్టివిటీస్ పెరగాలనే అంశం మీద ప్రభుత్వం దృష్టి పెడుతోంది. ఇంకా సమాచారం ఏమైనా కావాలంటే సభ్యులకు పంపిస్తాము.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇటువంటి అంశాలలో కేంద్రప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందనే అంశం ఎక్కడా లేదు, రాజ్యాంగంలో కూడా లేదు. జియస్‌టిలో మనకు జరిగిన నష్టాన్ని they are going to reimburse. మానిటరింగ్ సిస్టమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ చేయదు, కేంద్రప్రభుత్వం కంట్రోల్ చేస్తుంది. ఇది మానిటరింగ్ సిస్టమ్‌కు సంబంధించిన అంశము. వాళ్లు ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు రాష్ట్రప్రభుత్వం ఏం నష్టపోతోంది, కేంద్రప్రభుత్వం ఎంతవరకు సహాయం చేస్తుంది అనేది నేను వేసిన ప్రశ్న వెనుక ఉన్న ఉద్దేశం. I do well aware. డెఫిసెట్ బడ్జెట్‌లో ఉన్నామని మీరే ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో చెప్పారు. నేను చదివాను. ఇటువంటి పరిస్థితులలో మీరు ఏవిధంగా రెవెన్యూ లోటు కాంపన్‌సేట్ చేస్తారనేది నా ప్రశ్న. అంతేకాని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే నియమం ఏమీ లేదు.

శ్రీ యనమల రామకృష్ణుడు: ఎలా కాంపన్‌సేట్ చేస్తున్నామనేది బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత గౌరవ సభ్యులు తెలుసుకుంటారు. రాష్ట్రానికి సంబంధించిన రెవెన్యూ విషయంలో ఒకచోట లోటు వస్తే మరో చోట కాంపన్‌సేట్ చేసుకుంటాము. మొత్తంమీద కొంత డెఫిసిట్ వస్తుంది. డీమానిటైజేషన్ వల్ల అన్ని రాష్ట్రాలకు కొంత డెఫిసిట్ వచ్చింది. కానీ కేంద్ర ప్రభుత్వం వారు రెవెన్యూ ఏమీ పడిపోలేదని చెబుతున్నారు. వారికి ప్రత్యక్ష, పరోక్ష పన్నులు ఉంటాయి కాబట్టి ఆదాయపు పన్ను, కార్పోరేషన్ పన్నుల ద్వారా వచ్చే ఆదాయం బాగా పెరిగిందని చెబుతున్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులకు కొరత ఉండదని భావిస్తున్నాము. డీమానిటైజేషన్ వల్ల పెద్దగా ఇబ్బందులేవీ రాలేదు. పబ్లిక్‌కు అసౌకర్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. ఇంకా ఏమైనా సమస్యలు వస్తే వాటిని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తాము.

## తూర్పుగోదావరి జిల్లాలో చౌకధరల దుకాణాలు

ప్రశ్న నెం. 9474 (08)
శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పౌరసరఫరాల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లాలో ప్రస్తుతమున్న చౌకధరల దుకాణాల సంఖ్య ఎంత?
ఆ) కొత్త దుకాణాలను ఎంత కాలంలోపు మంజూరు చేయడం జరుగుతుంది?
ఇ) అందు నిమిత్తం అనుసరించిన విధివిధానాలేమిటి?

గౌరవనీయులైన పౌరసరఫరాల శాఖా మంత్రి (శ్రీమతి పరిటాల సునీత):

అ) తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం 2659 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి.
ఆ) రంపచోడవరం డివిజన్‌ను మినహాయించి 2016, సెప్టెంబరులో తూర్పుగోదావరి జిల్లాలో 297 కొత్త చౌక ధరల దుకాణాలను ఏర్పాటు చేయడానికి మంజూరు ఉత్తరువులను జారీ చేయడం జరిగింది.

రాజమహేంద్రవరం డివిజనులో 12 చౌకధరల దుకాణాల ఏర్పాటు ప్రక్రియ పూర్తయ్యింది. చౌక ధరల దుకాణాల డీలర్ల సంఘం రిట్‌పిటీషన్లు దాఖలు చేసినందున మరియు వాటిలో కొన్ని వేసిన రిట్‌పిటీషన్లు చౌక ధరల దుకాణాల డీలర్లకు వర్తించినందున అమలాపురం, కాకినాడ, రామచంద్రాపురం మరియు పెద్దాపురం డివిజన్లలో కొత్త చౌక ధరల దుకాణాల ఏర్పాటు ప్రక్రియను చేపట్టలేదు.

ఇ) కొత్త చౌకధరల దుకాణాలను ఏర్పాటు చేయడం కోసం 17-09-2007 తేదీ గల వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలు (సివిఎస్-1) శాఖ, జి.ఓ.ఎం.ఎస్ నెం. 35లో ఇచ్చిన మార్గదర్శకాలను పాటించడమయింది.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం( స్థానిక సంస్థలు - తూర్పుగోదావరి) : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం 2,659 చౌకధరల దుకాణాలు ఉన్నాయని మంత్రి గారు చెప్పారు. అందులో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఆ ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? నూతనంగా ఇచ్చే షాపులు ఎన్ని? పాత ఖాళీలు, ఇప్పుడు నూతనంగా వచ్చే ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఈ అంశమై కోర్టులో ఏదైనా పెండింగ్ ఉందా? ఒకవేళ కోర్టులో పెండింగ్ ఉంటే దానికి కౌంటర్ దాఖలు చేసి తగిన చర్యలు చేపట్టి, ఎప్పటిలోగా పాత మరియు కొత్త ఖాళీలు భర్తీ చేస్తారో తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత: మొత్తం 295 చౌక ధరల దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. వీటిల్లో 12 మాత్రమే క్లియర్ అయ్యాయి. మిగతా 283 షాపులు కోర్టు పరిధిలో ఉన్నాయి కాబట్టి కోర్టు నిర్ణయించిన ప్రకారం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం. 9485 (09)
శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ కాలంలో వేరుశనగ పంట దెబ్బతిన్నదన్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, రైతులకు నష్టపరిహారాన్ని అందివ్వటానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.

ఆ) 619926 హెక్టార్ల విస్తీర్ణంలో 541430 మంది రైతులకు చెందిన రూ.929.88 కోట్ల మొత్తం మేరకు వేరుశనగ పంట దెబ్బతిన్నదని లెక్కగట్టి, నిర్ధారించడమయింది. కరవు మెమోరాండం ద్వారా భారత ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడమయింది. వివిధ మంత్రివర్గాల కేంద్ర బృందం అనంతపురం జిల్లాను సందర్శించి, భారత ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది.

భారత ప్రభుత్వం నుండి నిధులు అందిన వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించడమవుతుంది.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: అధ్యక్షా, నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో తాత్కాలిక రాజధాని ఏర్పాటు చేసి శాసనమండలి భవనాన్ని ఏర్పాటు చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా 9వ ప్రశ్న అడగడానికి అవకాశం ఇచ్చిన మీకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రిగారు చాలా చక్కటి సమాధానం ఇచ్చారు. అనంతపురం జిల్లాలో దాదాపు 6లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిన్నది, నష్టపరిహారంగా రూ.929.88కోట్లు ఇస్తున్నామని చెప్పారు. గతంలో పంట దెబ్బతింటే హెక్టారుకు కేవలం రూ.10,000/-మాత్రమే ఇచ్చేవారు, డిశంబరు మాసంలో అనంతపురం జిల్లాకు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు హెక్టారుకు రూ.15,000/-ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రకారంగానే ఈ నష్టపరిహారాన్ని ఇస్తున్నారని అనుకుంటున్నాను. సాధ్యమైనంత త్వరగా ఈ నష్ట పరిహారాన్ని ప్రభుత్వం నుండి రైతులకు ఇప్పించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా వర్షాలు లేక త్రాగునీటికి చాలా ఇబ్బంది ఏర్పడుతోంది, 1500 అడుగుల లోతుకు బోర్లు వేసినా నీళ్లు రాని దుర్భర పరిస్థితి ఉంది. అదే విధంగా పశుగ్రాసానికి కూడా చాలా ఇబ్బంది అవుతోంది. పశువులకు గడ్డిలేక కబేళాలకు పంపుతున్నారు. పశువులకు గడ్డిని సబ్సిడీ ఇచ్చి ఉచితంగా సరఫరా చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే విడుదల చేసి రైతాంగానికి అందించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 11.00

శ్రీ పయ్యావుల కేశవ్(స్థానిక సంస్థలు - అనంతపురం) : అధ్యక్షా, మీరు కూడా ఈ సభలో చాలా హుందాగా కనిపిస్తున్నారు. మీ ఛైర్ మరింత ఉన్నతాసనం అయిపోయింది. ఈ ఉన్నతాసనంలో మీరు మరింత హుందాగా కనిపిస్తున్నారు. మాకు కూడా మరింత సౌకర్యంగా ఉంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారికి నిజంగా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దాదాపు 8 నెలల్లో ఇంత అద్భుతమైనటువంటి భవనాన్ని ఆయన అతి తక్కువ సమయంలోనే నిర్మించగలిగారంటే, మనమందరి తరఫున వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు. అధ్యక్షా, ఖచ్చితంగా 6 నెలల 18 రోజులలో పూర్తి చేశారు.

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, అతి తక్కువ సమయంలోనే మనల్నందరినీ ఫంక్షనింగ్‌కు తీసుకువచ్చారు. ఇక్కడ మాత్రం మీ ఆసనం ఉన్నతంగా ఉంది. రాజసం అంతా మీలోనుంచే అటువైపు నుంచి కనిపిస్తోంది. ఆ రకంగా డిజైన్ చేశారు. మీకు ఆ ఆసనం మరింత ఉన్నతంగా ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్య : అంతకు ముందు ఉన్నతంగా లేరా?

శ్రీ పయ్యావుల కేశవ్ : మీరు పూర్తిగా వినలేదు. ఆ స్థానం మరింత ఉన్నతంగా ఉంది. ప్రతిపక్షం ఇంకా ఇక్కడకు వచ్చినా పాత అలవాట్లను మర్చిపోలేకపోతోంది. అందుకనే మరింత ఉన్నతంగా ఉంది అన్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రతిదీ కొంచెం ఆడిట్ చేస్తూ ఉంటారు.

శ్రీ పయ్యావుల కేశవ్ : సార్, ఒక చిన్న ప్రశ్న. అనంతపురం జిల్లాలో గత సంవత్సరం చాలా భయంకరమైన కరవుతో రైతులు బాగా నష్టపోయారు. ప్రభుత్వం కూడా సకాలంలో స్పందించి మొత్తం ఫీల్డ్ రియాలిటీ అనేదానిపైన క్షేత్రస్థాయిలో అంచనాలను బాగా వేయించారు. నష్టపోయిన పంట దాదాపు రూ.930కోట్లు నష్టం జరిగిందనే అంచనాకు వచ్చారు. ఈ అంశాన్ని కూడా కేంద్రప్రభుత్వానికి నివేదికలు పంపించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ డబ్బులు ఇవ్వడం ఆలశ్యమైనా సరే, తమ ద్వారా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే, ఈ సమయంలో ఆర్థిక మంత్రిగారు ఉంటే బావుండేది, కానీ, ఆయన ఇప్పుడే సభ నుంచి వెళ్ళిపోయారు. ఆ డబ్బులను మనం ముందుగా ఇచ్చి, ఆ తరువాత కేంద్రం నుంచి వచ్చిన దానితో మన అకౌంటులో సర్దుబాటు చేసుకునే అవకాశాన్ని కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, అనంతపురం జిల్లా రైతాంగానికి ఇంత పెద్దఎత్తున సకాలంలో చర్యలు ఏ ప్రభుత్వం కూడా తీసుకోలేదు. ఒక సంవత్సరం పోతే మాకు మొత్తం ఇన్‌పుట్ సబ్సిడీ మిగిలినవి రావడానికి దాదాపు రెండు సంవత్సరాల సమయం పట్టింది. ఈరోజున అస్సెస్‌మెంట్ చాలా త్వరితగతిన చేశారు. ఆ అస్సెస్‌మెంట్ చేయడంతోపాటు నివేదికను కూడా పంపించారు. అలాగే, వాటిని ఇవ్వడానికి కూడా అంతే స్పీడుగా ఈ ప్రభుత్వం రెస్పాండ్ అయ్యి, రాబోయే రోజుల్లో వర్షాలు పడే సమయంలో ఆ రైతులకు విత్తనాలు ఇవ్వడం, మరియు ఈ నష్టానికి ఆ రైతులకు డబ్బులు చేతికి వచ్చినట్లయితే, వారి చేతుల్లో డబ్బులు ఆడేటటువంటి పరిస్థితి ఉంటుంది. కాబట్టి, ఆ రైతాంగాన్ని ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? ఒకవేళ కేంద్రం నుంచి వచ్చే ధనం ఆలశ్యమైనా సరే, గౌరవ మంత్రిగారిని కూడా చొరవ చూపమని తమ ద్వారా కోరుతున్నాము. ఇదే అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళితే, ఆయన తప్పకుండా స్పందిస్తారనే నమ్మకం మాకు ఉంది. దానిని కూడా పరిశీలిస్తారా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం సతీష్ ప్రభాకర్ ( స్థానిక సంస్థలు – గుంటూరు) : అధ్యక్షా, తొలిసారిగా ఈ నవ్యాంధ్ర రాష్ట్రంలో శాసనమండలిలో మాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు ఇక్కడ మాట్లాడే ప్రధానమైన సమస్యలలో రైతులకు సంబంధించిన సమస్య కూడా ఒకటి. ముఖ్యంగా ఇక్కడ గత సంవత్సరమైనా, గడచిన సంవత్సరాలైనా రైతులకు డెల్టా ప్రాంతంలో ఎక్కువగా సమస్యలు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీరు తీసుకురావడం వలన రైతాంగం అంతా బ్రహ్మాండమైన పంటలు పండించి ఆనందంగా ఉన్నారు. కానీ, అపరాలు వేసే సందర్భంలో డెల్టా ప్రాంతంలో ఎక్కువగా రెండవ పంటకు సంబంధించి గుంటూరు, ప్రకాశం జిల్లాలోని కొంత భాగంలో పంటలను వేశారు. ఆ పంటలలో ముఖ్యంగా మినుము పంటకు క్రొత్తగా వచ్చినటువంటి వైరస్ ద్వారా అత్యధికంగా పంటలకు నష్టం వచ్చింది. మొదటి పంట దాదాపు 45 బస్తాల వరకు బాగా పండిందని రైతులు ఎంత ఆనందంగా ఉన్నారో, ఈ రెండవ పంట అయిన మినుము పంట వేసేసరికి, ఆ పంటకు క్రొత్తగా వచ్చిన వైరస్ వల్ల పెట్టిన పెట్టుబడి అంతా పోయి, వేసిన పంటకు

నష్టం వచ్చే పరిస్థితి రైతాంగానికి ఏర్పడింది. దయచేసి తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే, పంట నష్టానికి సంబంధించి ఎన్యూమరేట్ చేసే విధానంలో ముందస్తుగా పంట వేసినటువంటి రైతాంగానికి సంబంధించి ఆనవాళ్ళు లేవనే కారణాల చేత, దానిని ఎన్యూమరేట్ చేసి, వారికి నష్టపరిహారం ఇచ్చేదానిలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దయచేసి, ముందుగా పంట వేసి నష్టపోయిన రైతులు ఎవరైతే ఉన్నారో, వారందరూ ఆ పంటను మేకలకు, గొర్రెలు తినడానికి వదిలివేయడం జరిగింది. అటువంటి పంట నష్టపోయిన రైతులను కూడా ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే క్షేత్రస్థాయిలో ఉండి ఎన్యూమరేట్ చేసే అధికారులు ఎవరైతే ఉన్నారో, వాళ్ళు స్థానికంగా ఉండే జన్మభూమి కమిటీ సభ్యులైనా, లేక ప్రభుత్వం అపాయింట్ చేసిన ఎంపిడిఓల ద్వారా అంటే, ఆ పంటలు వేసిన రైతులు నిజంగా నష్టపోయారా లేదా, వారికి నష్టం వచ్చిందా లేదా అని కూలంకషంగా పరిశీలించి, వాస్తవాలను తెలుసుకుని, వాటిని కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి, దెబ్బతిన్నటువంటి రైతాంగాన్ని ఆదుకునేటటువంటి అవకాశం ఉంటుంది. మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెపుతున్నదేమంటే, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదు, ప్రతి ఒక్క ఎకరా పండించే రైతన్నను మనం కాపాడాలని ఆయన చెపుతున్నారు. గౌరవ మంత్రిగారు కూడా మా జిల్లాకు సంబంధించిన వారే. వారు కూడా ఈ రైతాంగం పట్ల, వ్యవసాయదారుల పట్ల అమితమైన అభిమానం కలిగిన వ్యక్తి. వారు వ్యవసాయానికి సంబంధించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా ఆ రైతు పడే కష్టాలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా వారు ప్రత్యేకమైన బాధ్యతను తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు ఏమో మీ జిల్లాకు సంబంధించిన వారు అన్నారు. కానీ, ప్రశ్న మాత్రం అనంతపురం జిల్లాకు సంబంధించినది.

శ్రీ ఆనం సతీష్ ప్రభాకర్ : కానీ, అధ్యక్షా, ఈ సంఘటనలు మా జిల్లాలో కూడా జరిగాయని చెప్పాను. మొట్టమొదటి సారి మా జిల్లాలో కూడా ఈ సమస్యలు ఉన్నాయని తమ ద్వారా తెలియజేశాను. రైతాంగం రెండవ పంటగా మినుమును వేసుకున్న వారికి క్రొత్తగా వచ్చిన ఈ వైరస్ వలన ఆ రైతులు పంట నష్టపోయారనే విషయాన్ని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ( స్థానిక సంస్థలు – కృష్ణా) : అధ్యక్షా, ఈ నూతన భవన నిర్మాణం చాలా బావుంది. ఈ సభలో మొదటగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి డైనమిక్ లీడర్ షిప్‌లో ఈ నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది. నిన్న, మొన్నటి వరకు ఆ పాత భవనాన్ని అలాగే, హైటెక్ సిటీలో ఉన్న భవనంలో చూస్తే, జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ చాలా బావుందని అనుకునే వాళ్ళం. ఈరోజున ఇక్కడకు వచ్చి, ఇక్కడ కూర్చుని మాట్లాడడం, ఇక్కడ కూర్చుంటేనే ఆ హుందాతనం, మా సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ చెప్పినట్లు మీ ఛైర్‌లో ఆ రాజసం ఎలా కనపడుతుందో, ఇక్కడ మేము కూర్చోవడంలో కూడా అంత హుందాతనం కనపడుతోంది. మన కౌన్సిల్‌కు ప్రత్యేకమైనటువంటి గౌరవం ఈ రోజున ఈ హాలు ద్వారా వచ్చిందని నేను భావిస్తున్నాను. ఆ అవకాశం కల్పించిన మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మా డెల్టా ప్రాంతంలో ప్రత్యేకించి కృష్ణా జిల్లాలో కూడా రెండవ పంటగా వేసినటువంటి మినుము పైర్లు తీవ్రంగా దెబ్బతినడం జరిగింది. వాటిపైన మేము గౌరవ మంత్రిగారికి కూడా రిప్రజెంట్ చేశాము. కానీ, ఇంతవరకు కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి జవాబు లేదు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి దయతో కృష్ణా నది ఎండిపోయినా, మాకు ఆ నీళ్ళు రాకపోయినా, పట్టి సీమ ద్వారా మా డెల్టా ప్రాంతానికి నీళ్ళు వచ్చాయి. మొదటి పంట అయిన ఖరీఫ్‌ను మేము చక్కగా పండించుకోవడం జరిగింది. ఆ ఆనందంలో ఉండే రైతులకు ఈ రెండవ పంటకు తెగులు మొదలైన వాటివలన వారందరూ చాలా నిరాశలో ఉన్నారు. కానీ, ఆ పంటలు నష్టపరిహారానికి సంబంధించి ఎంక్వైరీ చేయడానికి జియోట్యాగింగ్ చేయమని గౌరవ మంత్రిగారు ఆదేశించడం జరిగింది. కానీ, ఆ పంట పాడైపోయిందని చెప్పి, ఆ పంటను పశువులను మేపుకోవడానికో, లేక ఇంకొక పంటలు అయిన చెరకు పంట లేక దాళ్వా వేసుకోవడానికో వెంటనే దానిని దున్నించి వేయడం జరిగింది. అధ్యక్షా, తమ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే, ఇప్పుడు జియోట్యాగింగ్ చేయడానికి అవకాశం లేదు. జియోట్యాగింగ్ చేసిన వారికి సుమారు రూ.10,000లు ఇస్తామని చెప్పడం జరుగుతోంది. ఈ ప్రభుత్వం వారికి ఇవ్వదలచుకున్న ఆ డబ్బులను పంట వేసిన రైతులందరికీ కూడా ఎన్యూమరేషన్ చేయించి, విఆర్వోలు, విఆర్ఏలు, జన్మభూమి కమిటీ సభ్యులు లేక గ్రామ పంచాయతీల ద్వారానో ఎంక్వైరీ చేయించి నష్టపోయిన రైతులందరికీ కూడా అంటే జియోట్యాగింగ్‌కి ఆధారాలు లేనటువంటి వారికి కూడా ఆ నష్టపరిహారాన్ని ఇస్తే, ఆ రైతులందరు సంతోషిస్తారు. అలాగే, పట్టిసీమ ద్వారా నీళ్ళు ఇచ్చి, డెల్టా రైతాంగం అందరిని సంతోషపెట్టారు. అలాగే, రెండవ పంటకు కూడా మీరు వారిని సంతోషపెడితే, ప్రభుత్వానికి ముఖ్యంగా మంత్రిగారికి వారు ఈ డెల్టా ప్రాంతంలోనే ఉన్నారు కాబట్టి, వారికి, ముఖ్యమంత్రిగారికి మంచి పేరు వస్తుంది కాబట్టి, దీని గురించి కూడా సీరియస్‌గా ఆలోచించవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రాము సూర్యారావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారిని అందరూ అభినందిస్తున్నారు. నేను కూడా వారిని ఇంత చక్కటి భవనాలను కట్టినందుకు అభినందిస్తున్నాను. అందుకు మంత్రులందరూ సహకరించారు. మీరు, స్పీకర్‌గారు కూడా సహకరించినందువల్లే, ఇంత చక్కటి భవనాలు ఏర్పడ్డాయి. దాంతో పాటు అందరం ఇంత ఆనందాన్ని పంచుకున్నాము. వాటితోపాటు అన్ని జిల్లాల రైతుల మీద దృష్టిపెట్టాలి. అలాగే, మనం ఎంత హుందాగా ఉన్నామో, ఆ రైతులను కూడా హుందాగా ఉండేలా చూడమని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మేకా శేషు బాబు ( స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు వందకోట్ల రూపాయల వరకు ఇన్‌పుట్ సబ్సిడీ రావలసి ఉంది. ఈ సమావేశాల్లో ఈ అంశాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అప్పటి నుంచి కూడా ఎన్యూమరేషన్ చేయడం జరిగింది. అలాగే, సుమారు 88,000 మంది కౌలు రైతులకు ఇంకా ఇన్‌పుట్ సబ్సిడీ రావలసి ఉంది. వాటిని ఎప్పటిలోగా విడుదల చేస్తారు? వాటిని కూడా త్వరలోనే విడుదల చేయాలని నేను రైతుల పక్షాన ఉండి, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడి రైతులకు కనీసం ఋణాలు కూడా రాని పరిస్థితి ఉంది కావున వాటిని త్వరగా విడుదల చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, అనేక రకాలుగా రైతులందరూ ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రభుత్వం

వెంటనే ఆ ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేసి తక్షణమే ఆ రైతులందరినీ ఆదుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ఉ.11.10

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గుండుమల తిప్పేస్వామి గారు అనంతపురం జిల్లా ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడటం జరిగింది. వేరుశనగ పంటను కాపాడటానికి గౌరవ ముఖ్యమంత్రి గారు మానవ పయత్నం ఏదైతే చేయాలో ప్రభుత్వం కూడా అదే చేయడం జరిగింది. రెండవది అనంతపురం జిల్లాలో 6,19,000 హెక్టార్లు మొత్తం కూడా ఎన్యూమరేషన్ చేయడం జరిగింది. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ఉండాలని పంట వేసిన ఏరియా మొత్తం కవర్ చేయడం జరిగింది. దానికోసమే మొత్తం ఎన్యూమరేట్ చేసి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పంటను కాపాడేందుకు రెయిన్ గన్స్‌ని వాడటానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ప్రయత్నం చేశాము. ప్రతిపక్ష పార్టీ తరఫున కోర్టుకి వెళ్లి ఒక నెల జాప్యం చేశారు. నెల రోజుల ముందు గనుక రెయిన్ గన్స్‌ని వాడినట్లయితే వేరుశనగ పంటను కాపాడేటటువంటి అవకాశం కూడా ఉండేది. రెయిన్ గన్స్‌ని వాడే విధానం గతంలో ఎన్నడూ లేదు. అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి గారు ఆరు రోజులపాటు ఉండి ఐఏయస్ అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో సమావేశమై రెయిన్ గన్స్ వాడే విధానం ఏదైతే ఉందో వాటి ద్వారా పంటను కాపాడే ప్రయత్నం చేయడం జరిగింది. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా వర్షాభావ పరిస్థితులు ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి గారు రాయలసీమ జిల్లాలో పర్యటించి వేరుశనగ పంటను కాపాడాలని రెయిన్ గన్స్ అనే కొత్త కాన్‌సెప్ట్‌ను తీసుకువచ్చారు. ఈ కొత్త కాన్‌సెప్ట్‌ను రైతులు అలవరచుకోవాలని, వర్షాలు ఆలస్యంగా కురిసినప్పటికీ రెయిన్ గన్స్ ద్వారా పంటలను కాపాడుకోగలుగుతామనే నమ్మకాన్ని, విశ్వాసాన్ని రైతులకు కలగచేయడం జరిగింది. ప్రతిపక్ష పార్టీ వారు కోర్టుకు పోయి అడ్డుపడకపోయినట్లయితే పది, పదిహేను రోజుల ముందు గనుక రెయిన్‌గన్స్‌ను వాడి ఉన్నట్లయితే ఇంకా ఎక్కువగా పంటను కాపాడుకునేటువంటి అవకాశం ఉండేది. ఆ విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ దేశంలోనే రెయిన్ గన్స్‌ను తీసుకువచ్చి వర్షాలు పడకపోయినా కూడా పంటను కాపాడుకోవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది.

అధ్యక్షా, గుండుమల తిప్పేస్వామి గారు నీరు, గడ్డి సప్లై చేయాలని అడిగారు. పశువులను పోషించే వారిని ప్రోత్సహించడం కోసం ఈ రోజు దేశంలో ఎక్కడా లేని విధంగా 50 నుండి 70 శాతం వరకు సబ్సిడీ మీద హైడ్రోఫ్లోరిక్ గాని, అజోలా, సైలెజ్, పాతర గడ్డి మీద అన్ని రకాలుగా సబ్సిడీ ఇస్తున్నాం. అదేవిధంగా నీటి కొరత ఎక్కడా లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కొంచెం అటూ ఇటూ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సబ్సిడీ ఇవ్వాలని శ్రీ పయ్యావుల కేశవ గారు అడిగారు. ఆ విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లి ఇన్‌పుట్ సబ్సిడీని వీలైనంత త్వరగా అందించడానికి ప్రయత్నం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. శ్రీ ఆనం సతీష్ ప్రభాకర్ గారు కూడా అడిగారు. ఎందుకంటే గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రబీలో వేసినటువంటి మిరప పంటకు తెగుళ్ల వలన నష్టం జరిగింది.

అధ్యక్షా, శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ గారు ప్రస్తావించిన అంశాలపై ఎన్యూమరేట్ చేస్తున్నామని తమ ద్వారా మనవిచేస్తున్నాను. జియో-ట్యాగింగే కాకుండా ఎవరైతే పంట వేశారో ఆ పంటను తీసేసి మరల వేరే పంటను వేసి పశువులకు ఉపయోగపడే విధంగా చూడాలి. హెక్టారుకి పదివేల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా మీకు తెలియజేయడం జరిగింది. జియో-ట్యాగింగ్ కూడా అందుబాటులో ఉండే విధంగా చేస్తున్నారు. అందుబాటులో లేనటువంటిది ఏదైతే ఉందో పంట వేసి తీసేసిన సమాచారం మా దగ్గర ఉంది. కాబట్టి అవి కూడా చేస్తామన్నారని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో వేరుశనగ పంటకి కేవలం రూ.6వేలు ఉండేది. తెలుగు దేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారు వచ్చిన తరువాత వేరుశనగ పంటకి హెక్టారుకి రూ.15 వేలు ఇవ్వటం జరుగుతుంది. ఆ విధంగా నష్టపోయిన రైతులు ఎవరైతే ఉన్నారో వారికి కూడా హెక్టారుకి రూ.15 వేలు చొప్పున రూ.929,88,000/-ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేయడం జరిగింది. శ్రీ మేకా శేషుబాబు, శ్రీ రాము సూర్యారావు గారు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ గురించి అడిగారు. పెండింగ్ ఇన్‌పుట్ సబ్సిడీ కూడా త్వరలో విడుదల చేయడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, రెయిన్ గన్స్‌తో పంటలను కాపాడారు అని అంటున్నారు. అంతా కాపాడటానికి కారణం మేము పంటలను కాపాడాము అని చెబుతున్నారు కదా! మరి పంటలను కాపాడిన వారు కొన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ఎందుకు ప్రకటించవలసిన అవసరం ఎందుకు వచ్చింది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను ముందుగానే చెప్పాను. రెయిన్ గన్స్‌ను వాడటానికి వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున కోర్టుకు వెళ్లటం వలన ఒక నెల రోజులు ఆలస్యమైంది. ఆ నెలరోజుల ఆలస్యానికి వారు అడ్డుపడకపోతే సకాలంలో రెయిన్ గన్స్‌ని ఉపయోగించినట్లయితే పంట నష్టం జరిగేది కాదు. ఆలస్యం జరిగినందువల్లనే పంట నష్టం జరిగింది కాబట్టి 6,19,000 హెక్టార్లలో వేసిన పంట మొత్తం ఎన్యూమరేట్ చేసే పరిస్థితి వచ్చింది. దీనికి ప్రధాన కారణం కోర్టుకు వెళ్లి రెయిన్ గన్స్ విషయం జాప్యం చేయటమే. దానికి కూడా వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ వారే కోర్టుకు వెళ్లారని స్పష్టంగా గౌరవ సభ్యులకు తెలియజేశాను.

## రైతుల ఆత్మహత్య

ప్రశ్ననెం.9596(10)

సర్వశ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్ చంద్రబోస్, దేవసాని చిన్న గోవిందరెడ్డి, ఎం.ఎల్.సిలు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో 2015, 2016 సంవత్సరాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల సంఖ్య ఎంత?
ఆ) ఈ విషయంలో ఏదేని జాతీయ ఏజెన్సీ నివేదిక ఇచ్చిందా? అయితే ఆ వివరాలు ఏమిటి?
ఇ) రైతుల ఆత్మహత్యలు పెరగడానికి గల కారణాలు ఏమిటి? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)

అ) జిల్లాస్థాయి త్రిసభ్య కమిటీ నివేదికల ప్రకారం రాష్ట్రంలో వరుసగా 2015, 2016 సంవత్సరాల్లో 136 మంది మరియు 34 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఆ) అవునండీ. 2015, జాతీయ నేర నివేదికల బ్యూరో నివేదిక ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 516 మంది రైతుల ఆత్మహత్యలు నమోదు అయ్యాయి. వీటిలో 19.5 శాతం సాగు సంబంధిత సమస్యల వల్ల, 38.7 శాతం రుణ బాధల వల్ల మరియు 41.8 శాతం కుటుంబ సమస్యలు, అనారోగ్య, మత్తు మందులు దుర్వినియోగం మొదలైన కారణాలు వల్ల సంభవించాయి.

ఇ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

రైతుల ఆత్మహత్యలపై తుది పరిశీలన నివేదికను సమర్పించడం కోసం ఏర్పాటు చేయబడిన త్రిసభ్య కమిటీ ఆత్మహత్యలకు దారితీసున్న రైతుల దురవస్థకు ప్రధాన కారణాలుగా ఈ క్రింది వాటిని గుర్తించింది.

1. బోరు బావుల వైఫల్యం.
2. అత్యధిక సాగువ్యయంతో వాణిజ్య పంటలను పండించడం.
3. గిట్టుబాటుకాని ధరలు.
4. మౌఖిక కౌలు మరియు బ్యాంకు రుణాలను వినియోగించుకోవడానికి అనర్హత.
5. అధిక వడ్డీ రేట్లకు ప్రైవేటు రుణాలు.
6. తక్కువ, అనియుత వర్షపాతం, ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రతికూల వాతావరణ పరిస్థితులు.
7. పిల్లల విద్య, అనారోగ్యం, వివాహాల నిమిత్తం ఖర్చు చేసిన అధిక వ్యయం.

- రైతుల దురవస్థను తొలగించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.
- 31-12-2013 తేదీ నాటి వరకు బకాయి ఉన్న రుణాలను ఒక్కొక్క కుటుంబానికి రూ.1.50 లక్షల వరకు మాఫీ చేయడానికి వ్యవసాయ రుణ విముక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసింది.
- ఈ తేదీ వరకూ రుణ విముక్తి పథకం క్రింద రూ.11,032 కోట్ల మొత్తాన్ని మాఫీ చేయడమైనది.
- వడ్డీలేని రుణాలు మరియు పావలావడ్డీ, వ్యవసాయ యాంత్రీకరణ, పంట బీమా, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందచేయడంలాంటి ఇతర పథకాలను కష్టాలలో ఉన్న రైతుల కోసం అమలు చేయడమవుతుంది.
- అంతేకాక, కౌలు రైతులకు రుణసౌకర్యాన్ని కల్పించడానికి సాగు ధృవపత్రాన్ని వ్యవసాయ శాఖ జారీ చేస్తున్నది. ఈ ధృవపత్రంలో కొలాటరల్ సెక్యూరిటీ లేకుండానే

పంటను తనఖా పెట్టుకోవడం ద్వారా కౌలు రైతులు రూ.1.00 లక్ష వరకు బ్యాంకు రుణాన్ని పొందగలుగుతారు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మంత్రిగారు ఏజెన్సీల నుండి వచ్చిన సమాచారం ప్రకారం ఒకటి త్రిసభ్య కమిటీ నివేదిక ప్రకారం ఎంతమంది చనిపోయారు, రెండవది నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారం ఎంతమంది చనిపోయారనేది చెప్పారు. దీనిలో బేసిక్‌గా మంత్రిగారి దగ్గరి నుండి సమాధానం వస్తే ఫర్‌దర్‌గా కొన్ని ప్రశ్నలను అడుగుతాను. మంత్రిగారు ఈ మరణాల అంశంలో త్రిసభ్య కమిటీ నివేదిక మీద ఆధారపడుతున్నారా? లేక నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్ట్ ప్రకారం ఆధారపడుతున్నారా?

ఉ.11.20

వ్యవసాయ కారణాలవల్ల, రుణ భారముతో, వ్యక్తిగత కారణాల వల్ల, ఏ ఏ కారణాల వల్ల ఎంత మంది రైతులు చనిపోయారనేది నేషనల్ క్రైమ్ బ్యూరో చాలా స్పష్టంగా చెప్పింది. దానిని డిస్‌ప్యూట్ చేయడమనేది సరైన పద్ధతి కాదు. మీరు దేనిని ఆధారంగా చేసుకుని చెప్పారో, చెబితే దానిని బట్టి నేను రెండు సప్లిమెంటరీలు సమర్పిస్తాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు, పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు అడిగిన దానికి సమాధానంగా మేము Three men Committee Report and Forensic lab Report అధారంగా నిర్ణయం తీసుకుని సమర్పించడం జరుగుతుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో గౌరవనీయులైన చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం వచ్చిన తొలి రోజు నుండి ఎక్కడ ఏ రైతు ఆత్మహత్య చేసుకున్నా వారి కుటుంబానికి రూ.5లక్షలు ఇస్తున్నటువంటి ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం. త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని రూ.5లక్షలు చెల్లించడం జరుగుతుంది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : సార్, రూ.5లక్షలు ఇస్తున్నారా, ఎంత ఇస్తున్నారనేది నేను అడగడంలేదు. National Crime Bureau Report statisticsను అందరూ దేశ వ్యాప్తంగా పరిగణనలోకి తీసుకుంటారు. త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా చేస్తున్నామన్నారు. అంటే రూ.5లక్షలు ఇచ్చేటువంటిది గణనీయంగా తగ్గించడమవుతుంది. మొత్తం చనిపోయిన వారి సంఖ్యను నమోదు చేయడం లేదు. నమోదు అయిన దాని మీద త్రిసభ్య కమిటీ వేసి దాని ప్రకారం తీసుకుంటున్నారు.

ఇప్పటి వరకూ వ్యవసాయం మీదనే చర్చ జరిగింది. చాలా బ్రహ్మాండంగా చేశామని చెప్పారు. దీనిలో 2014 నుండి ఇప్పటి వరకూ 2,284 మంది రైతులు చనిపోయారని ఉంది. గత సంవత్సరం త్రిసభ్య కమిటీ ఇచ్చిన దానిలో 136 మంది రైతులు చనిపోయారని, నేషనల్ క్రైమ్ బ్యూరో చెప్పిన దానిలో 516 మంది రైతులు చనిపోయారని ఉంది. 516 మందికి 136 మందికి ఎక్కడా పొంతన లేదు. రికార్డులలో పొరపాట్లు జరిగినా ఇంత తేడా రాదు కదా? నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక తప్పుగా ఇవ్వరు కదా? దీనిలో 19.5శాతం సాగుకు సంబంధించిన సమస్యలు అంటే వ్యవసాయానికి సంబంధించినవి. 38.7శాతం రుణ బాధల వల్ల, మిగతా 41శాతం కుటుంబ సమస్యలు. అవి పరిగణలోకి తీసుకోకపోయినా కూడా చనిపోయినటువంటి 516

మందిలో 332 మంది వ్యవసాయానికి సంబంధించిన సమస్యల వల్లనే చనిపోతున్నారు. దీనిని ఎలా డిస్ప్యూట్ చేస్తాము? త్రిసభ్య కమిటీ చేసిన దానికి నేషనల్ బ్యూరో ఇచ్చిన ఫిగర్స్‌ను ప్రశ్నిస్తున్నారంటే అది కరెక్టు కాదు. రైతులకు రుణ మాఫీ సక్రమంగా జరగని కారణంగా వారికి రుణ బారం పెరిగిపోవడం వలన, ఎక్కువగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రెండవది కరవు ప్రాంతం డ్రై స్పెల్స్ వలన. ఇంతకు ముందు వ్యవసాయశాఖా మంత్రిగారు చెప్పారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు ఆలస్యం చేశారు కాబట్టి అనంతపురం జిల్లాలో మేము సక్రమంగా రెయిన్ గన్స్ ఉపయోగించలేకపోయామని చెప్పారు దానిలో వాస్తవం లేదు. రాజకీయంగా అన్ని గ్రామాలలో ఉన్న రైతులు ఒకే పార్టీకి చెందిన వారు ఉండి వారు అడ్డుకోవడం లేదా వారు కోర్టుకు వెళ్లితే చేయడం కాదు. ఈ సంవత్సరం మొత్తం మూడు జిల్లాలలో 301 మండలాలు కరవు ప్రాంతాలు అనంతపురం జిల్లాలో మెత్తం 63 మండలాలకు 63 మండలాలు కరవు మండలాలే. చిత్తూరు 66 మండలాలకు 66 మండలాలు కరవు మండలాలే అలాగే ప్రకాశం 56 మండలాలకు 56 మండలాలు కరవు మండలాలే. అనంతపురంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ వారు ఏదో చేశారు అందువల్ల మేము కాపాడలేకపోయామనేది రాజకీయంగా అది ఒక పార్టీ మీదకు నెట్టడం తప్ప వాస్తవం కాదు. శ్రీమతి పి.శమంతకమణిగారు అడిగారు మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవడానికి కూడా నీళ్లు లేవని. మీరు రెయిన్ గన్స్‌కు ఎక్కడ నుండి నీళ్లు తీసుకువస్తారు? రెయిన్‌గన్స్ తీసుకురావడం ప్రచారం కోసం తప్ప రెయిన్‌గన్స్ వల్ల పంటలు బాగున్నాయనడంలో వాస్తవం లేదు. గిట్టుబాటు ధర లేకపోవడం వలన చాలా మంది రైతులు చనిపోయారు. గిట్టుబాటు ధర ఇవ్వాలని, కనీస మద్ధతు ధర పెంచాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సు చేసింది. గతంలో వాటిని అమలు చేస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తుందా? స్వామినాథన్ కమిటీ సిఫార్సుల గురించి ఎక్కడైనా మాట్లాడుతున్నారా? వాటిని అమలు చేయడానికి మీకు వచ్చిన అభ్యంతరం ఏమిటి? స్వామినాథన్ కమిటీ సిఫార్సులలో మనము చెప్పిన ప్రైసెస్ CACP ఆమోదించకపోతే కనీసం రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూపంలో ఇవ్వమన్నారు. చుట్టుప్రక్కన ఉన్నటువంటి కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, వెస్ట్‌బెంగాల్ వంటి రాష్ట్రాలు రైతుకు గిట్టుబాటు ధరను ప్రకటించాయి. క్వింటాలుకు రూ.300 నుండి రూ.400 వరకూ ప్రక్క రాష్ట్ర ప్రభుత్వాలు బోనస్ ఇస్తు న్నారు. మనం ఎందుకు కనీస మద్ధతు ధర ఇవ్వడంలేదు. మనం కూడా ఇలాంటి బోనస్‌లు ఇచ్చి వాస్తవాలు గ్రహించినట్టయితే రైతాంగానికి ఇబ్బందిలేకుండా ఉంటుంది.

ప్రత్యేకంగా ఈ సంవత్సరం చాలా బ్రహ్మాండంగా 40 నుండి 50 బస్తాల వరకూ పండినవి. సన్‌పేస్ ఎక్కువగా ఉన్న చోట ఎక్కువగా పండుతాయి. వర్షాకాలంలో కొంచెం తక్కువగా పండుతాయి. సీజనల్‌గా పండే చోట పండినవి. ఇది నేచురల్ ప్రోసెస్. ఈ సంవత్సరం వ్యవసాయం బ్రహ్మాండంగా ఉందన్నారు. ఖరీఫ్ పంటకు సంబంధించి 2014-15వ సంవత్సరంలో 43.86 లక్షల హెక్టార్లలో సాధారణ సాగు అయితే 2014-15 సంవత్సరంలో 40.96 శాతం సాగు అయ్యింది. అంటే 2.3 శాతం మైనెస్. 2015-16వ సంవత్సరంలో 7.52 శాతానికి మైనెస్ పెరిగింది. అంటే 36.34 లక్షల హెక్టార్లలోనే సాగు అయ్యింది. 2016-17వ సంవత్సరంలో 38.62లక్షల హెక్టార్లలోనే సాగయ్యింది. రబీలో చూసినట్లయితే 27.26 లక్షల హెక్టార్లు సాధారణ సాగు అయితే 2015వ సంవత్సరంలో 23.18, 2016వ సంవత్సరంలో 22.76 శాతం 2017వ సంవత్సరంలో అన్నిటికంటే తక్కువగా 19.47లక్షల హెక్టార్లలోనే పంటలు పండినవి. గణనీయంగా తగ్గినవి.

ఉ.11.30

సోదరులు సతీష్ గారేదో చెబుతున్నారు. చెప్పండి. మేం కూడా వింటాము. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కానందువల్ల రైతుల ఆత్మహత్యలు జరుగుతుంటే, మేం త్రిసభ్య కమిటీ సిఫార్సుల మేరకు చేస్తున్నామంటే కరెక్టు కాదు. ఇప్పటికైనా దేశమంతా అడాప్ట్ చేస్తున్నటువంటి నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్టు ప్రకారం మీరు ఎందుకు అమలుచేయడం లేదనేది నా ప్రశ్న. దాన్ని అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. రెండవ పంట క్రింద వేసిన మినుముల పంట పూర్తిగా పోయింది. ధరలు తగ్గిపోయాయి. వాటిని గురించి ప్రభుత్వం సక్రమంగా ఆలోచిస్తేనే రైతులు ఒడ్డున పడతారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు, పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు చెప్పిన అంశాలు చూస్తే, నేషనల్ క్రైమ్ రిపోర్టు ప్రకారం వాళ్లిచ్చినటువంటి నివేదికలో చూస్తే 19 శాతం పూర్తిగా సాగుచేసిన రైతులు చనిపోయారనేది ఉంది. మిగతా 38 శాతం మంది బ్యాంకులకు బకాయిలు పడి ఉన్నారు. అంటే ఇక్కడ ఒక్క సాగు మాత్రమే కాకుండా ఇతరత్రా రుణాలు కూడా ఉన్నాయి. మూడవది మిగతా 41 శాతం విషయంలో మీకు డీటెయిల్డుగా చెప్పడం జరిగింది. అనారోగ్యం, కుటుంబ సమస్యలు వంటి కారణాలు కూడా ఉన్నాయి. నేషనల్ క్రైమ్ రిపోర్టు వారిచ్చిన నివేదికలోనూ ఇదే ఉంది. కాబట్టి, సంవత్సరాల వారీగా త్రిసభ్య కమిటీ వెరిఫికేషన్‌లో ప్రభుత్వం దృష్టికి వచ్చినటువంటి గణాంకాలు చూస్తే, స్పష్టంగా 2014లో 48, 2015లో 136, 2016లో 34 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు త్రిసభ్య కమిటీ ఇచ్చిన రిపోర్టులో ఉంది. ఈ త్రిసభ్య కమిటీలో ఆర్డీఓ, డిఎస్పీ, ఏ.డి.అగ్రికల్చర్ సభ్యులుగా ఉన్నారు. గ్రామాల్లో వీళ్లు వెరిఫై చేసిన తరువాత ఈ రిపోర్టును ఆధారంగా చేసుకుని రైతు ఆత్మహత్యలుగా ప్రభుత్వం నిర్ధారణ చేసిన తరువాత వారికి పేమెంట్ కూడా చేయడం జరుగుతోంది.

అదేవిధంగా రైతుల అత్మహత్యల్ని తగ్గించడానికి ప్రభుత్వం అనేక రకాల చర్యలను తీసుకుంటున్నది. ఒక్కో కుటుంబానికి రూ.1,50,000 చొప్పున రుణమాఫీ చేసి, ఇప్పటికి గత రెండు సంవత్సరాల్లో రూ.11,032 కోట్ల మేర రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకుండా, రిజర్వుబ్యాంకు సహకారం లేకుండా రూ.16,000 కోట్లు రాష్ట్ర రెవిన్యూ లోటున్నా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచ్చిన మాటకు నిలబడి అసాధ్యమన్న దాన్ని సుసాధ్యం చేసి సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి సంవత్సరం రైతుల ఆత్మహత్యలు తగ్గిస్తున్నాము. అదేవిధంగా రూ.24,000 కోట్లు అవుతోంది. ఆ సబ్జెక్టు వచ్చినప్పుడు మళ్లా చెబుతాను. ఇది దేశ చరిత్రలోనే ఒక రికార్డు అధ్యక్షా. రూ.24,000 కోట్లు రుణమాఫీ, రూ.11,032 కోట్లు రెండు సంవత్సరాల్లో రైతుల ఖాతాల్లో జమ చేశాము. రూ.50,000 లోపు రుణాలున్నటువంటి సుమారు 22 లక్షల 56 వేల కుటుంబాలకు ఒకేసారి వన్ టైం సెటిల్‌మెంట్ అయిపోయింది. ఈవిధంగా రైతుల ఆత్మహత్యల్ని తగ్గించగలిగామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా ఈ రైతుల ఆత్మహత్యల్ని నివారించడానికి ప్రభుత్వం నుండి తీసుకున్న చర్యల్లో ఒకటి రుణమాఫీ అయితే, రెండవది వడ్డీ లేని రుణాలు మరియు పావలా వడ్డీ. వ్యవసాయ యాంత్రీకరణ, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ

అందజేయడం వంటి ఇతర పథకాలు కూడా కష్టాల్లో ఉన్న రైతుల కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అమలుచేయడం జరుగుతోంది.

అదేవిధంగా కౌలు రైతులకు కూడా కల్టివేషన్ సర్టిఫికెట్స్ ఇస్తున్నాము. సర్టిఫికెట్లతోబాటు, ఎల్ఇసి కార్డులు కూడా ఇస్తున్నాము. దీనివల్ల ఏమౌతోందంటే, ఆశించిన రీతిలో బ్యాంకులు రావడం లేదు కాబట్టి, ఇటీవలే గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో మాట్లాడి వచ్చే ఏడాది నుండి కౌలు రైతులకు కూడా బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము. లక్ష రూపాయల వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కౌలు రైతులకు రుణాలు ఇచ్చేటువంటి అవకాశాలు కల్పించడం జరిగింది. ఆ విధంగా ఈ ప్రభుత్వం ఏవిధంగానైనాసరే రైతుల ఆత్మహత్యలు లేకుండా చేయాలని అనేక పథకాలను ప్రవేశపెట్టింది.

ఈ రోజు micro nutrients సగం ధరకే ఇస్తున్నాము. విత్తనాలు, ఎరువుల సరఫరా విషయానికివస్తే చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొరత లేకుండా చేశాము. Farm mechanisation అన్నది గతంలో ఎప్పుడూ లేదు. ఫార్మ్ మెకనైజేషన్ కోసం రూ.246 కోట్లు ఖర్చుపెట్టి వ్యవసాయ పనిముట్లన్నీ కూడా ఈ రోజున ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో జరుగుతోంది.

అలాగే, పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు స్వామినాథన్ కమీషన్ గురించి అడిగారు. ఈ రోజున ఎక్కడ ధరలు తగ్గినా.. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలుచేయాలంటే ఎంఎస్‌పి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాలి. మేము కేంద్ర ప్రభుత్వం మీద ఎప్పటికప్పుడు ఒత్తిడి తీసుకువస్తున్నాము. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలుచేయాలని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నా, ఈనాడు అధికార పక్షంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎంఎస్‌పి లేనటువంటి వాటిల్లో ఉల్లికి అదనంగా రెండు వందల రూపాయలు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయడం జరిగింది. అదేవిధంగా కందులు మార్క్‌ఫెడ్ ద్వారా కొంటున్నాము. సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా కొంటున్నాము. అదేవిధంగా ఇటీవల నిమ్మకాయలకు ధర తగ్గిందంటే కాస్టింగ్ క్యాలిక్యులేట్ చేసి, ఏవిధంగా ఇవ్వాలనేటువంటిది ఆలోచనచేసి రైతుబజార్ల ద్వారా నేరుగా వినియోగదారులకు అమ్మించడం జరిగింది. ఆ విధంగా ఈ రోజున పండిన పంటకు ఎక్కడా రైతులకు నష్టం రాకుండా, ప్రభుత్వం ఇంటర్వీన్ అయ్యి సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తోంది. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో ఏ రైతూ నష్టపోవడానికి వీల్లేదు. ఎప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ కావాలన్నా, మార్కెట్‌లో ఇంటర్వీన్ అయ్యి రైతులను ఆదుకునే ప్రయత్నం జరుగుతుందని మీ ద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Now, Tea Break for 15 minutes.

(Then the House adjourned at 11.37 a.m.)

మ.12.10

(After Tea-Break the House Re-assembled at 12.18 p.m.)
(Hon’ble Chairman in the Chair)

MR. CHAIRMAN:

## 4. PAPERS TO BE LAID ON THE TABLE:

1. Sri Prathipati Pulla Rao, Minister for Agriculture to lay on the Table a copy of the Acharya N.G. Ranga Agricultural University (Amendment) Second Ordinance, 2016 (A.P. Ordinance No.3 of 2016), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.
2. Sri Prathipati Pulla Rao, Minister for Agriculture to lay on the Table a copy of the Dr. Y.S.R Horticultural University (Second Amendment) Ordinance, 2016 (A.P. Ordinance No.4 of 2016), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.
3. Sri Nara Chandrababu Naidu, Chief Minister to lay on the Table a copy of the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2016 (A.P. Ordinance No.5 of 2016), as required under clause 2(a) of Article 213 of the Constitutiton of India.
4. Sri Nara Chandrababu Naidu, Chief Minister to lay on the Table a copy of the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Ordinance, 2016 (A.P.Ordinance No.6 of 2016), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.
5. Sri K.E. Krishna Murthy, Deputy Chief Minister to lay on the Table a copy of the Registration (Andhra Pradesh Amendment) Ordinance, 2016 (A.P. Ordinance No.7 of 2016), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.
6. Sri Nara Chandrababu Naidu, Chief Minister to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh Solar Power Corporation Private Limited for the year, 2014-2015, as required under Section 394 (2) of the Companies Act, 2013.

## 5.PAPER TO BE PLACED ON THE TABLE:

Sri Yanamala Ramakrishnudu, Leader of the House to place on the Table a copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 6th March, 2017.

## 6.MOTION ON ADDRESS BY THE GOVERNOR:

Sri Gali Muddukrishnama Naidu will move the motion.....

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ( స్థానిక సంస్థలు – చిత్తూరు) : 06.03.2017వ తేదీన శాసన పరిషత్తు సభ్యులను ఉద్దేశించి గవర్నరు గారు దయతో చేసిన ప్రసంగానికి ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు ఇరవై ఎనిమిదవ సమావేశానికి హాజరైన సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతాబద్ధులై ఉన్నారు.

మ.12.20

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు ప్రవేశపెట్టిన ధన్యవాద తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: గౌరవసభ్యులు ముద్దుకృష్ణమ నాయుడు గారూ, ధన్యవాద తీర్మానంపై మీరు మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విభజన జరిగిన తర్వాత అమరావతిలో కొత్తగా సచివాలయాన్ని నిర్మించడం, శాసనసభ మరియు శాసనపరిషత్తు భవనాలను నిర్మించడం, బడ్జెట్ సమావేశాలను ఇక్కడ ఏర్పాటుచేయడం, గవర్నరు గారు రెండు సభలను ఉద్దేశించి ప్రసంగించడం, వారికి ధన్యవాద తీర్మానంలో మాట్లాడే అవకాశాన్ని నాకు మీరు మరియు ముఖ్యమంత్రిగారు కల్పించినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను 1983 సంవత్సరంలో మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనాను. 1978 సంవత్సరంలో శాసనసభ్యునిగా ఎన్నికైన వారిలో మీరు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు, శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి గారు, శ్రీ వెంకయ్యనాయుడు గారు, శ్రీ అశోక గజపతిరాజు గారు ఉన్నారు. 1983 బ్యాచ్‌లో శ్రీ కోడెల శివప్రసాద్ గారు, శ్రీ యనమల రామకృష్ణుడు గారు, శ్రీ బుచ్చయ్య చౌదరి గారు, శ్రీ చిక్కాల రామచంద్రరావు గారు, శ్రీ నారాయణ స్వామినాయుడు గారు, శ్రీ కళా వెంకట్రావు గారు, శ్రీమతి ప్రతిభా భారతి గారు, నేను ఉన్నాము. సుదీర్ఘమైన అనుభవం ఉన్న వ్యక్తి శ్రీ చంద్రబాబు నాయుడు గారు. 1978 సంవత్సరం నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ స్వశక్తి మీద ఆయన పైకి వచ్చారు. గవర్నరు గారు తన ప్రసంగంలో మొట్టమొదటనే చెబుతూ, “నా ప్రభుత్వం విభజనానంతరం ఏర్పడిన అనేక సవాళ్లకు బెదరకుండా ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుంది. చురుకైన నాయకత్వానికి కృతజ్ఞతలు. బడ్జెట్ సంబంధ నిరోధాలు, మౌలిక సదుపాయాల లేమితో కలుపుకొని అనేక విభజనానంతర సవాళ్లు మరియు పునర్వ్యవస్థీకరణ చట్టం నుండి ఏర్పడుతున్న పరిష్కారం కాని విషయాలు నా ప్రభుత్వాన్ని అడ్డగించలేకపోయాయి. దార్శనిక నాయకత్వం ప్రతి సంక్షోభాన్ని సవాలైన అవకాశంగా మార్చుకోవాలనే తన సంకల్పాన్ని ఆధారంగా చేసుకొని రాష్ట్రం గత రెండున్నర సంవత్సరాలలో సమగ్రాభివృద్ధి చెందాలనే లక్ష్యం దిశగా పరుగులు తీయడానికి తోడ్పడింది” అని అన్నారు. ప్రతి సవాలును ఒక అవకాశంగా మార్చుకునే తత్వమున్న వ్యక్తి శ్రీ చంద్రబాబు నాయుడు గారు. ఆయన 1978 సంవత్సరంలో శాసనసభ్యునిగా ఎన్నిక కావడం, 1980 సంవత్సరంలో శ్రీ అంజయ్య గారి ఆధ్వర్యంలో మంత్రి కావడం జరిగింది. ఆ సమయంలోనే జిల్లాపరిషత్ ఎన్నికలు వచ్చాయి. సీనియర్‌గా జిల్లాలో శ్రీ అమర్‌నాథ్‌రెడ్డి గారు ఆ రోజుల్లో ఉండేవారు. ఆయన క్యాండిడేట్‌ను జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించడం జరిగింది. వాళ్లను కాదని ఎదిరించి డాక్టర్ కుతూహలమ్మ గారిని గెలిపించి జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా శ్రీ చంద్రబాబు నాయుడు గారు చేయడం జరిగింది. అప్పుడు ఆనాడు మంత్రిగా ఉన్న శ్రీ దాస్ గారిని, శ్రీ చంద్రబాబు నాయుడు గారిని కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం జరిగింది. అప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీ వద్దకు శ్రీ చంద్రబాబు నాయుడు గారు వెళ్లి తన సస్పెన్షన్‌ను రివోక్ చేయించుకుని మళ్లీ పార్టీలో కంటిన్యూ అయ్యారు. అప్పుడు రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం, అవినీతి బాగా పెరిగిపోవడం జరిగింది. ఆ తరువాత శ్రీ ఎన్.టి.రామారావు గారి కుమార్తెను శ్రీ చంద్రబాబు నాయుడు గారు వివాహమాడడం, దాని తర్వాత శ్రీ ఎన్.టి.రామారావు గారితో కొత్త పార్టీని పెట్టించడం, కేవలం తొమ్మిది నెలల్లోనే ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఆనాడు తెలుగుదేశం

పార్టీలో చేరి జనరల్ సెక్రటరీగా పనిచేస్తూ, ముఖ్యమంత్రికి అనేక సలహాలను శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఇచ్చేవారు. శ్రీమతి ఇందిరాగాంధీ గారు చనిపోయిన తర్వాత శ్రీ రాజీవ్‌గాంధీ గారు దాదాపు 440 సీట్లను గెలవడం జరిగింది. ఆనాడు శ్రీ ఎన్.టి.రామారావు గారు జాతీయ స్థాయిలో కూడా నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించినపుడు 1989 సంవత్సరంలో శ్రీ రాజీవ్‌గాంధీ గారు కేవలం 140 సీట్లు మాత్రమే గెలుపొందడం జరిగింది. దీనికోసం శ్రీ ఎన్.టి.రామారావు గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఎంతో కృషి చేసిన విషయం మనందరికీ తెలుసు.

1984 సంవత్సరంలో శ్రీ ఎన్.టి.రామారావు గారిని శ్రీమతి ఇందిరాగాంధీ గారు దించివేసినపుడు, "సేవ్ డెమోక్రసీ" అనే కార్యక్రమంతో శ్రీ వాజ్‌పేయి గారు, కమ్యూనిస్టులతో సహా దేశంలో అన్ని పార్టీలను కలుపుకుని, అందరినీ పిలిపించి ఒక నెలలోపుగానే తిరిగి శ్రీ ఎన్.టి.రామారావు గారిని ముఖ్యమంత్రిగా చేసిన శక్తి, సామర్థ్యం శ్రీ చంద్రబాబు నాయుడు గారికి ఉంది. 1984-1994 మధ్య కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ చెన్నారెడ్డి గారు, శ్రీ జనార్థనరెడ్డి గారు, శ్రీ విజయభాస్కరరెడ్డి గారు ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం జరిగింది. అప్పుడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగి, లోటు బడ్జెటు ఉండేది. అప్పుడు రాష్ట్రానికి అప్పులు ఇచ్చేవారు ఉండేవారు కాదు. చివరికి ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కూడా డబ్బులు ఉండేవి కాదు. 1996 సంవత్సరంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని పార్టీలను పిలిపించి, బ్యాంకుల నుంచి ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చి రాష్ట్రంలో ఉన్న అప్పులను చెల్లించి, 2004 సంవత్సరానికి రూ.55వేల కోట్ల బడ్జెట్‌కు రాష్ట్రాన్ని తెచ్చిన ఘనత శ్రీ చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది. ఆ తర్వాత శ్రీ వై.యస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పుడు శ్రీ రాజశేఖరరెడ్డి గారు ఏ విధంగా పరిపాలించారో, ఏవిధంగా కోట్లు సంపాదించాడో, కొడుకుకు ఏ విధంగా దోచిపెట్టాడో మీకందరికీ తెలుసు. అవన్నీ కూడా శ్రీ చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు "Raja of corruption" అని మొత్తం ఆధారాలు, మనీ ల్యాండరింగ్, బ్యాంకు అక్కౌంట్లు మరియు జి.ఓ.లతో సహా ఒక పుస్తకాన్ని ప్రింట్ చేయించడం జరిగింది. మైనింగ్ మాఫియా అని ఓబుళాపురంలో ఇనుప ఖనిజాన్ని ఏవిధంగా దోపిడీ చేశారో, బ్రాహ్మణి స్టీల్స్ పెడతామని చెప్పి, చైనాకు పంపించి ఏవిధంగా ప్రభుత్వ సొమ్మును కాజేశారనే విషయాలు కూడా దానిలో చెప్పారు. దాని ఆధారంగానే సి.బి.ఐ. సంస్థ విచారణ జరిపించి 11 కేసుల్లో జగన్మోహన్ రెడ్డిని ముద్దాయిగా పెట్టడం, 16 నెలలపాటు జైలులో పెట్టడమనేది మీకందరికీ తెలిసిన విషయం.

అధ్యక్షా, రాష్ట్రవిభజన గురించి కూడా చెప్పాలి. 1999 సంవత్సరంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా అయిన తర్వాత ఈ రాష్ట్రంలో ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని శ్రీ రాజశేఖర రెడ్డి గారు భావించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా వారు అధికారంలోకి రాకపోతే టెర్రరిస్టులను రెచ్చగొట్టడం, మతకలహాలను సృష్టించడం, ప్రాంతీయ పార్టీల మధ్య విభేదాలన సృష్టించడం, ప్రభుత్వాలను పడగొట్టడం, రాష్ట్రపతిపాలన పెట్టించడం లాంటివి చేసేవారు. 1996 సంవత్సరంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఎన్నికైనపుడు ఉన్న ఆర్థికలోటును మిగులు బడ్జెట్‌గా చేయడం జరిగింది. అదే రోజుల్లో శ్రీ రాజశేఖర రెడ్డి గారు తెలంగాణ ప్రాంతంలో ఎన్నికైన 41 మంది శాసనసభ్యులతో శ్రీ చిన్నారెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ఫోరమ్ అని పెట్టించి ఎప్పుడో 1989 సంవత్సరంలో మర్చిపోయిన తెలంగాణ ఉద్యమాన్ని మళ్లీ లేవనెత్తారు. 1972 సంవత్సరంలో జై ఆంధ్ర అని మనం అడిగినా ప్రత్యేక రాష్ట్రం

ఇవ్వలేదు. 1989 సంవత్సరంలో జై తెలంగాణ అని వారు అడిగినా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వలేదు. అప్పుడు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చివుంటే మనం ఎంతో అభివృద్ధి చెంది ఉండేవాళ్లం. శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడం కుదరదని చెప్పి సిక్స్ పాయింట్ ఫార్ములాను పెట్టి, రాష్ట్రపతి పాలనను అమలుచేసి ఈ రాష్ట్రం ఒక్కటిగానే ఉండాలని ఆనాడు చెప్పడం జరిగింది. చివరకు, 1999 సంవత్సరంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారిని ఇబ్బంది పెట్టాలని కుతంత్రం చేసి ఈ రాష్ట్రాన్ని విడగొట్టాలని శ్రీ రాజశేఖర రెడ్డి గారు తెలంగాణ ఉద్యమాన్ని రెచ్చగొట్టారు. మళ్లీ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసింది శ్రీ వై.యస్. రాజశేఖర రెడ్డి గారు. ఆయన 2004 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. ఆనాడు ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలని శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు వెళ్లారు. కానీ, కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర సమితి కలిసి మేము తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేస్తామని ఆనాడు ప్రజలకు చెప్పి వారు అధికారంలోకి వచ్చారు. వారు గెలిచిన తర్వాత 2004 సంవత్సరంలో వారు చెప్పిన హామీని నెరవేర్చకుండా రాష్ట్రంలో 6 మంది తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ వారికి మంత్రి పదవులు, కేంద్రంలో ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామనే మాటను మర్చిపోయి 2014 సంవత్సరం వరకూ నిద్రపోయి, ఫిబ్రవరి, 2014 సంవత్సరంలో హడావిడిగా ఈ రాష్ట్రాన్ని విభజించడం జరిగింది. ఆనాడు రాష్ట్రవిభజన జరిగినపుడు శ్రీ జగన్మోహన్‌రెడ్డి గారు పార్లమెంటు సభ్యునిగా ఉన్నారు. రాష్ట్రవిభజన బిల్లును పెట్టనివ్వకుండా, పాస్ చేయకుండా ఉండడం కోసం తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకుని పార్లమెంటులో గొడవ చేస్తుంటే, తెలుగుదేశం పార్టీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొడుతూ ఉంటే ఆయన చూస్తూ ఉన్నాడు. ప్రత్యేక హోదా గురించి ఇప్పుడు ఆయన మాట్లాడుతున్నాడు. ఆనాడు ఆయన కనీసం ప్రత్యేక హోదా గురించి పార్లమెంటులో నోరు కూడా మెదపలేదు. కనీసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏమి కావాలో కూడా జగన్మోహన్ రెడ్డి గారు పార్లమెంటులో ఆనాడు అడగలేదు. నేడు మాత్రం ప్రత్యేక హోదా విషయంలోశ్రీ చంద్రబాబు నాయుడు గారు కేంద్రానికి లొంగిపోయారని, ప్రత్యేక ప్యాకేజి అంటున్నారని నిన్న కూడా ఆయన విమర్శించాడు. గవర్నరు గారి ప్రసంగంలో స్పెషల్ ప్యాకేజి గురించి మాట్లాడితే దాని గురించి కూడా ఆయన విమర్శించడం మీరంతా కూడా చూశారు. ఎప్పుడూ కూడా సమస్యను ఒక సవాలుగా స్వీకరించి శ్రీ చంద్రబాబు నాయుడుగారు కృషిచేస్తున్నారు. 1996 సంవత్సరంలో అప్పులు దొరకని సమయంలో కూడా మంచి పరిపాలన చేసి దాదాపు పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు పనిచేశారు. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో దాదాపు 19 సంవత్సరాలు అధికారంలో, దాదాపు 17 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉంది.

మ.12.30

చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోనేరు రంగారావుగారు పురపాలక శాఖామంత్రిగా ఉన్నారు. ఆయనకు మేము జీ.ఓతో సహా ఆధారాలు చూపించి రాజీనామా చేసేటట్లుగా చేశాము. అదే విధంగా విజయభాస్కరరెడ్డి గారి హయాంలో బాపిరాజుగారిని రాజీనామా చేయించేటట్లుగా చేశాము. అదే విధంగా మెడికల్ కళాశాల విషయంలో ముఖ్యమంత్రిగా ఉన్న జనార్ధన్‌రెడ్డి గారిచేతనే రాజీనామా పెట్టించాము. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము ఆ విధంగా పోరాడాము. ఎప్పుడూ కూడా నోరు జారలేదు. జీ.ఓలతో సహా ఆధారాలు చూపించి నిరూపించి మంత్రులచేత, ముఖ్యమంత్రిచేత రాజీనామా చేయించాము. అయితే

ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన బ్యాచ్‌వాళ్ళు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో మీరు చూస్తున్నారు.

ఈరోజు 1600కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉన్నా, రాజధాని లేకపోయినా దీనినొక సవాలుగా తీసుకుని పరిపాలనా భవనాన్ని, శాసనసభ, శాసనపరిషత్తు భవనాలను నిర్మించి, ఆ సిబ్బందిని ఒప్పించి, వారికి సదుపాయాలు కల్పించి వారినంతా ఇక్కడికి రప్పించడం వల్ల రాష్ట్ర విభజన తరువాత మన మొట్టమొదటి సభ ఇక్కడే ఏర్పాటుచేసుకోవడానికి చంద్రబాబునాయుడుగారు అవకాశం కల్పించారు.

2014 సంవత్సరంలో దాదాపు అందరూ కూడా జగన్‌మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిపోతాడనుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డిగారయితే మొత్తం లూటీ చేస్తారని, జలయజ్ఞాన్ని ధన యజ్ఞం చేశారని, మైన్స్, భూములు కాజేశారని, రేపు ఆయనకానీ ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రం బాగుపడదని, చంద్రబాబానాయుడుగారిమీద ఉన్న నమ్మకంవల్ల ఆయన అయితేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని, రాష్ట్ర ప్రజలు కళ్ళు తెరిచి ఆయనకు ఓట్లు వేసి గెలిపించారు. అటు మోడీగారితో పొత్తుపెట్టుకోవడం, పవన్‌కళ్యాణ్‌గారిని కలుపుకోవడంతోపాటు లోకేష్‌బాబు కూడా సర్వేలు చేయించి మంచి అభ్యర్థులను ఎంపికచేయించడం వంటి అంశాలవల్ల అధికారంలోకి వచ్చాము.

ఈరోజు మంచి స్థలంలో, అందరికీ అందుబాటులో విజయవాడ, గుంటూరు మధ్య అమరావతిలో రాజధాని ఏర్పాటు చేశారు. శ్రీకాకుళంలోని ఇచ్చాపురం, అనంతపురంలోని హిందూపురం, చిత్తూరులోని కుప్పం ప్రజలకు సమాన దూరంలోనే రాజధాని నిర్మించారు. అందరికీ కూడా ఇది సెంటర్ పాయింట్. రాజధాని పక్కనే చెన్నై, కలకత్తా నాలుగు వరుసల జాతీయ రహదారి ఉంది. అంతేగాక అసియాలోనే పెద్ద రైల్వేస్టేషన్‌గా విజయవాడ రైల్వే స్టేషన్ ప్రసిద్ధిచెందింది. విజయవాడలో ఒక రైల్వే డివిజన్, గుంటూరులో ఒక రైల్వే డివిజన్ ఉంది. అదేవిధంగా కృష్ణానది ఒడ్డున వాస్తు ప్రకారం ఈశాన్యాన నది ఉండాలన్నారు. బ్రహ్మాండమైన నది ఉంది. అయిదేళ్ళు కరువు వచ్చినా తాగడానికి నీళ్ళకి ఏ మాత్రం ఖర్చు లేకుండా నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ, కొండవీటి వాగు నుండి కావలసిన నీటిని తీసుకోవచ్చు.

చంద్రబాబునాయుడుగారి మీద ఉన్న నమ్మకంతో 34వేల ఎకరాల భూమి ఇస్తున్నాము, మీరిచ్చే ఆ వెయ్యి గజాలు మేము తీసుకుంటామని రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇవ్వడమనేది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగింది. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈరోజు విశాఖపట్నం, విజయవాడలలో మెట్రోరైలు, ఎక్స్‌ప్రెస్ హైవేలు, రింగ్‌రోడ్లు, అదే విధంగా అనంతపురం, కడప, కర్నూలు వాళ్ళకి రోడ్డు కనెక్టివిటీ కోసం ఎక్స్‌ప్రెస్ హైవేలు పెట్టించడం వంటివన్నీ చేస్తున్నారని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

పదహారువేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉన్న చంద్రశేఖర్‌రావుగారు రైతులకు లక్ష రూపాయలు మాత్రమే రుణమాఫీ చేస్తే, పదహారువేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉన్న మన ముఖ్యమంత్రిగారు 1.50లక్షల రూపాయల రుణమాఫీ చేశారు. 50వేల రూపాయల లోపు రుణాలను పూర్తిగా మాఫీ చేశారు. 50వేల రూపాయల లోపు ఉన్న వారు పూర్తిగా రుణ విముక్తులైపోయారు. కాబట్టే రైతుల యొక్క ఆత్మహత్యలు కూడా తగ్గాయి. ఈరోజు రైతు ఆత్మహత్యలు రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే, మహారాష్ట్రలో 4291, కర్నాటకలో 1269, తెలంగాణలో

1352 మంది ఆత్మహత్యలు చేసుకోగా, ఆంధ్రప్రదేశ్‌లో  ఈ రెండున్నర సంవత్సరాలలో 516 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.  అంటే రైతు ఆత్మహత్యల విషయంలో తెలంగాణ మూడవ స్థానంలో ఉంటే మనం ఎక్కడో ఏడో స్థానంలో ఉన్నాము. పండించిన పంటకు గిట్టుబాటు ధరలను కల్పించడం, ఎరువులు సరఫరా చేయడం, సబ్సీడీతో విత్తనాలు అందచేయడం, ఏడుగంటలపాటు విద్యుత్తును ఇవ్వడం వల్ల  రైతుల ఆత్మహత్యలు తగ్గాయని మీకు తెలియజేస్తున్నాను. కర్నాటక తరువాత మనమే రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను పెడుతున్నాము.

అధ్యక్షా, ఇంత అనుభవం ఉన్న వ్యక్తి ఈరోజు మంచిగా పరిపాలన చేస్తుంటే, చంద్రశేఖర్‌రావుగారు, సోనియాగాంధీగారు, జగన్‌మోహన్ రెడ్డిగారు వీళ్ళందరూ కుట్రపన్ని తెలుగుదేశంపార్టీని నామరూపాలు లేకుండా చేయాలని చూశారు. జగన్‌మోహన్ రెడ్డిగారు చెరశాలలో ఉన్నప్పుడు వారి తల్లి విజయలక్ష్మిగారు సోనియాగాంధీగారితో మాట్లాడి "మీరు మా కొడుక్కి బెయిల్ ఇప్పించండి, మేము మిమ్మల్ని సపోర్టు చేస్తామని" చెప్పి ఒక అవగాహనకు వచ్చి సిబిఐకోర్టులో అంతకుముందు నెలలో బెయిల్ పిటీషన్ వేస్తే, మేము కనీసం 50శాతం కూడా ఇన్వెస్టిగేషన్ చేయలేదని, ఇంకా మార్షియస్, యు.కె, సింగపూర్, మలేషియా, కలకత్తా, చెన్నై, బెంగుళూరుకు వెళ్ళి ఇన్వెస్టిగేట్  చేయాలనీ, మాకు ఇంకా సమయం కావాలని కాబట్టి బెయిల్ ఇవ్వకూడదని సిబిఐ వాళ్ళు చెప్పారు.  అయితే  ఆ తరువాత నెలలోపలే సోనియాగాంధీ గారి సూచనలతో "మా విచారణ అయిపోయింది కాబట్టి మీరు బెయిల్ ఇచ్చుకోవచ్చు  మాకు అభ్యంతరం లేదని" సిబిఐ వాళ్ళు చెప్పారు.  అంటే ఆ విధంగా వాళ్ళు లాలూచీ పడి రాజీ పడ్డారు. బెయిల్‌కోసం వారు ఈ రాష్ట్ర విభజనకు కారకులయ్యారో మీరే అర్థంచేసుకోవాలని ఈ సభా ముఖంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను.  ఈ విధంగా ఈ రాష్ట్రాన్ని రెండుగా విభజించి ప్రజలకు ఇబ్బంది వచ్చే విధంగా చేసిన ఘనత రాజశేఖర్‌రెడ్డిగారికి, జగన్‌మోహన్ రెడ్డిగారికి, చంద్రశేఖర్‌రావుగారికి, సోనియాగాంధీగారికి దక్కిందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు వాళ్ళు స్పెషల్ కేటగిరీ స్టేటస్‌గురించి అడుగుతున్నారు.  అయితే స్పెషల్ కేటగిరీ స్టేటస్ గురించి చంద్రబాబునాయుడుగారేమీ డిమాండ్ చేయడంకానీ, తెస్తామనికానీ చెప్పలేదు. ఆరోజు కాంగ్రెస్ వాళ్ళు స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఇస్తామని లోక్‌సభలో చెప్పకుండా రాజ్యసభలో, అదీ నోటిమాట ద్వారా చెప్పారు.  చట్టంలో ఏ మాత్రం కూడా పెట్టలేదు.  తరువాత మోడీగారు అధికారంలోకి వచ్చారు.  అయితే కాంగ్రెస్‌వాళ్ళు స్పెషల్ కేటగిరీ స్టేటస్ గురించి హామీ ఇచ్చినప్పుడు మోడీగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు.  ఆయనేమీ ప్రామిస్ చేయలేదు.  ఈరోజు 14వ ఆర్థిక సంఘంలో ఉన్న వై.వి.రెడ్డిగారు జగన్‌మోహన్‌రెడ్డిగారికి చాలా దగ్గరి బంధువు, కడపజిల్లా వ్యక్తి. ఆయనే స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఇవ్వకూడదని చెప్పారు.

మ.12.40

పోలవరం ప్రాజెక్టును నిర్మించేందుకు అవసరమయ్యే నిధులను వందశాతం కేంద్రప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. అందుకు  దాదాపు రూ.6వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు.  రాజధాని నిర్మాణానికి నిధులు ఇస్తున్నారు.  లోటు బడ్జెట్‌ని భర్తీ చేయడానికి నిధులు ఇస్తున్నారు. యూనివర్శిటీలు పెట్టిస్తున్నారు.  కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని విద్యాసంస్థలు దాదాపు ప్రారంభిస్తున్నారు.  అవన్నీ కూడా పనిచేస్తున్నాయి.  ఎక్స్‌ప్రెస్ హైవేలు, 2లైన్స్ రోడ్లను 4లైన్స్ రోడ్లుగా చేస్తున్నారు, సింగిల్ లైన్ రోడ్లను 2లైన్స్ రోడ్లుగా చేస్తున్నారు. మెట్రోరైలుని విజయవాడ, విశాఖపట్నంకు తీసుకురావడం, ఇటువంటి ఎన్నోపనులను

కేంద్రప్రభుత్వం వారు చేస్తుంటే ప్రతిపక్షం వారు స్పెషల్ స్టేటస్ ఇవ్వడం లేదు, అందువల్ల పరిశ్రమలు రావడం లేదు, అందువల్ల ఉద్యోగాలు రావడం లేదని అంటున్నారు. 2016వ సంవత్సరంలో విశాఖపట్నంలో ఇండస్ట్రియల్ సమ్మిట్ పెడితే అప్పుడు దాదాపు రూ.5లక్షల కోట్లతో ఒప్పందాలు చేసుకున్నారు. దానిలో యాభైశాతం పరిశ్రమలు బౌండ్ అయ్యాయి. మొన్ననే మరో రూ.10లక్షల కోట్ల విలువ చేసే ఒప్పందం చేసుకున్నారు. ఇండస్ట్రియల్ సమ్మిట్ జనవరి 26,27,28వ తేదీలలో పెడితే జగన్మోహన్ రెడ్డి గారు అక్కడకు వెళ్లి మేము ధర్నాలు చేస్తాము, నిరాహార దీక్షలు చేస్తాము, విద్యార్థులను రెచ్చగొడతాము అంటే పోలీసులు వారిని అరెస్ట్ చేసి ఆపే ప్రయత్నం చేస్తే పోలీసులతో నేను కాబోయే ముఖ్యమంత్రిని అని, నన్నే ఆపుతారా అని తనకు తానే ముఖ్యమంత్రిగా ప్రకటించుకుని ప్రవర్తిస్తున్నారు. నిన్న ఒక బస్సు యాక్సిడెంట్ జరిగింది. దివాకర్ ట్రావెల్స్ ఇప్పుడు వచ్చింది కాదు. (శ్రీ వై.యస్ జగన్‌మోహన్ రెడ్డి గారిని ఉద్దేశించి) మీ నాన్నగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దివాకర్ ట్రావెల్స్ ఉన్నాయి. మీ నాన్న గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉదయం నిద్రలేచి టీ.వీలు చూస్తే ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నట్లు మనం చూస్తున్నాము. రోడ్ల మరమ్మత్తులు చేయకపోవడం వలన, వాహనాలు అతి వేగంగా నడపడం వలన, మద్యంత్రాగి వాహనాలు నడపడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అందరం కలిసి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి కాని, దివాకర్ గారే బస్సును నడుపుతున్నట్లు ఆయనే యాక్సిడెంట్ చేసి చంపుతున్నట్లు చిత్రీకరించడం మంచిది కాదు. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా యాక్సిడెంట్స్ జరిగాయి, అందుకు ఆయన బాధ్యుడా? జగన్‌మోహన్‌రెడ్డిగారు అర్థం చేసుకోవాలి. ప్రతిపక్ష నాయకుడిగా గాయపడిన వారిని పరామర్శించడం మంచిదే. వారి పార్టీ తరఫున గాయపడిన వారికి ఆర్థిక సహాయం చేయాలి కాని, అక్కడకు వెళ్లి కలెక్టర్ దగ్గర రిపోర్ట్ లాక్కోవడం, కలెక్టరు అది మంచి పద్ధతి కాదని అంటే కలెక్టర్‌ని దూషించడం, కాబోయే ముఖ్యమంత్రిని, నన్నే మీరు ఆపుతారా అంటున్నారు. ఇవన్నీ కూడా అనుభవం లేని వ్యక్తి చేస్తున్నట్లుగా ఉన్నది. కానీ, వారు 5 సంవత్సరాలు ఎం.పిగా చేశారు. రెండున్నర సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు. ఆయన ప్రవర్తన చూస్తే ఆశ్చర్యం వేస్తోంది. వారి ఎం.ఎల్.ఏల ప్రవర్తన చూస్తే కూడా అసెంబ్లీలో కానీ, బయట కానీ, వారు శాసనసభ్యులేనా, వీళ్లు ప్రజాస్వామ్యానికి విలువ తెచ్చేవారేనా అని అనుమానం తెచ్చే విధంగా చేస్తున్నారు. రోజా ఒక మహిళ అయ్యి ఉండి అసెంబ్లీలో అసభ్యకరంగా ఏ మహిళ మాట్లాడని విధంగా మాట్లాడుతోంది. ఈ విధంగా మాట్లాడేవారిని భారతదేశ చరిత్రలో ఎక్కడా కూడా చూడలేదు. విజయవాడలో ఉమెన్ పార్లమెంటేరియన్ సమిట్ పెడితే అక్కడకు వచ్చి గొడవ చేస్తానని ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. అది చూసి పోలీసులు అరెస్ట్ చేస్తే వారి గురించి, డి.జి.పి గారి గురించి చెడుగా మాట్లాడింది. ఇదే డి.జి.పి., రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐ.జిగా పనిచేశారు. ఎన్.టి.ఆర్ గారు ఏర్పాటు చేసిన బస్‌స్టేషన్‌ను ఆర్.టి.సి ఎం.డిగా ఉంటూ చాలా బాగా అభివృద్ధి చేశారు. డి.జి.పి సాంబశివరావు గారు ఆర్.టి.సి ఎం.డిగా మరియు డి.జి.పిగా ఉండి కృష్ణా పుష్కరాలు చాలా ఘనంగా నిర్వహించారు. నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన మావోయిస్టులు మీటింగ్ పెట్టుకుంటే ఏ డి.జి.పి చేయని విధంగా ఆ మీటింగ్‌ను స్పాయిల్ చేసి వారందరినీ హతమార్చారు. అటువంటి గొప్పవ్యక్తిని దూషించడం, కమీషనర్‌ను దూషించడం, కోర్టుకు వెళ్లి అక్కడ దూషించడం వంటి పనులు చేస్తున్నారు. అధికార పక్షం వారు ఏమైనా తప్పులు చేసి ఉంటే రుజువులతో సహా నిరూపించండి. మేము అసెంబ్లీలో ప్రతిపక్షంలో పది సంవత్సరాలు ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎంతోమంది మీద అలిగేషన్స్

నిరూపించాము. ముఖ్యమంత్రి గురించి పుస్తకం ప్రింట్ చేయించి, ప్రధానమంత్రికి అందజేశాము. కానీ మీరు నిరాధారమైన నిందలు వేస్తూ, సాక్షి టీ.వి, సాక్షి పేపర్‌లో అందరి మీద అలిగేషన్స్ రాయడం మంచి పద్ధతి కాదు. చంద్రబాబు నాయుడు గారు 1991వ సంవత్సరంలో హెరిటేజ్ పెట్టారు, అది తప్ప ఆయనకు ఆస్తిపాస్తులు లేవు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన సతీమణి భువనేశ్వరి గారు హెరిటేజ్‌ను లాభాలలో నడిపిస్తున్నారు. మీరు మీ నాన్న గారిని అడ్డు పెట్టుకుని భారతి సిమెంట్స్, సాక్షి పేపరు, సాక్షి టీ.వి ఛానల్, లోటస్ పాండ్, పులివెందులలో ఇల్లు, కడపలో ఇల్లు, స్విమ్మింగ్‌పూల్, హెలీప్యాడ్‌తో సహా బెంగళూర్‌లో ఇల్లు, ఇవన్నీ కూడా మేము నిరూపించాము. మీలాగ చంద్రబాబు నాయుడు ఆస్తులు సంపాదించుకోలేదు. ప్రజలకు మేలు చేయాలనే తపనతో రాత్రింబవళ్లు పనిచేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. గవర్నర్ గారు తన ప్రసంగంలో మొదటి పేరాలో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఎంత బ్రహ్మాండంగా పనిచేస్తుందో తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కృష్ణా నదిలో నీళ్లు లేవు, శ్రీశైలంలో నీళ్లు లేవు, నాగార్జున సాగర్‌లో నీళ్లు లేవు, పులిచింతలలో నీళ్లు లేవు. దాదాపు 1000 టియంసి నీళ్లు సముద్రంలో కలిశాయి. పట్టిసీమ కట్టి అక్కడి నుండి నీళ్లు తీసుకుని వచ్చి కృష్ణా డెల్టాకు ఇచ్చి, దాదాపు 14లక్షల ఎకరాలలో వరిపంటను కాపాడి దాదాపు రూ.4వేల కోట్ల రూపాయలు రైతులకు మేలు చేశారు. ఇక్కడ తీసుకువచ్చిన నీటిని పోతిరెడ్డిపాడు వద్దకు తీసుకుని వచ్చి గొల్లపల్లి, పెనుగొండ వరకు తీసుకుపోయి హంద్రీనీవాకు పంపించారు. ఆనాడు యన్.టి రామారావు గారు హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరు నగరీ, వెలిగొండ ప్రాజెక్టులను రామారావు గారు ప్రారంభిస్తే వాటిని యుద్ధ ప్రాతిపదిక మీద చంద్రబాబు నాయుడు గారు పూర్తిచేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రతీ ప్రాజెక్టును దగ్గరుండి పర్యవేక్షిస్తూ, కాంట్రాక్టర్ల చేత పనులు చేయిస్తూ, ప్రతీ వారం సమీక్షలు చేస్తున్నారు.

మ.12.50

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నప్పుడు 22 పర్యాయాలు అక్కడికి వెళ్లి పర్యవేక్షించారు. డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూమికి సంబంధించిన పనులు చేశారు, అవి పూర్తిగా చేయలేదు. ల్యాండ్ కాంపన్సేషన్ ఇవ్వలేదు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రైతులకు కాంపన్సేషన్ ఇచ్చి, కోర్టు కేసుల నుంచి వారిని విముక్తుల్ని చేసి, ఆ అఫిడవిట్‌లను కట్టి, పట్టిసీమ ప్రాజెక్టు నిర్మించి నీటిని తీసుకువస్తున్నారు. అదేవిధంగా విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకి నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో దానిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. అదేవిధంగా కర్నూలు జిల్లాలో ముచ్చుమర్రి ప్రాజెక్టుని పూర్తి చేసి, కడప జిల్లాలో కె.సి. కెనాల్ టైలెండ్‌కి నీళ్లు రాకపోతే, దానికి నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రికార్డు టైంలో పూర్తి చేయడం జరిగింది. ఆవిధంగా ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని చంద్రబాబునాయుడు గారు ప్రయత్నిస్తున్నారు.

ఒకప్రక్క ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని యుద్ధ ప్రాతిపదికన ప్రయత్నం చేస్తూనే, మరోపక్క పింఛన్‌ను రూ.200/- నుంచి రూ.1000/-లకు పెంచడం జరిగింది. అసలు చరిత్రలో పింఛను అనేది 1987వ సంవత్సరంలో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వృద్ధులకు, వితంతువులకు రూ.30/-లు ఇవ్వడం మొదలు పెట్టారు. అంతకంటే ముందు అధికారంలో ఉన్న ఇందిరాగాంధీగానీ, రాజీవ్‌గాంధీ గానీ, కాంగ్రెస్ వాళ్లు గానీ, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు గానీ పింఛను ఇవ్వలేదు. ఉద్యోగం చేయని వాళ్లకి పెన్షన్ అని తెలుగుదేశం పార్టీ ప్రవేశ

పెట్టింది. రూ.2/-లకు కిలోబియ్యం పథకం ప్రవేశపెట్టింది కూడా తెలుగుదేశం పార్టీనే. పేదలకు పక్కాఇళ్ల నిర్మాణాన్ని ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీనే. అలాగే, బీసీలకు రిజర్వేషన్‌ను కల్పించింది తెలుగుదేశం పార్టీనే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏదైనా చేసింది అంటే అది తెలుగుదేశం పార్టీనే. సంక్షేమ కార్యక్రమాలకు పేరుగాంచింది తెలుగుదేశం పార్టీ. 1996వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత పింఛన్‌ను రూ.30/-ల నుంచి రూ.75/-లకు పెంచారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.75/-లు ఉన్న దానిని రూ.200/-లకు పెంచారు. అంటే 125 రూపాయలు పెంచారు. దానికే వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు అంత పెంచారు, ఇంత పెంచారని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు గారు రూ.200/-లు ఉన్న దానిని రూ.1000/-లకు పెంచారు. మన పదమూడు జిల్లాలకు కలిపి నలభై ఐదు లక్షలమందికి పింఛను ఇస్తున్నారు. వికలాంగులకు రూ.500/-లు ఉన్నదానిని రూ.1500/-చేశారు. మహిళలకు డ్వాక్రాసంఘాల ద్వారా రుణాలు ఇస్తున్నారు. దేశం అంతా కలిపి 8లక్షల డ్వాక్రా సంఘాలు ఉండగా, మన ఆంధ్రప్రదేశ్‌లోనే 4 లక్షల డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిది. మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టి, మొట్టమొదటగా ప్రపంచబ్యాంకు నుంచి సహాయం పొంది, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు.

అధ్యక్షా, హైదారాబాదుకి అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చింది చంద్రబాబు నాయుడు. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రపంచంలో గానీ, ఢిల్లీలో గానీ తెలుగువారికి గుర్తింపు వచ్చింది. ఆయన ముఖ్యమంత్రి కాక ముందు హైదరాబాదు గురించి ఢిల్లీలో కూడా తెలియదు. కానీ, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాతే హైదరాబాదుకి గుర్తింపు వచ్చింది. ఏ దేశ ప్రధానమంత్రి వచ్చినా, రాష్ట్రపతి వచ్చినా హైదరాబాదు రావాలనే ఆసక్తిని కలిగించాడు. హైదరాబాదులో సైబరాబాదు అనే అద్భుతమైన నగరాన్ని నిర్మించారు. సైబరాబాదు కట్టించిన తరువాత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం జరిగింది. 2005వ సంవత్సరంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా, సోనియాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాలయోగి స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు పెట్టారు. ఆ సమయంలో నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను, ఆ సభకు హాజరయ్యాను. ఆ రోజు చిదంబరం గారు, ఎ.కె.ఆంటోని, రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ గారు అందరూ కూడా భోజన సమయంలో ఆ బాలయోగి స్టేడియంని, సైబరాబాద్‌ని చూసి ఆశ్చర్యపోయారు. చంద్రబాబు నాయుడు గారు అమెరికా కన్నా మించిపోయేవిధంగా అభివృద్ధి చేసినా, ప్రజలు చంద్రబాబునాయుడు గారిని ఎందుకని ఓడించారు, ఆయన్ని ఓడించాల్సిన అవసరం ఏంవచ్చిందని అనుకున్నారు. ఆ విధంగా హైదరాబాదుని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేశారు. రోడ్లు వెడల్పు చేయించాడు, పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టకముందే, చంద్రబాబునాయుడు గారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి, మొక్కలు పెంచడానికి, భూగర్భజలాల పరిరక్షణ కోసం పచ్చదనం-పరిశుభ్రత, నీరు-మీరు వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. దురదృష్టవశాత్తు 2004వ సంవత్సర ఎన్నికలలో వారు ఓడిపోవడం జరిగింది. ఇప్పుడు కూడా ఇంకుడు గుంతలుగానీ, పంటసంజీవిని గానీ, చెట్లు పెంచడం గానీ, రూ.200/-లు ఉన్న పింఛన్‌ని రూ.1000/-లు చేయడం గానీ, రైతులకు ఇరవై నాలుగువేలకోట్ల రుణమాఫీ చేయడం, క్రిస్మస్‌కి కానుకలు ఇవ్వడం, రంజాన్‌కి తోఫా ఇవ్వడం,

డ్వాక్రా మహిళలకు పదివేల కోట్లు రుణమాఫీ చేయడం, నాలుగు కేజీల బియ్యాన్ని ఐదు కేజీలు చేయడం, మసీదులో పనిచేసే ఇమామ్‌లకు, చర్చిలో బిషప్‌లకు, పూజారులకు జీతాలు ఇవ్వడం, కాపు కార్పోరేషన్ పెట్టడం వంటివి చేశారు. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు 2004 వ సంవత్సరంలో కాపుల్ని బీసీల్లో చేర్చాలని అప్రూవల్ పెట్టారు, కానీ వారు చేయలేదు. రాష్ట్రంలో ఐదేళ్లు కాంగ్రెస్ పార్టీలో వారు ముఖ్యమంత్రిగా ఉన్నారు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉంది. అప్పుడు ఏం చేశారు? ఆరోజు మీరు ఎందుకు కాపుల్ని బీసీల్లో చేర్చే ప్రయత్నం చేయలేదు. చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత కాపు కార్పోరేషన్ పెట్టి వారికి వెయ్యికోట్లు కేటాయించి, ఆర్థిక సహాయం చేస్తూ, విద్యార్థులకు సహాయం చేస్తూ, ఐఎఎస్ కోచింగ్‌కి వెళ్లే వారికి ఉచితంగా కోచింగ్‌లు ఇప్పిస్తున్నారు. వెనుకబడిన బ్రాహ్మణులకు సహాయంగా బ్రాహ్మణ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఆవిధంగా లోటు బడ్జెటు ఉన్నా కూడా ఎక్కడా వెనుకడుగు వేయకుండా అన్ని కులాల వారికి ఆర్థిక సహకారం అందించి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత మన చంద్రబాబు నాయుడు గారిదని ఈ సభాముఖంగా చెప్పక తప్పదు. వారు ఇన్ని మంచి పనులు చేస్తుంటే, ఈ రాజధాని పరిధిలో వై.ఎస్. ఆర్ పార్టీకి నాలుగు ప్రాంతాలలో మెజారిటీ వస్తే, రాజధానికి భూములు ఇవ్వద్దని రైతులకు చెప్పి, ఇచ్చే వారిని వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఇబ్బందులకు గురిచేశారు. ఏలూరు ఎం.పి గా పోటీచేసిన చంద్రశేఖర్ గారిని కోర్టుకు పంపించి స్విస్ ఛాలెంజింగ్ మెథడ్‌లో రాజధాని కట్టించాలనుకుంటే, దానిమీద కోర్టుకు వెళ్లి స్టే చేస్తాడు. సింగపూర్ వాళ్లని పిలిపించి రాజధానికి మాస్టర్ ప్లాన్ వేయమంటే దానికి విమర్శిస్తాడు. ఈ తాత్కాలిక భవనాల విషయంలో ఆర్కిటెక్ట్ గురించి విమర్శ చేస్తాడు. అన్నింటి మీద విమర్శ చేయడం తప్ప ఇంకోటి కాదు.

అదేవిధంగా హుద్‌హుద్ తుఫాను వచ్చింది. ఒక సంవత్సరంలోనే విశాఖపట్నాన్ని చంద్రబాబు నాయుడు గారు అద్భుతంగా తయారు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి గారు వచ్చి చూసినప్పుడు వారు ఆశ్చర్యపోయారు. హుద్‌హుద్ తుఫాను వచ్చి విశాఖపట్నం ఎంత భీభత్సమైంది, దానిని సంవత్సరంలో ఎంత బాగా అభివృద్ధి చేశారు, ఎల్ఇడి బల్బులు వేశారు, అలా వేయడంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెం.1 స్థానంలో నిలిచిందని వారు శ్లాఘించడం జరిగింది. వరల్డ్ సైన్స్ కాంగ్రెస్‌ని తిరుపతిలో పెట్టించారు. వరల్డ్ ఎకానామిక్ ఫారమ్ అని తిరుపతిలో పెట్టించారు. మన రాష్ట్ర నృత్యమైన కూచిపూడిని గిన్నీస్ బుక్‌లో ఎక్కేవిధంగా చేశారు. వరల్డ్ వుమెన్ పార్లమెంట్ మీటింగ్‌ని విజయవాడలో పెట్టించారు. ఇటువంటివన్నీ పెట్టించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినా కూడా దానియొక్క క్రెడిబులిటీని, విజయవాడ, గుంటూరు, అమరావతి, విశాఖపట్నం, తిరుపతి యొక్క ప్రాశస్త్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటేవిధంగా అన్ని దేశాలకు వెళ్లి, అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులను, బ్యాంకర్లను, ప్రైవేటువారిని హైదరాబాదు రమ్మని, దక్షిణ తీరాన ఉన్న సముద్రతీర ప్రాంతాల్ని, పరిశ్రమలు పెట్టుకుంటే వచ్చే అడ్వాంటేజెస్‌ని చెప్పడం, పద్నాలుగు రోజులలోపు పరిశ్రమలకు అనుమతి ఇస్తామని, 24గంటలు మీకు కరెంట్ సప్లై చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని చెబుతూ ఆయన ఇన్ని రకాలుగా చేస్తుంటే, భీమవరంలో ఫుడ్ పార్క్ విషయంలో, విశాఖపట్నంలో డి.వి.ల్యాబ్ వాళ్లు ల్యాబరేటరీ పెట్టే విషయంలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ధర్నా చేస్తాడు, గోదావరి నీళ్లు తెచ్చి కృష్ణానదితో కలుపుదామంటే గోదావరి ప్రజలను రెచ్చగొడతాడు. చంద్రబాబు నాయుడు మీ నీళ్లు తీసుకువెళుతున్నాడు అని అక్కడి ప్రజలతో అంటాడు. రాయలసీమ ప్రజల దగ్గరకు వెళ్లి మాకు నీళ్లు ఇవ్వడం లేదని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తాడు. హంద్రీనీవా ద్వారా కడప జిల్లాకు నీళ్లు

ఇస్తామంటే కుప్పం తీసుకువెళతారని అలిగేషన్ చేస్తాడు.  నిరాధారమైన అలిగేషన్లు చేయడంలో జగన్మోహన్‌ని మించిన వాళ్లు లేరని ఈ సభాముఖంగా మీకు తెలియజేస్తున్నాను.
మ. 01.00

అధ్యక్షా, ఈ రోజున శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాత్రింబవళ్లు ఒక శ్రామికుడిలాగా కష్టపడి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అనుకుంటే, ఆయన ఎప్పుడూ విదేశాలకు వెళుతున్నారని, డబ్బులు ఖర్చు పెడుతున్నారని, స్పెషల్ ఫ్లైట్లలో వెళుతున్నారని విమర్శలు చేస్తున్నారు. ఒక ముఖ్యమంత్రిగా ఉండే వ్యక్తి ప్రజల దగ్గరకు వెళ్ళడం, అక్కడ ఉన్న ప్రజలను కలుసుకోవడం, అదేవిధంగా ప్రాజెక్టులకు సంబంధించిన డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌ను చూడడం మొదలైనవి చేస్తున్నారు. ఎవరైనా ముఖ్యమంత్రి అయినా, ప్రధాన మంత్రి అయినా ఈ ప్రజాస్వామ్యంలో ప్రజల వద్దకు వెళ్ళవలసిందే. ఈ రోజున ముఖ్యమంత్రిగారు చిత్తూరు జిల్లాకు వెళ్ళాలంటే, రైలులో ప్రయాణం చేస్తే, ఆయన జెడ్ క్యాటగిరీలో ఉన్నారు కాబట్టి, మొత్తం కిలోమీటరు మేర పోలీసులను పెట్టాలి.  రాత్రింబవళ్ళు వాళ్ళు కావలి కాయాలి.  అధికారులు కూడా కాపలా కాయాలి.  వాటివలన ఎంత డబ్బులు ఖర్చవుతాయి. అదే స్పెషల్ ఫ్లైట్ అయితే, కొంత చీప్‌గా వస్తున్నాయి. వాటివలన ముఖ్యమంత్రిగారికి సమయం ఆదా అవుతుంది. వాటికి కూడా విమర్శలు చేసే వారు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు స్పెషల్ ఫ్లైట్లలో వెళుతున్నారని, ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని, రకరకాలుగా విమర్శలు చేస్తున్నారంటే ఇంతకన్నా మించిన నీచమైన విమర్శలను ఎప్పుడూ కూడా మనం చూడలేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు అగస్థా హెలీకాప్టర్ కొన్నారు కదా?  వాటికి ఏమైనా అన్నామా? అదే హెలీకాప్టర్‌లో ఆయన ప్రాణాలు కూడా కోల్పోయారు. అలాగే కరవు వచ్చినప్పుడు కరవు, చంద్రబాబు నాయుడు గారు ట్విన్స్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరవు రాలేదా? డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో కరవు రాలేదా? ఆయన ప్రభుత్వ హయాంలోనే దాదాపు మూడుసార్లు కరవు వచ్చింది. ఒక తుఫాను, ఒక సునామి కూడా వచ్చింది. దాదాపు రూ.55,000కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వానికి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు నివేదికలు పంపించారు.  సునామీ కూడా వచ్చింది.  వరుణుడు మా పార్టీలో చేరాడని చెప్పి, శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి పాలనలో వర్షాలు పడలేదని అన్నారు. అందుకే మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వర్షాలు ఎక్కువ పడ్డాయని ఆయన గొప్పలు చెప్పుకున్నారు.  కానీ, అదే వరుణుడు ఆయన చేసిన పాపాలు భరించలేకుండా ఆయన ప్రాణాలు తీసుకుపోయాడు. ఇవన్నీ కూడా మాటలు మాట్లాడుకోవడం కోసం, విమర్శలు చేసుకోవడం కోసం కాదు.

అధ్యక్షా, నేను కూడా శ్రీ ఎన్.టి. రామారావుగారి దగ్గర, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో కూడా 5 సంవత్సరాల పాటు మంత్రిగా పనిచేశాను. అదేవిధంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి దగ్గర కూడా పనిచేశాను. అందరు ముఖ్యమంత్రులను అంటే, శ్రీ మర్రి చెన్నారెడ్డి, శ్రీ నేదురుమిల్లి జనార్ధనరెడ్డి, శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారి దగ్గర కూడా పనిచేశాను. చాలామంది ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా చూశాను.  ఇంకా దేశంలో చాలామందిని చూశాను. కానీ, అనుకున్న పనులను సాధించాలంటే, ఇంత పట్టుదలగా పనిచేసిన వ్యక్తి, ఈ విధంగా కష్టపడే వ్యక్తి, ఇలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అనుక్షణం తపన పడే వ్యక్తి కేవలం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తప్ప ఇంక ఏ ముఖ్యమంత్రి కూడా లేరని చెప్పి తమ ద్వారా గౌరవ

సభ్యులకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇంకా కొన్ని మీకు తెలుసు, కొంతమందిని ముఖ్యమంత్రిని చేసిన తరువాత, అప్పట్లో శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారిని ప్రధానమంత్రిగా ఉండమంటే, నాకు వద్దు, నేను మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని చెప్పి, ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని కూడా వదులుకుని, మన రాష్ట్రం కోసం త్యాగం చేసి, హైదరాబాదును ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపుకు తీసుకువచ్చారు. ఈరోజున ప్రపంచంలో టాప్ 10 సిటీలలో 5వ ర్యాంకుగా హైదరాబాదు నగరాన్ని తెచ్చారంటే అది కేవలం శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి యొక్క ఘనకార్యం. అలాగే, ఇప్పుడు వచ్చిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు కూడా ఒక కారణమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక రెండవ విషయం ఏమిటంటే, ఈ రాష్ట్ర విభజన జరిగిన తరువాత, ప్రక్క రాష్ట్రంతో మనం వివాదాలు పడకూడదని చెప్పి, చంద్రశేఖర రావు గారి వద్దకు మన ముఖ్యమంత్రి స్వయంగా వెళ్ళి, ఎందుకంటే ఆయన స్వయంగా శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి దగ్గర మంత్రిగా పనిచేశారు. మన ముఖ్యమంత్రి స్వయంగా ఆయన ఇంటికి వెళ్ళి మా రాష్ట్ర రాజధాని అమరావతికి శంకుస్థాపన చేస్తున్నామని, వారిని రమ్మని ఆహ్వానించడం జరిగింది. అలాగే, శ్రీ కేసిఆర్ గారు తిరుపతికి వెళ్ళినప్పుడు కూడా వారికి మంచి ఆతిథ్యం ఇవ్వడం జరిగింది. మన తెలుగు రాష్ట్రాల ప్రజలు విడిపోయినా, అన్నదమ్ములవలె కలిసి పనిచేసుకోవాలని, ఎన్నో సమస్యలను కలసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని, మంత్రులతో ఒక కమిటీని కూడా వేయడం జరిగింది. ఇవన్నీ చూస్తుంటే, ఎంతో విలువలు గల వ్యక్తిగా, ఉన్నతమైన ప్రమాణాలు గల వ్యక్తిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పరిపాలన చేస్తున్నారని చెప్పి ఈ సభాముఖంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గవర్నరుగారి స్పీచ్‌లో మొత్తం డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు సంబంధించిన అంశాలన్నీ వచ్చాయి. వాటన్నింటిని ఇప్పుడు నేను రిపీట్ చేయదలచుకోలేదు. ఎన్ని పెన్షన్లు ఇచ్చారు, ఏ విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు చేశారని చెప్పి అవన్నీ ఆయన స్పీచ్‌లోనే ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయంగా చూసుకుంటే ఇప్పుడున్న పరిస్థితులలో ఈరోజున ఆయన అనుభవాలు ప్రతిపక్ష నాయకుడిగా 10 ఏళ్ళు, ముఖ్యమంత్రిగా 11 ఏళ్ళు, అలాగే అపోజిషన్‌లో 9 ఏళ్ళు, పార్టీ జనరల్ సెక్రటరీగా మరియు ఒక పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా దాదాపు 17 సంవత్సరాలుగా కొనసాగారు. ఆయన ఎన్నో ఎన్నికలలో పోటీ చేశారు. అన్ని ఎన్నికలలో కూడా గెలుపైనా, ఓటమైనా అన్నింటిని సమానంగా చూసుకుని, ఈ రాష్ట్రాన్ని 2022 నాటికి దేశంలోని మూడు రాష్ట్రాలలో ఒక రాష్ట్రంగాను, 2029వ సంవత్సరానికి మన దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగాను, మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉండాలనే పట్టుదలతో ఉన్నారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

CNBC – TV18 'The State of the Year' అవార్డును కూడా మనకే ప్రకటించారు. మనం నెం.1. రాష్ట్రంగా ఈరోజున దాదాపు రూ.16,000కోట్ల లోటు బడ్జెట్‌తో ఏర్పడ్డ క్రొత్త రాష్ట్రం భారతదేశంలోనే నెం.1. రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని చెప్పి, ఒక స్వచ్ఛందమైన సంస్థ తన సర్వేద్వారా వెల్లడించింది. ఈరోజున మన రాష్ట్రానికి 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' అవార్డుని ప్రకటించారంటే, మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి యొక్క అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటీ అని దీనివలన నిరూపించబడుతుందని చెప్పి, ఈ సభాముఖంగా మీకు తెలియజేస్తున్నాను. ఈ సవాలునే ఆయన ఒక ఛాలెంజింగ్‌గా తీసుకుని, లోటు బడ్జెట్ ఉన్నా వాటిని అధిగమించి ఈరోజున కేంద్రప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడం, ఆర్థిక సంస్థల నుంచి,

నాబార్డు నుంచి, ప్రపంచ బ్యాంకుల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి కూడా నిధులను తీసుకురావడం జరిగింది. అలాగే, వీటి ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టులు మరియు సంక్షేమ కార్యక్రమాలు, హౌసింగ్‌కు సంబంధించి, నిరుద్యోగ భృతి మొదలైన వాటికి కేటాయిస్తున్నారు. ఈ నిరుద్యోగ భృతికి సంబంధించిన అంశాన్ని కూడా రాబోయే బడ్జెట్‌లో ప్రవేశపెట్టబోతున్నారు. ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తమ పోలిట్ బ్యూరోలో ప్రకటించిన విషయం మీ అందరికీ తెలిసిందేనని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, పారిశ్రామికంగా పరిశ్రమలను అభివృద్ధి చేయాలని చెప్పి, అలాగే, ఓడరేవులను కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ రాష్ట్రంలో విశాఖపట్టణంలో ఒక ఓడరేవు ఉంది. అలాగే, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం మొదలైన పోర్టులన్నీ శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి డ్రీమ్ పోర్టులు. ఆయన అభివృద్ధి చేసినవే. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసినవి కావు. కాకపోతే, ఆ ఓడరేవులను వాళ్ళు ప్రారంభం చేసి ఉండవచ్చు. కృష్ణపట్నం ఓడరేవును శ్రీమతి సోనియా గాంధీ గారు ఇనాగరేషన్ చేసి ఉండవచ్చు. కానీ దానికి పునాది రాయి వేసింది ఎవరు? మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారే కదా! అలాగే, శంషాబాద్ విమానాశ్రయాన్ని శ్రీమతి సోనియా గాంధీగారి చేత ఇనాగరేషన్ చేయించారు. అసలు ఆ స్థలాన్ని గుర్తించి, ఆ భూమిని సేకరించింది ఎవరు? దానిని జిఎంఆర్‌కి ఇచ్చింది కూడా శ్రీ నారా చంద్రబాబు నాయుడే. అలాగే, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అంశాన్ని పరిశీలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని పాము ఎలా మెలికలు తిరుగుతుందో, అలా మలుపులు త్రిప్పి, మెలికలు త్రిప్పి, వారికి అనుకూలంగా ఉండేలా చేశారు. దానివలన ఎన్నో యాక్సిడెంట్లు జరిగాయి. ఎన్నో ప్రాణాలు పోవడానికి ఈ కాంగ్రెస్ పార్టీనే కారణమని సభాముఖంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజున ఈ రాష్ట్ర ప్రజలు రాష్ట్రాన్ని ఒక మంచి వ్యక్తి చేతిలో, మంచి పరిపాలనా దక్షుడి చేతిలో, ఒక విజన్ ఉన్న వ్యక్తి చేతిలో, ఒక అపర చాణుక్యుడి చేతిలో పెట్టారు. ఆ రాష్ట్రాన్ని నెం.1 రాష్ట్రంగా, ప్రపంచ స్థాయిలో ఒక గుర్తింపు పొందిన రాష్ట్రంగా 2050 విజన్‌కి ఏర్పాటు చేసే నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని చెప్పి ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. దానికి తోడు శ్రీ ఎన్.టి.రామారావుగారి తరువాత శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారికి ఏ విధంగా ఈ ప్రజలు పగ్గాలు ఇచ్చారో, అలాగే, ఈరోజున లోకేష్ కూడా జనరల్ సెక్రటరీగా పార్టీని అభివృద్ధి చేసి, దాదాపు కోటి మంది సభ్యులను పార్టీలో చేర్చిన ఘనత కూడా శ్రీ నారా లోకేష్‌కే దక్కిందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి చేతిలో అన్ని రకాలుగా అన్ని రంగాలలోను అభివృద్ధి చెందుతుందని చెప్పి తెలియజేస్తూ, మీరు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం: అధ్యక్షా, నేను 1981వ సంవత్సరంలో గ్రామ సర్పంచ్‌గా రాజకీయాలలోకి ప్రవేశించాను. సుదీర్ఘకాలం తరువాత, అంటే, సుమారు 35 సంవత్సరాల తరువాత, శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి యొక్క గుర్తంపుతో మొట్టమొదటిసారిగా ఈ స్థానిక సంస్థల నుంచి ఎన్నికై ఈ చట్టసభలలో ప్రవేశించాను. అటువంటి నాకు ఈరోజున 2017-18వ సంవత్సరం ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా, గౌరవ గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రసంగంపై సీనియర్ నాయకులు గౌరవ సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు

గారు ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టడం, ఆ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరిచి, మద్దతు ప్రకటించే అవకాశం కలగడం, ఇది నా అదృష్టంగాను, పూర్వజన్మ సుకృతంగాను మొట్టమొదటగా నేను భావిస్తున్నాను. ఈ విలువైనటువంటి సమయంలో కళ్ళు ఉండి చూడలేక, చెవులుండి వినలేక, వైఎస్ఆర్‌సిపి నాయకులు గానీ, ఇతర నాయకుల గురించి కానీ, ఈ విలువైన సమయంలో నేను మొట్టమొదటగా మాట్లాడదలచుకోలేదు.

మ. 1.10

అధ్యక్షా, ఈ రోజు తెలుగు జాతి చరిత్రలో ఒక కీలకమైనటువంటి మలుపు. ఈ రాష్ట్రం విడిపోయిన తరువాత రూ.16,079 కోట్లు లోటు బడ్జెటులో ఉన్నటువంటి ఈ ప్రభుత్వం, ఒక ప్రక్క అడ్డగోలుగా అడ్డుపడుతున్న ప్రతిపక్షం, మరొక ప్రక్క విద్వేషాలు రెచ్చగొడుతున్నటువంటి పొరుగు రాష్ట్రం, ఆర్థిక ఇబ్బందులు ఇవన్నీ చుట్టుముట్టినా కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఈ రాష్ట్రాన్ని ఒక ప్రక్క సంక్షేమం మరొక ప్రక్క అభివృద్ధి కొరకు ముందుకు తీసుకుపోతున్నారని గర్వంగా చెబుతున్నాను. వాస్తవంగా రెండు సంవత్సరాలు అయిన కూడా ఒక ఇల్లు కట్టుకోలేనటువంటి పరిస్థితి ఉండగా, రికార్డు సమయంలో కొత్తగా నిర్మించినటువంటి శాసనసభ మరియు శాసనమండలి భవనాలు వారి కార్యదక్షతకు ఉదాహరణగా చెప్పవచ్చు. శాసనసభ, శాసనపరిషత్తు, సచివాలయం చక్కగా నిర్మించుకొని మన నేల మీద నేడు ఈ సమావేశాలు జరుపుతున్నామంటే ఆ ఘనత ముఖ్యమంత్రిగారికే దక్కుతుందని ఈ సందర్భంగా నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈ సందర్భంగా నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి దిక్సూచిగా గవర్నర్ గారి ప్రసంగం ఉందని చెప్పడానికి చాలా ఆనందపడుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకంగా మరియు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసినట్లుగా ఉందని సభకి సగర్వంగా మనవిజేస్తున్నాను. విభజన అనంతరం చెల్లాచెదురు అయినటువంటి శిథిలాల పునాది నుంచి పాలన కొనసాగించి దేశంలోనే అత్యున్నతమైనటువంటి పరిపాలనను సాధించిన ఘన చరిత్ర శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికే ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆయన ఆశయం ఒకటే. ఏ నాయకుడైనా, ఏ ప్రభుత్వమైనా నిజాయితీతో పనిచేయాలి. 2022 సంవత్సరం నాటికి ఈ దేశంలోనే మూడవ అగ్రగామి రాష్ట్రంగా తయారు చేయాలనేది ఆయన తపన. 2029 సంవత్సరం నాటికి ఈ దేశంలో అగ్రగామి రాష్ట్రంగా ముందుకు తీసుకుపోవాలనే వారి అభిలాష, 2050 సంవత్సరం నాటికి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపొందించాలని, పట్టుదలతో ముందుకు పోతున్నటువంటి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఏడు మిషన్లు, అయిదు గ్రిడ్లు, ఐదు ప్రచార పద్ధతుల ద్వారా ఒక వైపు సమాజ వికాసం, మరోవైపు కుటుంబ వికాసాభివృద్ధి సూచికలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వం ముందుకు కొనసాగుతోందని తెలియజేస్తున్నాను. రికార్డు సమయంలో పట్టిసీమను పూర్తి చేసి అభివృద్ధి పాలనను అందరికీ అందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. నదుల అనుసంధానం ద్వారా 2018వ సంవత్సరం నాటికి ఈ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని, మిగులు జలాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ప్రాధాన్యత ప్రకారంగా ప్రాజెక్టును పూర్తి చేసి ముందుకు పోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. మూడు సంవత్సరాలు ఈ ప్రభుత్వం ఏం చేసిందోనని ఆత్మపరిశీలన చేసుకుంటే, కరవు నివారణకు అనేక చర్యలు చేపట్టిన విషయం మనకు స్పష్టంగా గోచరిస్తుంది. కృష్ణా, గోదావరి పుష్కరాలు ఎంతో సమర్ధవంతంగా, ఘనంగా జరిపి సాంస్కృతిక

సాంప్రదాయలకు ఈ ప్రభుత్వం విలువనిచ్చింది. నూతన సచివాలయం నిర్మించుకోవడంలో గాని, నూతన శాసనపరిషత్తు గాని, శాసనసభ గాని నిర్మించుకోవడంలో చూపించినటువంటి చొరవ చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేస్తున్నాను. ప్రతిపక్షం వారు రెండంకెల వృద్ధి రేటును కూడా కామెంట్ చేస్తున్నారు. కళ్లుండి చూడలేక, చెవులుండి వినలేక పోతున్నారు. విషయాన్ని అవగాహన చేసుకోలేకపోతున్నారు. కేవలం విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకుంటే మాత్రం ఏమీ చేయలేము. 2015-16వ సంవత్సరాల్లో 10.99 శాతం 2016-17వ సంవత్సరాల్లో ఇప్పటివరకు 12.23 శాతం అభివృద్ధి సాధించడం వాస్తవం కాదా అని మీ ద్వారా అడుగుతున్నాను.

అధ్యక్షా, రూ.16,079 కోట్లు లోటు బడ్జెటులో ఉన్న ప్రభుత్వం రైతుల రుణ మాఫీపై ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం రైతులకి సుమారు రూ.24 వేల కోట్లు ఇవ్వాలని టార్గెట్‌గా పెట్టుకొన్నది. మూడు వాయిదాలలో రుణ మాఫీ చేసే సాహసోపేతమైన కార్యక్రమం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే ఉందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా 55 వేల రైతులకి మేలు జరిగింది. రూ.11 వేల కోట్లు ఇప్పటికే జమ చేశాము. పది శాతం వడ్డీ చెల్లించి రూ.355 కోట్లు ఉద్యానవన రైతులకు కూడా అందించడం జరిగింది. ఇవన్నీ వాస్తవాలు. ఆంధ్రప్రదేశ్‌ని ఒక "ఆక్వా హబ్" గా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇంకా చెప్పాలంటే వ్యవసాయ ఆధారిత రంగాన్ని కూడా ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

ఇటీవల విశాఖపట్టణంలో జరిగిన పెట్టుబడి సదస్సును ఒకసారి పరిశీలిస్తే రూ.4.67 లక్షల కోట్ల విలువైన 328 ప్రతిపాదనలు ఉన్నాయి. అందులో 48 శాతం లక్ష్యసాధన రేటు సాధించడం ద్వారా ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. 2017వ సంవత్సరం జనవరిలో రెండవసారి నిర్వహించిన భాగస్వామి సదస్సుకు విశేషమైనటువంటి స్పందన లభించింది. అదేవిధంగా 665 ఎంఒయుల ద్వారా రూ.22.34 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రూ.10.54 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి రావడానికి కృషి చేసిన వ్యక్తి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారే అధ్యక్షా. ఈ మూడు సంవత్సరాల్లో పరిశీలిస్తే సీనియర్ నాయకులు ఇద్దరు వాస్తవాలు అవునా కాదా అని అడిగితే మేము చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల్లో మొదటి స్థానం, సిఎన్‌బిసి-టివి 18 వారి ప్రముఖ జ్యూరీ "స్టేట్ ఆఫ్ ద ఇయర్" అవార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కింది. ఇది రాష్ట్ర సమర్ధతకి నిదర్శనమని తెలియజేస్తున్నాను. ఇన్ని ఘనతలు సాధించినటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారేనని మననిచేస్తూ శాసనపరిషత్తు ద్వారా వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

అధ్యక్షా, టూరిజం హబ్ గురించి చెబుతున్నాను. ఏ ప్రాంతం అయినా అభివృద్ధి చెందాలంటే టూరిజం కూడా ఉండాలనేది మన ప్రపంచ దేశాల్ని పరిశీలిస్తే స్పష్టంగా తెలుస్తుంది. అందుకోసమే టూరిజం హబ్‌గా ఈ రాష్ట్రాన్ని తయారు చేయాలనే ఉద్దేశ్యంతో నిరంతరం కృషి చేస్తూ తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణం, కర్నూలు, రాజమండ్రి పట్టణాలను హెరిటేజ్ సెంట్రల్‌గా చేస్తున్నాము. అంతేకాదు మన రాష్ట్రంలో పవిత్రమైనటువంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. తిరుపతి, శ్రీశైలం, కడపదర్గా, మహానంది, అన్నవరం, సింహాచలం పుణ్యక్షేత్రాలను మతపరమైన పర్యాటక ప్రాంతాలుగా ఏకీకృతం చేయడానికి మరియు వాటిని అభివృద్ధి పరచడానికి ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో టూరిజాన్ని ఆహ్వానిస్తున్నది.

విద్యుత్ గురించి చర్చిస్తే ఆనాటి ప్రభుత్వంలో ఎప్పుడు కరెంట్ వచ్చిపోతుందో తెలియనటువంటి దుస్థితి ఉండేది. కానీ, నేడు విద్యుత్ రంగంలో అనేక విజయాలు సాధించినటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. 22.05 మిలియన్ల యూనిట్ల లోటును అధిగమించి ఈ రోజు మిగులు విద్యుత్ రాష్ట్రంగా చేస్తునటువంటి ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానిదేనని సగర్వంగా చెబుతున్నాను. 24 గంటలు గృహ, పారిశ్రామిక వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్‌ను అందించగల్గుతున్నాం. తిరుపతిలో 104వ భారత సైన్స్ కాంగ్రెస్ విజయవంతంగా నిర్వహించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది.
మ.1.20

ఈ ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను జాతీయంగా, అంతర్జాతీయంగా తీసుకువెళ్లినటువంటి నాయకులు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నిరుద్యోగ యువత విషయం గురించి కూడా పొలిట్‌బ్యూరోలో చర్చించి, ఆనాటి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విషయాలను గుర్తించి చాలా వరకూ పూర్తి చేశాము. మిగిలినటువంటివి పూర్తి చేయాలనే సదుద్దేశంతో నిరుద్యోగ యువతకు భృతి కల్పించాలని మాప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నందుకు సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, వైద్య రంగానికి కూడా పెద్ద పీట వేసి మా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఎన్.టి.ఆర్ వైద్యసేవ, చంద్రన్న సంచార చికిత్స, ఆరోగ్య రక్ష, బసవతారకం మదర్-కిట్స్ ఎన్.టి.ఆర్ బేబి కిట్స్, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ లాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, అమలు చేసి వైద్య రంగంలో వినూత్నమైన మార్పులు చేస్తుంది ఈ ప్రభుత్వం.

ఆహార భద్రత విషయంలో ప్రపంచంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా, ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో రూ.3.94 కోట్ల బి.పి.యల్ కార్డు దారులకు వర్తించేటట్లు చేశారు. ఆనాటి ప్రభుత్వంలో నెలకు ఒక వ్యక్తికి గతంలో నాలుగు కేజీల బియ్యం ఇచ్చేవారు. నేడు ఈ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ చౌకధరల దుకాణాల ద్వారా బియ్యాన్ని 4 కేజీల నుండి 5 కేజీలకు పెంచి ఇవ్వడం జరుగుతున్నది. 5 కేజీలకు పెంచడమే కాకుండా గత ప్రభుత్వంలో ఉన్న 20 కేజీల సీలింగ్‌ను అంటే కుటుంబంలో 10 మంది ఉంటే నలుగురు మాత్రమే తిని మిగతావారు పస్తులుండేటట్లుగా సీలింగ్ పెట్టిన పద్ధతిని కూడా మార్పులు చేసి కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి 5 కేజీల చొప్పున ఉదాహరణకు ఏడుగురు ఉంటే 7x5=35 కేజీలు ఇచ్చి ఆహార భద్రత కల్పించినటువంటి ప్రభుత్వం మా ప్రభుత్వమని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలోని పండుగలను వేడుకగా జరుపుతూ, ప్రజల సాంప్రదాయాలను గౌరవిస్తూ వారివారి మనోభావాలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. సంక్రాంతికి, రంజాన్‌కు, క్రిస్మస్‌కు సోదరులందరికీ చంద్రన్న కానుకలు ఇస్తున్నాము. పొగలేని గ్రామాలుగా చేయాలనే సంకల్పంతో కట్టెలమీద వంట చేసుకునే మహిళలు పొగ పీల్చుకోవడం వలన అనారోగ్యానికి గురవుతారనే ఉద్దేశంతో వారిని ఆదుకోవాలని వారికి గ్యాస్ ఇచ్చే కార్యక్రమాన్ని కూడా మా ప్రభుత్వం చేపట్టింది. అప్పటి ప్రభుత్వంలో గృహాన్ని నిర్మించుకోవాలంటే రెండు సంవత్సరాలకు గాని నిర్మించుకోలేని పరిస్థితి కానీ, నేడు తొమ్మిది నెలలకే, 192 రోజులలోనే రికార్డు స్థాయిలో గృహాలు నిర్మించడానికి అన్ని సౌకర్యాలు కల్పించినటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని మీ ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా.

ఎన్.టి.ఆర్ భరోసా పథకం, పేద వారికి ఆహార భద్రతను కల్పించడమే కాకుండా వారికి పింఛను కూడా మా ప్రభుత్వం ఇస్తున్నది. ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు చెప్పినట్లు ఈ పింఛను పథకాన్ని మొట్టమొదటి సారిగా తీసుకువచ్చిన మహోన్నతమైనటువంటి వ్యక్తి శ్రీ నందమూరి తారక రామారావుగారు. ఆనాడు పింఛను పథకాన్ని రూ.75 వరకూ తీసుకు వెళ్లినటువంటి ఘనత గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదే. ఈ పింఛను పథకాన్ని రూ.75 నుండి రూ.200 వరకూ పెంచామని చాలా గొప్పగా చెప్పుకున్నారు. మేము దానిని కాదనడంలేదు. ఇది చరిత్ర. రూ.75 పింఛను రూ.200 వరకూ పెంచినది శ్రీ రాజశేఖర్‌రెడ్డి గారే అధ్యక్షా. కానీ, నేటి ప్రభుత్వం ఆ రూ.200 పింఛను రూ.1,000 కు పెంచాము. వృద్ధులకు పింఛను రూ.1000 ఇవ్వడమే కాకుండా వికలాంగులకు వారి వైకల్యమును బట్టి పింఛనును రూ.1,500 వరకూ ఇస్తూ మా ప్రభుత్వం 45.68 లక్షల మంది లబ్ధిదారులని ఆదుకుంటుంది. ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికి ఈ ఎన్.టి.ఆర్ భరోసా ద్వారా సుమారు రూ.6,000 కోట్లు పింఛనుకు ఖర్చు పెడుతుంది. అంటే సుమారు 45.68 లక్షల మంది కుటుంబాలను ఆదుకుంటూ సుమారు రూ.6,000 కోట్లు ఖర్చుపెడుతుందంటే ఇది సామాన్యమైన విషయం కాదు.

అధ్యక్షా, డ్వాక్రా మహిళల విషయానికి వస్తే మొట్టమొదటి సారిగా డ్వాక్రా మహిళలను గుర్తించింది గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారే. అంతేకాకుండా రాష్ట్రం ఇంత ఆర్థిక ఇబ్బందులలో ఉన్న రుణమాఫీకి కట్టుబడి సుమారు రూ.10,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి పసుపు -కుంకుమ క్రింద వారిని కూడా ఆదుకోవడం జరిగింది. ఇవన్నీ గవర్నర్ గారి ప్రసంగంలో చాలా స్పష్టంగా ఉన్నాయి. మేము చేసింది చెబుతున్నాము, చేయబోతున్న ప్రణాళికలను కూడా ముందు ఉంచుతున్నాము. డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ క్రింద 54 లక్షల మందికి రూ.8,400కోట్లు మూలధనం సహాయం క్రింద మంజూరు చేశాము. అలాగే రూ.4,972 కోట్లు ఇస్తున్నాము. అంతేకాకుండా ఈ వడ్డీ విమోచన గ్రాంటు క్రింద రూ.6.20లక్షల సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు రూ.1,339 కోట్లు ఇప్పటికే ఖర్చు పెట్టాము. ఈ రకమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలను మా ప్రభుత్వం చేపట్టింది.

చేనేత విషయానికి వస్తే చేనేత కార్మికులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వారికి రూ.110 కోట్లు వ్యయమయ్యే రుణ విమోచన పథకాన్ని అమలు చేయడమయింది. కొత్తగా చంద్రన్న బీమా సామాజిక భద్రతా పథకం ప్రవేశ పెట్టాము. ఈ పథకం ద్వారా యాక్సిడెంట్‌లో మరణించిన లేదా పూర్తిగా అంగవైకల్యం చెందిన వారికి రూ.5లక్షలు, పాక్షికంగా అంగవైకల్యం చెందిన వారికి రూ.3,62,500లను సహజ మరణమైతే రూ.30,000లను వారి కుటుంబాలను ఆదుకోవాలని దూరదృష్టితో ఆలోచించి అందిస్తున్నాము. అంతేకాకుండా అమరావతి - అనంతపూర్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించుటకు చర్యలు తీసుకుంటున్నాము. అమరావతికి ఒక రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయాలని మరియు రాయపూర్ విశాఖపట్నం రోడ్లను కూడా అభివృద్ధి చేసే లక్షంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. విశాఖపట్నంను ఫిన్‌టెక్ హబ్‌గా మరియు తిరుపతిని ఎలక్ట్రానిక్ క్లస్టర్‌గా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాము.

అధ్యక్షా, బిసిల గురించి కూడా చాలా గొప్పగా మాట్లాడతారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం 1974 లో వస్తే 1982 వరకూ అంటే ఈ తెలుగుదేశం పార్టీ పెట్టే వరకూ కేవలం వెనుకబడిన కులాలు ఓటు వేసే యంత్రాలుగా ఆ తరువాత ఒరువు ఇస్తారా, బరువు ఇస్తారా అని యాచించే స్థితిలో ఉన్నటువంటి పరిస్థితి వారికీ తెలుసు. మొట్టమొదటి సారిగా గౌరవనీయులైన నందమూరి తారకరామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన కులాలకు రాజ్యాంగ జ్ఞానం ఇవ్వాలని ఆలోచించిన మహోన్నతమైన వ్యక్తి. శ్రీయన్.టి.రామారావుగారి తెలుగుదేశం ప్రభుత్వం స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌ను కల్పించింది. ఆ రకమైనటువంటి రాజ్యాధికారం ఇచ్చిన సందర్భంగానే నేడు వెనుకబడిన కులాలు సర్పంచులుగా, ఎమ్.పి.టిసిలుగా, ఎమ్.పి.పిలుగా కౌన్సిలర్స్‌గా, మున్సిపల్ ఛైర్మన్స్‌గా, కార్పొరేటర్లుగా, మేయర్లుగా, జడ్.పి.టి.సిలుగా, జడ్.పి.ఛైర్మన్లుగా పదవులు అనుభవిస్తున్నారంటే ఇదంతా తెలుగుదేశం పార్టీ యొక్క చర్య అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా చట్టసభలలో కూడా వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు ఉన్నాయని పట్టుబట్టి ఒక తీర్మానాన్ని చేసి కేంద్రానికి పంపి చిత్తశుద్ధి నిరూపించుకున్నటువంటి నాయకుడు గౌరవనీయులైన చంద్రబాబునాయుడు గారేనని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హౌసింగ్ విషయానికి వస్తే ఈ రెండు సంవత్సరాలలో 10 లక్షల గృహాలను నిర్మించాలనుకుంటున్నాము. 2017-18వ సంవత్సరంలో 4 లక్షల గృహాలను నిర్మించాలనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి శరవేగంగా పనులు చేస్తున్నాము. రాబోయో రెండేళ్లలో కూడా 10 లక్షల గృహాలు నిర్మించడానికి మా ప్రభుత్వం కట్టుబడివుంది. సాంప్రదాయానికి విలువనిచ్చే ప్రభుత్వం కాబట్టే ఐదవ అంతర్జాతీయ కూచిపూడి నృత్య సమ్మేళనాన్ని నిర్వహించాం. ప్రపంచంలోని నలు మూలల నుంచి కూచిపూడి నృత్యకారులను తీసుకువచ్చి 6,117 మందిని ఒక చోటకు చేర్చి బ్రహ్మాండమైనటువంటి ప్రదర్శనను ఇప్పించినటువంటి నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారేనని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

మ. 01.30

ప్రపంచం నలుమూలల నుండి నృత్యకళాకారులను ఇక్కడకు తీసుకువచ్చి 6117 మందిని ఒకచోటికి చేర్చి బ్రహ్మాండమైన కార్యక్రమం చేసినటువంటి నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అధ్యక్షా. ఇవన్నీ కూడా గవర్నరు గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పారు. ఈ రోజు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఇచ్చి సక్రమంగా అమలుచేస్తున్నాము. బీసీలకు సబ్‌ప్లాన్ ఇచ్చి, నిధులు పక్కదారి పట్టకుండా సక్రమంగా అమలుచేస్తున్నాము. ఏ కులంలోనైనా పేదవాళ్లు ఉంటారని కాపు, బ్రాహ్మణ కార్పోరేషన్‌లు పెట్టి వారిని ఆదుకుంటూ కూడా ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది.

ఇకపోతే ప్రత్యేక హోదా గురించి చెప్పాలి. ఉదయం కూడా గౌరవ సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తారు. వారికన్నీ తెలుసు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఈ నెల తరువాత గతంలో ప్రత్యేక హోదా పొందిన రాష్ట్రాలకు ఆ హోదా పోతోంది. దానివల్లే సమయస్ఫూర్తితో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పెషల్ ప్యాకేజీ తీసుకుని ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకుపోతున్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. కలగా మిగిలిపోయిన దాన్ని వాస్తవరూపంలోకి తీసుకురావడం కోసం పోలవరం

ప్రాజెక్టును పూర్తి చేస్తున్నాము. దాని నిర్మాణానికయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం పూర్తిగా భరించేటట్లు ఈ ప్యాకేజీలో ఉంది. ప్రభుత్వం ఈ రకమైన కార్యక్రమాలు చేస్తున్నది. గవర్నరు గారి ప్రసంగం ఒకసారి పరిశీలిస్తే ఒక దిక్సూచిలా ఉంది. భవిష్యత్తుకు మార్గనిర్దేశనం చేసినటువంటి గవర్నరు గారి ప్రసంగానికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఇందులో అన్ని విషయాలు కూడా వాస్తవ విషయాలే. ఈ రెండున్నర సంవత్సరాల్లో రూ.16,079 కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్న ప్రభుత్వం అడ్డగోలుగా అడ్డుకొడుతున్న వారిని పక్కకు పెట్టి అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్న కార్యక్రమాలు ఇందులో ఉన్నాయి. భవిష్యత్తులో ప్రణాళికాబద్ధంగా ఏం చేయబోతున్నామనేది కూడా గవర్నరు గారి ప్రసంగంలో ఉంది. ఈ రోజు ఈ గవర్నర్ స్పీచ్‌కి గౌరవ సభ్యులు సీనియర్ నాయకులు అయినటువంటి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు ప్రతిపాదిస్తే మొట్టమొదటి సారిగా నేను ఈ సభలోకి వచ్చాను. నేను కూడా ఒక వెనుకబడిన కులానికి చెందిన వ్యక్తిని. నాకు ఈ అవకాశం ఇచ్చిన చంద్రబాబు నాయుడు గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటూ, నూతనంగా నిర్మించిన ఈ శాసన మండలిలో ఈ సమావేశంలో గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇది నా అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఏదిఏమైనా ఒక్కటే చెబుతున్నాను. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మా నాయకుడు పేదరికాన్ని శాశ్వతంగా రూపుమాపాలని ధృడసంకల్పంతో ముందుకుపోతున్నారు. ఈ సభ ద్వారా వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Good speech. రామచంద్రయ్య గారూ, మీరు మాట్లాడటం ప్రారంభిస్తారా? We will continue upto 2 p.m.

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, నేను మాట్లాడటం పూర్తయ్యే వరకు సభ జరిగితే ఫర్వాలేదు. కానీ, మెంబర్స్ ఒపీనియన్ ఎలా ఉందో! లేదంటే, 14 వ తేదీ మొదలుపెడతాను.

MR.CHAIRMAN: Please, continue.

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, మీ వాయిస్ మాకు వినపడటం లేదు.

మిస్టర్ ఛైర్మన్: మీ ఉపన్యాసం స్టార్ట్ చేయండి.

శ్రీ సి.రామచంద్రయ్య: థాంక్యూ సార్. తెలుగులో 26 పేజీలు, ఇంగ్లీషులో 36 పేజీలు.. గవర్నర్ గారి ప్రసంగం చాలా నిస్సారంగా, నిర్జీవంగా, అర్థరహితంగా, అసత్యాలతో కూడినది. Governor was made to lie continuously. ఎక్కడా ఒక ఫ్లో లేకుండా, ఒకే అంశాన్ని పలుచోట్ల ప్రస్తావించడం, ఎడిటింగ్ సరిగ్గా లేదు. ఏదో డిపార్టుమెంట్లకు ఇచ్చారు. ఆ డిపార్టుమెంట్లు కట్ అండ్ పేస్ట్ చేసినట్లుగా తయారుచేసిన స్పీచ్‌గానే బడ్జెట్ ప్రసంగం కనిపిస్తోంది. ప్రభుత్వమే directionless గా పోతుంటే, ఇంక గవర్నర్ స్పీచ్ ఏ డైరెక్షన్‌లో పోతుందనేది మనం ఊహించుకోవచ్చు.

సార్, గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్న అంశాలను చూస్తే, Sir, I should be allowed to speak without any interruption. This is my request to the Chair. రాష్ట్రంలో దార్శనిక నాయకత్వం ఉందన్నారు. ప్రభుత్వం ప్రతి సంక్షోభాన్ని అవకాశాలుగా మలుచుకుంటోందని గవర్నర్ గారు చెప్పారు. ఇది చంద్రబాబు నాయుడు గారికి ఊతపదం. మామూలుగా ఆయన చెబుతుంటాడు ఏ సంక్షోభం వచ్చినా నేను అడ్వాంటేజ్‌గా తీసుకుంటానని చెబుతుంటాడు. This is the Statement, which I should object very strongly. సంక్షోభం ఏమిటి సార్? రాష్ట్ర విభజన జరిగితే ఏం అడ్వాంటేజ్ తీసుకున్నాము? Have you taken advantage out of it ? విభజన కారణంగా తాత్కాలికంగా ఉత్పన్నమైన సమస్యల్ని మీరు సంక్షోభం అనుకుంటే అందుకు బాధ్యులు, దోషులు మీరే అవుతారు. రాష్ట్ర విభజనకు మీరు కన్సెంట్ ఇచ్చాకే, మీరు లెటరిచ్చాకే జరిగిందని నేను ప్రతిసారి చెప్పాల్సిన అవసరం లేదు. నిన్న బిఏసీలో ముఖ్యమంత్రి గారితోనే చెప్పాను. రాష్ట్రం అద్భుతంగా డెవలప్ అయ్యే అవకాశముంది. వాస్తవానికి, రాష్ట్ర విభజనతో పెద్దగా నష్టపోలేదు గానీ, ఏపీ రీఆర్గనైజేషన్ యాక్టులో పెట్టినవన్నీ మనం సాధించుకోకపోవడం వల్ల మన రాష్ట్రం నష్టపోతోంది. ఒకసారి ఆ చట్టంలో ఉన్నటువంటివి చూస్తే, Institutions of excellence గానీ, Infrastructure projects గానీ చాలా ఉన్నాయి. ముఖ్యంగా స్పెషల్ స్టేటస్ తెచ్చుకోలేకపోయామంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేటటువంటి Golden opportunity మనం పోగొట్టుకున్నాము. స్పెషల్ కేటగిరీ స్టేటస్ అన్నది ఆనాడు క్యాబినెట్ తీసుకున్న డెసిషన్. ప్లానింగ్ కమీషన్‌కు పంపించారు. ఏమి అవసరమో అవన్నీ ఇంప్లిమెంట్ చేశారు. కానీ, మనం అది చేయించుకోలేక పోతున్నాము.

మన హౌస్‌లో మనం రెండుసార్లు తీర్మానం చేశాము. ట్రెజరీ బెంచెస్ కూడా సపోర్టు చేశాయి. ఢిల్లీకి కూడా పంపించాము. తరువాత ఏం జరిగిందోగానీ, that was gone back. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే – ఒక దార్శనికుడు, ఒక విజనరీ అని మీరు ఏ పదాలు వాడతారో వాడండి. మాకు అబ్జెక్షన్ లేదు. ప్రపంచంలో అంత పెద్ద దార్శనికుడు లేరని మీరు చెప్పినా కూడా మేం ఓపిగ్గా కూర్చుని వింటాము. కానీ, taste of the pudding is in eating అని పుడ్డింగ్ టేస్ట్ ఏమిటనేది తింటేనే తెలుస్తుంది. ప్రజలు ఎంత వరకు సంతోషంగా ఉన్నారు, what is the optimum satisfaction of the people in Andhra Pradesh అనేది చూడాలి. That is the yardstick for the governance. మనం ఊరికే చెప్పుకుంటూ, నాయకుణ్ణి పొగుడుకుంటూ ఉంటే ఏం ఉపయోగం లేదు. ప్రజలు ఎంతవరకు తృప్తిగా ఉన్నారనేది చాలా ఇంపార్టెంటు. స్పెషల్ కేటగిరీ స్టేటస్‌కు అబ్జెక్షన్ లేకుండా తెలుగుదేశం ఎంపీలైతే పార్లమెంటులో vociferous గా సపోర్ట్ చేశారు. పార్లమెంటు బయట ధర్నాలు చేశారు. హౌస్‌లో ప్లకార్డులు పట్టుకున్నారు. అంత స్ట్రాంగ్‌గా సపోర్టు చేశారు. ఎందుకంటే, రాష్ట్రానికి ప్రత్యేక హోదా అన్నది అవసరం. అటువంటిది ఆ విషయంలో వెనక్కు వెళ్లిపోయారు.

మ. 1.40

క్రైసిస్‌ను opportunityగా మార్చుకునే అవకాశం ఉందని చెప్పుకునే నాయకుడు ఆ విధంగా చేయకుండా రాష్ట్ర పరిస్థితిని ఈనాడు బ్రహ్మాండమైన క్రైసిస్‌లో ఉండేలా చేశారు. మన రాష్ట్రంలో రెండు Investment Meets జరిగాయి. ఒకటి నాలుగు లక్షల కోట్లు, మరొకటి పది లక్షల కోట్లు గల ఇన్వెస్ట్‌మెంట్ మీట్స్‌లో 5 శాతం కూడా పెట్టుబడులు రాలేదు. ఎందుకని? మంచి ఉద్దేశంతోనే వాటిని ఏర్పాటు చేశారు. అందులో అనుమానమేమీ లేదు. Industrialisation

చేయాలి. ఆ విధంగా చేస్తే ఉద్యోగాలు వస్తాయి, ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలవుతుందనే మంచి ఉద్దేశంతోనే చేశారు. కానీ, ఎందుకు పెట్టుబడులు రాలేదు? Because, we are not in a position to provide financial and physical incentives. పక్క రాష్ట్రాలు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ వంటి రాష్ట్రాలు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. మనం ఇవ్వలేకపోతున్నాము. అటువంటప్పుడు ఇక్కడెందుకు పెట్టుబడులు పెడతారు? There is no love lost. సాధారణంగా ఎక్కడ పరిశ్రమ పెడితే నాలుగు రూపాయలు లాభం వస్తుందో చూసుకుని, ప్రభుత్వానికి కొంత ఇవ్వగలిగి, ఎటువంటి లేబర్ డిస్టబెన్స్ లేకుండా తమ పరిశ్రమలను నడుపుకోవచ్చుననే నమ్మకం ఉన్నప్పుడు పెట్టుబడిదారులు వస్తారు. ఇది చాలా సాధారణమైన విషయం. నిపుణులెవరూ చెప్పక్కర్లేదు. కానీ, ఆవిధంగా మన రాష్ట్రంలో జరగడం లేదు. ఒకటి ఫైనాన్షియల్ పొజిషన్ బాగాలేదు. రెండవది, కేంద్రప్రభుత్వం నుండి ఇన్సెన్టివ్స్ .........

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఒక్క నిముషం నాకు అవకాశం ఇవ్వండి.

SRI C. RAMACHANDRAIAH: I am not yielding sir… ఇది డిబేట్‌లాగా అయిపోతుంది. నాకు ఉన్న సమయమే తక్కువ. అందులో మంత్రిగారికి అవకాశమిస్తే ఎలా? సునిశితమైన సలహాలను కూడా తీసుకోలేకపోతే ఎలా?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, .....

Sri C. RAMACHANDRAIAH: I am not yielding sir… This is a very bad precedent.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : రామచంద్రయ్య గారూ, పెట్టుబడిదారులు రావడం లేదని మీరు అంటున్నారు కాబట్టి, ఆ విషయంలో కొంత క్లారిటీ ఇవ్వాలని నేను మాట్లాడుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : అయ్యా, మీరు తరువాత జవాబు చెప్పవచ్చు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం పాలనను ప్రారంభించింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిమీద గౌరవంతో నమ్మకంతో CII Investments meet విశాఖపట్టణంలో జరిగింది. అందులో 328 MoU లు జరిగాయి. దాదాపు రూ.4,65,570 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు.

SRI C. RAMACHANDRAIAH: (no mike) Sir, against my opinion you are allowing the Minister to speak. I don't think even the Chair is competent enough to allow the Minister to speak when the Member is on his legs. I am leaving Sir.

(Then the Member left out of the House)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అనేకమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్రంలో ఏమీ జరగలేదని సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు చెప్పడం కరక్ట్ కాదు సార్.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : సార్, ట్రెజరీ బెంచెస్ నుండి ఇద్దరు సభ్యులు చాలాసేపు మాట్లాడారు. ఈ సభలో ఎవరూ intervention పెట్టుకోకూడదనే ఉద్దేశంతో మేము ఎటువంటి interventions చేయడం లేదు. మంత్రిగారికి అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి.

ముఖ్యమంత్రిగారే కంక్లూడ్ చేస్తారు కదా. మేము మాట్లాడేటప్పుడు మధ్యలో ప్రతి ఒక్కరూ మాట్లాడతామనడం సమంజసం కాదు. ఇది కరక్ట్ కాదు. ఇటువంటి ఇంటర్‌వెన్షన్స్ వద్దు.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, రిప్లై ఇచ్చేటప్పుడు వివరంగా మాట్లాడండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : పరిశ్రమలు వస్తున్నాయి, MoUs జరుగుతున్నాయి అటువంటప్పుడు ఏమీ జరగడం లేదని ప్రతిపక్ష నాయకులు అన్నప్పుడు ప్రజలలోకి ఆ మెసేజ్ వెళ్లకూడదనే ఉద్దేశంతో నేను మాట్లాడుతున్నాను. ఇది పెద్దల సభ. అత్యున్నతమైన సభ. ఇక్కడ ఇటువంటి రాంగ్ మెసేజ్‌లు వెళ్లకూడదని, దానిని సవరించడానికి ఈ విధంగా నేను మాట్లాడుతున్నాను తప్ప గౌరవ సభ్యులను అగౌరవపరచాలని కాదు. వారు అన్యథా భావించవద్దని కోరుతున్నాను.

విశాఖపట్టణంలో 2016వ సంవత్సరంలో సిఐఐ సమావేశం జరిగింది. దేశ విదేశాలనుండి అనేకమంది పారిశ్రామికవేత్తలు వచ్చారు. 328 ఎమ్ఓయులు జరిగాయి. అనేక పెట్టుబడులు వస్తాయి, దాదాపు 9 లక్షల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని అంచనా ఉన్నది. 167 ఎమ్ఓయులు వివిధ దశలలో ఉన్నాయి. ఈసారి కూడా దాదాపు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేయడమైనది.

(ఈ దశలో సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సభ నుండి నిష్క్రమించారు.)

గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో సదస్సులు ఏర్పాటు చేస్తే వాటిని అభినందించకుండా ఈ విధంగా విమర్శించడం కరక్ట్ కాదని నా ఉద్దేశం. గుజరాత్ రాష్ట్రంలో కూడా 15 శాతం మాత్రమే విజయవంతమయ్యాయి. మన రాష్ట్రంలో మాత్రం 48 శాతం సక్సెస్ అయింది. దాదాపు 50 దేశాల నుండి ప్రతినిధులు వచ్చారు. ఎన్నో పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించాలి కాబట్టి ఈ విధంగా మాట్లాడడం కరక్ట్ కాదని నేను ఈ సందర్భంగా మాట్లాడవలసి వచ్చింది.

MR. CHAIRMAN, Now, the House is adjourned to meet again on Monday at 10.00 a.m.

(Then, the House was adjourned at 1.47 p.m. to meet again on Monday, the 13th March, 2017 at 10.00 a.m.)